సాహిత్యం గత వారం మెట్లపై తెలుగింట
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
28-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 87, పేజీలు : 10+6 వెల : 6.50

బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు 13లో

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్

# గ్రామీణులకు మరింత ఉపాధి



ప్రతిష్టాత్మక స్కోచ్ సంస్థ గోల్డు అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

### ఈ యేడాది ఉపాధి హామీ కింద అత్యధికంగా పని దినాలు
### ఆ పథకానికి రూ. 8,800 కోట్ల వ్యయం
### మహిళా స్వయంశక్తి సంఘాల ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** సుస్థిర ఆర్థిక ప్రగతిలక్ష్యంగా గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు.ఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాదికి 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 215.17లక్షల పని దినాలు కల్పించామన్నారు. పనిదినాల రూపంలో రూ.5280 కోట్లు ఉపాధి హామీ కింద ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆర్థిక సంవత్సరంలో రూ.8800 కోట్లు వ్యయం చేస్తామన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా,కాపు నేస్తం, ఇబిసి నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింతవిస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు,చేయూత కింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్లపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సిఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు.అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కుడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు.మహిళలు తయారు చేస్తున్నవస్తువులు, ఉత్పాదనలకు సంబంధించిమంచి మార్కెట్ వ్యవస్థ ≫2



# వివేకా లేఖ విషయాన్ని సిబిఐ ఎందుకు పట్టించుకోదు?

## పలు ప్రశ్నలు సంధించిన అవినాష్ రెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యజరిగిన రోజు రాసిన లేఖ విషయమై సిబిఐ అధికారులు ఎందుకు ఫోకస్ పెట్టడం లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సిబిఐ అధికారి రాంసింగ్ ఎవరిని కాపాడేందుకు ఇదంతా చేస్తున్నారని అన్నారు. వివేకా హత్య తరువాత ఎన్.శివప్రకాష్‌రెడ్డి తనకు ఫోన్ చేశారని, నేను పులివెందుల రింగ్‌రోడ్డు దగ్గర ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చిందన్నారు. వివేకా మరణించినట్లు ఆయనే నాకు తెలిపారన్నారు. లెటర్ దాచిపెట్టమని నేనే చెప్పానని సునీత పోలీసులకు ఎందుకు చెప్పలేదన్నారు. వివేకా చనిపోయారు, బ్లడ్ ఉందని మాత్రమే నేను సిబిఐకి చెప్పానన్నారు. సిబిఐ విచారణ తీరు ప్రజలకు తెలియాలన్నారు. వివేకా హత్యకేసుచుట్టూ ఎన్నో రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. చనిపోయిన వ్యక్తిగురించి మాట్లాడవద్దనే ఎన్నివిమర్శలు వచ్చినా తాను మౌనంగా ఉన్నానన్నారు. వివేకా కుటుంబానికి హత్య విషయం తెలిసినా చాలా సేపటివరకు మౌనంగా ఉన్నారని, హత్య విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా కుటుంబం మౌనంగా ఉండటం, పోలీసులకు చెప్పకపోవడం వెనుక అనుమానాలున్నాయని ఆయన అన్నారు. ఆ కోణంలో సిబిఐ అధికారులు ఎందుకుదర్యాప్తు చేయడంలేదని, తనను ఇరికించేందుకే సిబిఐ కుట్రపన్నినట్లు తెలుస్తోందన్నారు. ఈ కేసులోని అన్ని విషయాలు నిజాయతీగా నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

# త్వరలోనే పిఆర్సీ కమిటీ



### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
### ఒపిఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తాం
### కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సిఎం సానుకూలం : మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని విద్యాశాఖా మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేసారు. పీఆర్సీపై కమిటీ ఏర్పాటుపై త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఓపీఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నాయకులతో ఇన్ ఫార్మల్ మీటింగ్ జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు,పెండింగ్ నిధులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. అన్ని అంశాలను నిర్దిష్ట కాల పరిధిలో పరిష్కరిస్తామని తెలిపామన్నారు. మే 1నుంచి వరుసగా ఆయా సమస్యలను పరిష్కరిస్తూ జీవోలు జారీఅవుతాయన్నారు.పీఆర్సీ కమిటీని ముఖ్య మంత్రి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఓపీఎస్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగులకు చెప్పామన్నారు.దీనిపై మరో సమావేశం నిర్వహిస్తామన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో సీఎం జగన్ సానుకూలరీతిలో ఉన్నారని సమావేశంలో వివరించామన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పామన్నారు.

మంత్రి మీడియా సమావేశానికి అనసరణగా జరిగిన మీడియా సమావేశంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘంతో ఉద్యోగుల బేటీచాలా ఫలవంతంగా జరిగింద న్నారు. మార్చి నెలల్లో హామీ ప్రకారం ఈ నెలాఖరులోగా ప్రభుత్వం రూ.మూడు వేల కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని చెప్పారన్నారు.అమరావతి జెఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలపై చట్టబద్ధంగా జీవో వెల్లడి జరిగిన తరువాతన తమ ఆందోళన ముగిస్తామని స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఏసిబి దాడులు

### సబ్‌రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల్లో సోదాలు
### భారీగా నగదు, పత్రాలు స్వాధీనం

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రార్ (ఎస్ఆర్వో), తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాలపై వరుసగా రెండవరోజైన గురువారం అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. వీలువైన పత్రాలను,దస్త్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. దాడుల్లో మొత్తంఆ రూ.19,28,000 అనధికార నగదుస్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో పట్టుబడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఎసీబీ రాష్ట్రంలో వివిధ ఎస్ఆర్వో, ఎమ్మార్వో కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తుంది. ఎసిబి నెంబరు 14400లకు. ఎసిబి యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల తీవ్రతను బట్టి డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయా కార్యాలయాలపై బుధవారం దాడులకు ఆదేశించారు. నేడు కుడా ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఇప్పటికి దాడుల్లో గుంటూరు జిల్లా ≫2






### ఎ1 నిందితుడు గంగిరెడ్డి
# బెయిల్ రద్దు

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఏ1 ముద్దాయిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి గతంలో పోలీసులు మూడునెలల్లోగా ఛార్జిషీటు పోలీసులు వేయకపోవడంతో పులివెందుల కోర్టు ప్రీ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. గురువారం తెలంగాణహైకోర్టు గంగిరెడ్డికి జూన్ 30వతేదీ వరకు బెయిల్‌ను రద్దు ≫2

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ వెల్లడించింది.పరీక్షలు జరిగే తేదిలను విద్యాశాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్ట్ ఇంటర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించడానిక మే 3వ తేదిని చివరి తేదిగా నిర్ణయించారు. మే ≫2

# రాష్ట్ర సాంకేతిక వృద్ధి దేశానికే ఆదర్శం


### సంస్కరణలు, పన్ను తగ్గింపులు ఎపి ప్రత్యేకం: మంత్రి బుగ్గన



**సచివాలయం. ఏప్రిల్ 27. ప్రభాతవార్త:** పన్నుల విధింపులో అధికారుల తప్పిదాలు (హ్యూమన్ ఇంటర్ఫేస్) ప్రభావం లేకుండా ఎపి అభివృద్ధి చేసిన టూల్ యావత్ దేశానికి ఆదర్శమని ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. వాణిజ్య పన్నుల శాఖపై మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక ఉత్పత్తులపై జీఎస్టీ కౌన్సిల్ ద్వారా వ్యాపారలకు అనువైన ఎన్నో సంస్కరణలు, వెసులుబాట్లు తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాజమండ్రిలో ఆర్థిక మంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ట్రేడ్ అడ్వైజరీ కమిటీలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ పన్నులకు సంబంధించి భారతదేశ వ్యాప్తంగా ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందుల పరిష్కారంలో ఎపి ముందంజలో ఉందని స్పష్టం చేశారు.

ట్రెజరీ అడ్వైజరీ కమిటీ నిర్వహణ, మానవ తప్పిదాలపై స్పందన, పన్ను విధింపులు, వసూళ్లపై అధికారులకు సరైన శిక్షణ లేకపోవడం వలన వాణిజ్య పన్నులశాఖ అధికారులకు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వీటిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వాణిజ్య వేత్తలకు స్నేహ పూర్వక వాతావరణాన్ని ఏర్పరిచిందన్నారు.

చింతపండు, మామిడి పండు, గుజ్జు, ఎక్స్‌ట్రా న్యూట్రల్ అల్కహాల్ సహా అనేక స్థానిక ఉత్తత్తులపై పన్ను మిహాయింపులు, సంస్కరణలు, పన్ను తగ్గింపులు, సవరణలు, ఫిట్‌మెంట్‌లు సాధించుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పటానికి గర్వపడుతున్నామన్నారు. ఢీల్లీలో ఇటీవల పన్నుల విధానం, సంస్కరణలపై ఎపి ఇచ్చిన ప్రజంటేషన్ చూసి అన్ని రాష్ట్రాల కన్న ఆంధ్రప్రదేశ్ ≫2



గురువారం మధురలో జరిగిన ఎన్నికల ప్రచారంలో యుపి సిఎం ఆదిత్యనాథ్, మేటి నటి హేమమాలిని తదితరులు

## కృష్ణారెడ్డి కోసం సిబిఐ అధికారులు

# పులివెందుల రాక

### ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలో కృష్ణారెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అధికారులు రోజురోజుకు దూకుడు పెంచుతున్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డిని ప్రశ్నించేందుకు సిబిఐ అధికారులు పులివెందులకు సుమారు గురువారం ఉదయం 10.00గంటల సమయంలో కృష్ణారెడ్డి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే కృష్ణారెడ్డి విషయం తెలుసుకుని ఇంటిలో లేకుండా, తాను పనిచేసే కళాశాలలో కూడా లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటిలో ఉంచి, తాను ఉపయోగించే వాహనాలను కూడా ఇంటివద్దనే పెట్టి బయటకు వనిమీద వెళ్లినట్లు కుటుంబ సభ్యులు విచారణకు వచ్చిన సిబిఐ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. మార్చి 15న హత్య జరిగిన సమయంలో ఏ సమయానికి ఇంటిలో నుండి వెళ్లాడు, ఆ తరువాత ఇంటిలో ఏమైనా హత్య గురించి చెప్పాడా అంటూ కుటుంబ సభ్యులను ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. పది గంటల నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు కృష్ణారెడ్డి ఇంటిలోనే సిబిఐ అధికారులు మకాం వేశారు. సిబిఐ అధికారులు ఇంటిలో ఉన్న కృష్ణారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు రాజేష్‌రెడ్డిలను ప్రశ్నించారు. కృష్ణారెడ్డి విచారణకు సహకరించాలని, వెంటనే మా ముందుకు రావాలని చెప్పండి అంటూ కుటుంబ సభ్యులకు సిబిఐ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. అయితే కృష్ణారెడ్డి సిబిఐ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలిసి ఇంటి నుండి, కళాశాలనుండి కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది. కృష్ణారెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయదానికి వచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కృష్ణారెడ్డి అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపి సిబిఐ అధికారులు కడపకు బయలుదేరి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ సిబిఐ అధికారులు పులివెందులలో ప్రతి రోజు ఈ హత్యాసంఘటన విషయంలో పలువురికి నోటీసులు జారీ చేస్తున్నారు. రోజు రోజుకు ఈ కేసు విషయంలో ఉత్కంఠత రేపుతోంది. సీఐడి అడిషనల్ ఎస్పీ ముఖేష్‌శర్మ, సిబిఐ మహిళా డీఎస్పీ, ఎస్సై, తదితరులు విచారణలో పాల్గొన్నారు.

# గ్రామీణులకు మరింత ఉపాధి

ఉండాలన్నారు.దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు.45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు సాధికారత లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు.హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసి లిమిటెడ్, రిలయన్స్,అజియో, జివికె,మహీంద్ర, కాలాగుడి, ఇర్మా, నైనా పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్,ఇ-మిర్చి, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, అనియన్ సోలార్ డ్రయ్యర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్‌ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30లక్షల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలివరీ, ఆన్‌లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుండి 25 శాతం మార్జిన్ ఉండేటట్లు ఏర్పాటు చేసామని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట వద్ద పేరంతో ఏర్పాటు చేసిన ముఫ్ఫై తయారీ యూనిట్‌లో 200 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందన్నారు. ట్రెండ్స్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్నారు.ఈ విధంగా మహిళలు స్వయంశక్తి సంఘాల ద్వారా ఆర్థికంగా మంచి ఫలితాలను పరస్పర సహకారంతో సాధించడానికి వీలుగా వర్కులు తీసుకున్నామన్నారు, మహిళల సృజనాత్మకరంగాల్లో వేసే ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుందన్నారు.గ్రామాల్లో అంతర్గత వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళా స్వయం సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయితీరాజ్ శాఖ రోడ్లపై పూర్తి దృష్టిపెట్టాలన్నారు. రోడ్లు వేసే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలన్నారు.వేసిన మరుసటి సంవత్సరం మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు.ఆ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి పి.బసంత్ కుమార్, సెర్ప్ సిఈఓ ఏ.ఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా ప్రీనిధి కార్యక్రమంలో భాగంగా ఏపిలో పొదుపు సంఘాలను ప్రోత్సహించడం, వాటి ద్వారా బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించడం వంటి అంశాల్లో స్కోచ్ సంస్థ ద్వారా గోల్డ్ అవార్డును అందుకున్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.పొదుపు సంఘాలను ప్రయోజనకరంగా నిర్వహించ చేస్తున్నందుకు స్కోచ్ ఈ అవార్డును ప్రభుత్వానికి అందజేసింది. అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు.

## తెలంగాణలో దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారంరోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలు, అకాలవర్షాలు, ఈదురు గాలుల వల్లదాదాపు ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టవాటిల్లింది. ఇందులో ప్రధానంగా 3.5 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రూపొందించింది. దాదాపుఆరురోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, పెద్ద ఎత్తున వడగండ్ల వానలు పడుతున్నాయి. దీంతో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, పెసర, జొన్న, కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లింది.



గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన కజకిస్తాన్ రక్షణమంత్రి కల్నల్ జనరల్ రుస్లాన్ జాక్సిలికోవ్

# దేశానికే ఆదర్శం

పనితీరు ముందుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మెచ్చుకున్నారన్నారు. డిపార్టుమెంట్‌కు డీలర్‌కు మధ్య మంచి సంబంధాలుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పన్నుల అమలు విషయంలో డీలర్ ఫ్రెండ్లీగా ఉండాలనేదే సిఎం జగన్ మార్గనిర్దేశం చేసినట్లు మంత్రి బుగ్గన తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ గిరిజా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ ఎనలిటిక్స్ సిస్టం ఏపిలో ఏర్పాటుచేసామన్నారు. ఐటీ టూల్స్ సహకారంతో అధిక పన్నులు, మినహాయింపులు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ. 100 కోట్లకు పైగా పన్నులు కట్టే వారి కోసం ప్రత్యేకంగా జాయింట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ డిప్యూటీ కమిషనర్, ప్రధాన కమిషన రేట్‌లో ఇద్దరు జాయింట్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిరంతరం సహకారం అందించే వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఆదాయం ఆధారంగా అధికారుల నియామకం, 6 సర్కూట్‌లు, 3 డివిజన్‌లు, 3 జోన్‌ల వారిగా అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించి ఆడిటింగ్, ఇన్ స్పెక్షన్ విషయంలో వెనుబాటుకు దిశా అడుగులు వేస్తున్నట్లు కమిషనర్ గిరిజాశంకర్ తెలిపారు. రాజమండ్రిలో కమర్షియల్ టాక్స్ శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రిని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల సేకరణ చూపిస్తే తగు చర్యలు తీసుకుంటామని మంత్రిబుగ్గన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇంచార్జి మంత్రి బీసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ వంగా గీత, రూడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి రాజా, తణుకు వెంకట్రావు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మూడు జిల్లాల వాణిజ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలే టిడిపికి వెన్నెముక

### పెట్టుబడులు తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మారుస్తాం

### ఉపాధి కల్పించి వలసలు నివారిస్తాం

### సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తాం: లోకేష్



గురువారం మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

**మంత్రాలయం,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసిలే టిడిపికి వెన్నెముక లాంటివారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామనుండి చెట్నాహళ్లి మీదుగా మంత్రాలయం వరకు పాదయాత్ర సాగింది. మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చాక బిసిలకు కార్పొరేషన్ ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు. వాల్మీకులు,రజకులు,మత్స్యకారులు, కురుబలు, ఈడిగలు తదితర బిసి కులాలకు రాజకీయంగా,ఆర్థికంగా ఆదుకున్న ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు.వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే బిల్లును అసెంబ్లీలో పాస్‌చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం 22 మంది ఎంపిలున్నా ఈ బిల్లును పార్లమెంటులో పాస్ చేయించలేదని చెప్పారు.టిటి నాయుడికి రెండుసార్లు ఎంపి టికెట్ ఇస్తే ఒక్కసారి కూడా ఎంపీగా గెలిపించలేదని వెల్లడించారు.వాల్మీకులందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.బిసి కులాలు అందరికి దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయించి రాయితీ ఋణాలు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అదరణ పథకాన్ని ప్రారంభించి ఆదుకుంటామన్నారు.అంతకుముందు టిడిపి మాధవరం గ్రామానికి చెందిన రైతులు వలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు సాగుచేసిన టమోటా, చెరకు, మిరప పంటలను పరిశీలించారు. టమోటా పంట సాగుకు ఎకరానికి రూ.70,000 ఖర్చు అయితే కేవలం రూ.10,000 రాబడి వచ్చినట్లు మాధవరం రైతు సిద్దలింగప్ప తెలిపారు.గతేడాది ఎండు ఎకరాలలో మిరప ప ంట సాగుచేస్తే రూ.2.5 లక్షలు పెట్టుబడి ఖర్చు అయినట్లు వెల్లడించారు.అయితే వాగువచ్చి పంటమొత్తం కొట్టుకొని పోతే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని చెప్పారు.టమోటా రైతులను ఆదుకోవడానికి మార్కెటింగ్ నిల్వ సౌకర్యం కల్పించి అవసరమైన పరికరాలు అందజేస్తామని చెప్పారు.బిసిలను ఆదుకుంటామన్నారు.పంట పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెలుతుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.బడిలో పలకా బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన చేతులు మట్టిపనులకు పోతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.మాధవరం మీదుగా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే వలసలు వెళ్లి తిరిగివస్తున్న కుటుంబాలు ఎదురయ్యాయి. వలస వెళ్లిన కుటుంబాలతో మాట్లాడారు.అధికారంలోకొస్తే స్థానికంగా ఉపాధికల్పించి వలసలు నివారిస్తామని పేర్కొన్నారు.

# బెయిల్ రద్దు

చేస్తున్నట్లు, ఆలాగే మే 6వతేదీలోగా సిబిఐ కోర్టులో లొంగిపోవాలని తీర్పునిచ్చింది. గంగిరెడ్డి ఒకవేళ సిబిఐ ముందు లొంగిపోకపోతే అరెస్టు చేసుకోవచ్చునని సిబిఐ తెలిపింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సిబిఐ తరపున న్యాయవాదులు గంగిరెడ్డి బయట ఉంటే కేసులో ప్రమేయమున్న, సాక్షులను ప్రలోభ పెడుతున్నారని కాబట్టి వెంటనే బెయిల్ రద్దు చేయాలని కేసు విచారణకు చేరుకుందని వాదించడంతో సిబిఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు గంగిరెడ్డి బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**28-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, తిథి భరణి

అష్టమి ను.02-45; పుష్యమి ఉ.09-00

వర్జ్యం రా.11-11 ల 12-57

రా.కా.ఉ.10-30-12.00

యమగండం ను.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ ను.12-24 ల 1-12 వ

## వార్షఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు శుభ యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కన్య:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు అధికం. భోజన సౌఖ్యం.

**ధనుస్సు:** సామాన్యంగా బాగుంటుంది. శారీరక శ్రమ అధికం.

**మకరం:** మానసిక అలసటకు లోనవుతారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వర్షలు వాయిదా.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఋణాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురం కాలనీ, హైదరాబాద్

# పరీక్షల షెడ్యూల్ విడుదల

24న సెకండ్ లాంగ్వేజ్,25న ఇంగ్లీష్,26న మ్యాథ్స్-ఏ,బోటని,సివిక్స్,27న మ్యాథ్స్-బీ, జువాలజీ, హిస్టరీ,29న ఫిజిక్స్,ఎకనామిక్స్,30న కెమిస్ట్రీ,కామర్స్,సోషియాలజీ, ఫైన్‌ఆర్ట్స్,మ్యూజిక్,31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జికోర్సు,బైపీసీ విద్యార్థులకు మ్యాథ్స్,లాజిక్ పేపర్లులో పరీక్షలు నిర్వహిస్తారు. జూన్1న మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి.ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని వారికి విద్యాసంవత్సరం వృథా కాకుండా వెంటనే సప్లిమెంటరీని నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సెకండ్ ఇంటర్ విద్యార్థులు డిగ్రీ తత్సమానకోర్సుల్లో చేరడానికి,ప్రవేశ పరీక్షలు రాయడానికి వీలు చిక్కుతుంది.ఇక వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిగా నిర్ణయించారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

మేడికొండూరు తహశీల్దార్ గుజ్జర్లపూడి కరుణకుమార్ ఏసీబీ పట్టుబడ్డారు.ఆయన కారులో తగిన ఆధారాలు లేకుండా 1.04లక్షలు దొరికాయి.వీటికి సంబంధించిన వివరాలు కరుణకుమార్ చెప్పలేకపోవడంతో ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసింది.విజయనగరం జిల్లా తెర్లాం మండలం హౌసింగ్ ఏఈ మల్లవెంకటేశ్వరరావుపైన ఏసీబీ కేసు నమోదు చేసింది.జగనన్న ఇళ్లకు సంబంధించి బిల్లు చెల్లించేందుకు మల్లవెంకటేశ్వరరావు కాంట్రాక్టర్ పేట గ్రామానికి చెందిన ఇప్పిలి రామకృష్ణ దగ్గర రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.కడప జిల్లా బద్వేలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న ఉమామహేశ్వరయ్య,ఓబులయ్య, దివిచ్ అనధికారికంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.వారి నుంచి పలు పత్రాలు,నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుంచి రూ.5లక్షలను స్వాధీనం చేసుకున్నారు.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రూ.50వేలు స్వాధీనం చేసుకున్నారు.అనంతపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్ ఆలీ మేనల్లుడు, డ్రైవరుగా పనిచేస్తున్న ఇస్మాయిల్ నుంచి లెక్కల్లో లేని రూ.2.27లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.తునిలో ఎస్‌ఆర్‌లో దస్తావేజు లేఖరి దగ్గర లెక్కకురాని రూ.20వేలతో పాటు మరో రూ.20వేలు స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం కార్యాలయంలో తహశీల్దార్,జూనియర్,సీనియర్ అసిస్టెంట్ల దగ్గర రూ.27500లు స్వాధీనం చేసుకున్నారు.కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్ఆర్ఓ), తిరుపతి రూరల్ ఎస్ఆర్ఓ, అనంతపురం రూరల్ ఎస్ఆర్ఓ,విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్ఆర్ఓ, కాకినాడ జిల్లా తుని ఎస్ఆర్ఓ, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్ఆర్ఓ,నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్ఆర్ఓ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. 30మం దికిపైగా అధికారులు బృందాలుగా ఏర్పడి ఈ దాడులను నిర్వహించారు.ఈ దాడుల్లో పట్టుబడిన వారిపై పీసీ యాక్ట్ సెక్షన్ 7 కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/04/23

| DAY - SINGAM SERIES Dr No:184 | DAY - KUIL SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.100000/- 264681 | 1st Prize Rs.100000/- 128624 |
| 2nd Prize Rs.7000/- 12130 | 2nd Prize Rs.7000/- 94457 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01656 01780 26871 28233 38278 | 01870 08700 20451 26451 32582 |
| 47126 50215 50261 59773 86443 | 34410 50672 55230 58610 93929 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0176 0352 3505 6729 7192 7656 7761 | 1201 2080 3666 4858 5160 5832 6002 |
| 7972 8034 8290 | 7525 8047 8656 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1413 2966 3521 3803 6572 6625 6642 | 0931 1548 2500 2833 3228 3942 6333 |
| 6872 9378 9851 | 7011 7465 7855 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1476 3082 4354 6282 7921 9077 | 0140 0981 2246 4195 5982 7364 9194 |
| 0315 1488 3133 4372 6372 8007 9167 | 0192 1065 2441 4274 6088 7466 9249 |
| 0326 1507 3456 4390 6377 8029 9440 | 0206 1069 2630 4376 6130 7535 9362 |
| 0447 1521 3533 4533 6464 8209 9460 | 0240 1073 2777 4693 6357 7559 9407 |
| 0583 1567 3675 4563 6568 8255 9480 | 0377 1158 3205 4697 6429 7628 9494 |
| 0649 1591 3767 5152 6643 8337 9586 | 0397 1207 3218 4712 6531 7697 9634 |
| 0788 1613 3895 5445 6722 8683 9648 | 0411 1457 3283 4733 6787 7702 9648 |
| 0790 1688 3979 5672 6839 8735 9715 | 0472 1552 3304 4757 7151 7775 9719 |
| 0812 2046 3996 5726 6907 8752 9813 | 0493 1840 3370 4912 7187 7794 9727 |
| 0828 2073 4040 5739 6996 8785 9929 | 0525 1901 3591 5207 7208 7864 9865 |
| 0845 2174 4079 5870 7047 8844 | 0807 1956 3623 5293 7224 8104 |
| 0871 2416 4122 5877 7167 8901 | 0819 1974 3625 5457 7252 8524 |
| 1030 2688 4136 5958 7351 8905 | 0884 2140 3851 5467 7275 8577 |
| 1235 2706 4148 6047 7497 8909 | 0903 2179 3856 5666 7288 8951 |
| 1417 3067 4323 6099 7868 9043 | 0979 2207 3863 5889 7332 8957 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/04/23

| DAY - ROSA SERIES Dr No:184 | DAY - DEAR SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.100000/- 842859 | 1st Prize Rs.100000/- 157198 |
| 2nd Prize Rs.7000/- 11814 | 2nd Prize Rs.7000/- 86503 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09374 09564 24590 41602 58568 | 15482 27590 34582 58775 59888 |
| 70317 71525 80950 90405 93555 | 61069 73805 79785 80348 86355 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0021 0501 1315 2645 3841 3976 5888 | 1053 1083 2179 2570 3427 4089 4192 |
| 6692 8637 9764 | 6575 6861 6946 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1349 2295 2913 4648 5410 7092 7188 | 0581 1386 4306 4368 5155 7176 7656 |
| 7820 8564 8733 | 7993 8809 8810 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 1400 3120 4158 6007 7120 8950 | 0224 1572 3436 4720 6704 8108 9240 |
| 0133 1490 3187 4168 6086 7181 8954 | 0230 1574 3543 4942 6785 8340 9261 |
| 0307 1501 3329 4192 6097 7206 9016 | 0244 1605 3777 5083 6859 8561 9388 |
| 0364 1639 3359 4267 6098 7306 9168 | 0275 1623 3797 5196 7213 8571 9445 |
| 0422 1819 3468 4700 6153 7343 9192 | 0284 1671 3926 5248 7271 8622 9565 |
| 0544 1908 3486 4968 6193 7566 9334 | 0511 1878 3981 5265 7292 8688 9616 |
| 0556 1936 3731 5342 6216 7602 9394 | 0515 1965 4202 5310 7319 8741 9657 |
| 0580 1985 3741 5365 6530 7891 9525 | 0544 2193 4203 5517 7347 8771 9716 |
| 0728 2320 3784 5604 6658 7929 9579 | 0797 2204 4251 5609 7524 8772 9721 |
| 0813 2469 3913 5633 6668 7931 9956 | 1256 2404 4257 5712 7539 8777 9846 |
| 0889 2577 3947 5659 6765 8080 | 1285 2408 4324 5871 7631 8847 |
| 1100 2753 3959 5692 6831 8105 | 1288 2473 4386 5992 7649 8938 |
| 1149 2847 4073 5732 6950 8377 | 1336 3177 4552 6028 7676 9004 |
| 1210 2938 4123 5891 7108 8805 | 1400 3197 4644 6635 7717 9212 |
| 1306 2997 4136 5919 7113 8841 | 1416 3369 4697 6679 7867 9215 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/04/23

| DAY - THANGAM SERIES Dr No:184 | DAY - VAIRAM SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.100000/- 318245 | 1st Prize Rs.50000/- 622573 |
| 2nd Prize Rs.7000/- 97187 | 2nd Prize Rs.7000/- 19265 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19106 34347 40154 61126 62970 | 03516 12975 14974 15557 35506 |
| 65884 67998 83359 89533 94431 | 37278 56356 69884 89584 97269 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0066 1489 3387 4384 4613 5935 6559 | 1695 1713 2292 2531 3503 5049 5936 |
| 7090 8000 8500 | 6050 7107 7386 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0578 0602 0821 0881 1685 1805 2243 | 1405 2450 2574 3144 3725 4854 6439 |
| 2717 6001 9869 | 6902 9220 9908 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0144 1361 2659 4048 5532 7025 8701 | 0046 1398 3377 4392 5455 6655 8736 |
| 0245 1491 2663 4316 5621 7080 8924 | 0051 1454 3425 4417 5493 6735 8796 |
| 0276 1496 2788 4356 5922 7120 8939 | 0224 1559 3443 4475 5538 6916 8806 |
| 0304 1607 2795 4469 5936 7408 9094 | 0403 1589 3468 4645 5597 6929 8902 |
| 0361 1621 2999 4495 5951 7726 9097 | 0614 1678 3571 4659 5657 7084 9157 |
| 0362 1787 3059 4586 6187 7918 9188 | 0672 1958 3593 4667 5777 7143 9448 |
| 0366 1854 3190 4696 6313 8020 9414 | 0734 2266 3823 4673 5778 7229 9499 |
| 0457 1858 3245 4765 6322 8044 9434 | 0814 2334 3873 4701 5791 7469 9870 |
| 0565 1864 3333 5007 6438 8082 9696 | 0835 2463 3935 4871 5828 7557 9968 |
| 0611 1950 3380 5024 6587 8477 9749 | 0944 2525 4025 4977 5919 7924 9971 |
| 0804 2067 3557 5111 6637 8538 | 1031 2662 4101 5010 5932 7991 |
| 0951 2185 3573 5136 6644 8614 | 1137 2804 4116 5186 6097 8141 |
| 1088 2425 3586 5263 6685 8631 | 1188 2809 4132 5232 6239 8541 |
| 1222 2463 3726 5316 6879 8667 | 1278 2961 4238 5296 6542 8682 |
| 1263 2590 3926 5444 6977 8677 | 1313 3306 4257 5328 6543 8686 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:184 | DAY - MANI SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.50000/- 521543 | 1st Prize Rs.50000/- 844278 |
| 2nd Prize Rs.7000/- 20487 | 2nd Prize Rs.7000/- 41593 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02144 26001 36108 36303 44774 | 06301 09333 27209 31551 38650 |
| 58295 76233 93603 93651 98046 | 45273 45977 56079 57837 88142 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0059 0664 1283 1559 2156 4801 7024 | 0254 0795 1539 2016 3219 3538 4407 |
| 7118 7457 9722 | 5579 7371 7735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1519 1653 1668 3158 3424 3847 4007 | 0812 1577 3225 4574 5110 5213 5377 |
| 4793 5161 6202 | 5790 6481 9112 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0388 1901 3189 4331 5760 7257 8309 | 0041 1681 3684 5204 6416 7525 8995 |
| 0444 2002 3204 4493 6181 7262 8713 | 0100 1903 3702 5216 6515 7577 9017 |
| 0516 2056 3223 4497 6213 7537 9064 | 0620 1908 3710 5293 6564 7698 9107 |
| 0740 2201 3240 4521 6236 7585 9254 | 0628 1960 3876 5353 6588 7886 9413 |
| 1006 2526 3401 4624 6394 7610 9398 | 0699 2566 3997 5360 6624 7891 9605 |
| 1016 2752 3489 4696 6439 7613 9696 | 0899 2603 4135 5539 6704 7922 9667 |
| 1055 2770 3551 4732 6467 7709 9719 | 0967 2722 4163 5612 6785 7946 9683 |
| 1230 2883 3555 4799 6502 7743 9877 | 1063 2742 4487 5686 6892 7952 9945 |
| 1509 2970 3615 4918 6544 7872 9966 | 1127 2851 4592 5821 7069 8053 9989 |
| 1646 3011 3846 4950 6640 7995 9969 | 1234 3186 4877 5951 7156 8305 9991 |
| 1650 3035 4080 4991 6668 8018 | 1283 3223 4967 5982 7252 8507 |
| 1811 3059 4137 5099 6741 8036 | 1328 3243 5049 5993 7393 8787 |
| 1820 3079 4145 5295 6777 8045 | 1341 3374 5156 6037 7420 8859 |
| 1827 3109 4247 5543 6824 8178 | 1470 3453 5167 6308 7462 8873 |
| 1835 3113 4293 5620 6979 8247 | 1597 3621 5179 6343 7521 8881 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/04/23

| DAY - KUMARAN SERIES Dr No:184 | DAY - VISHNU SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.50000/- 228326 | 1st Prize Rs.50000/- 146187 |
| 2nd Prize Rs.7000/- 48702 | 2nd Prize Rs.7000/- 56743 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27735 31922 32381 35543 45028 | 13048 14265 26881 37498 53660 |
| 53272 55359 78962 83104 86308 | 80512 80818 86413 90244 93119 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0844 1805 2231 3496 4574 6820 7165 | 0057 3120 3965 4141 7680 8856 9132 |
| 8804 9165 9967 | 9230 9641 9897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2337 3226 3252 4969 5299 6388 9074 | 0004 1397 4267 4697 5113 6021 6171 |
| 9140 9327 9519 | 7478 8445 8742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0091 2069 3587 4622 6428 7836 9190 | 0151 1840 2913 4699 5945 7407 8817 |
| 0187 2454 3592 4712 6525 7854 9214 | 0211 1909 3036 4701 5960 7503 8845 |
| 0208 2779 3835 4755 7002 7912 9273 | 0212 2027 3293 4725 5993 7629 8891 |
| 0382 3034 3860 4797 7208 8162 9583 | 0272 2199 3367 4889 6087 7707 8939 |
| 0655 3078 3869 4856 7213 8226 9629 | 0368 2240 3467 4996 6116 7740 8940 |
| 0681 3103 4041 5343 7219 8231 9765 | 0445 2406 3500 5034 6259 7765 9168 |
| 0838 3125 4097 5409 7243 8263 9805 | 0501 2446 3658 5044 6326 7804 9586 |
| 0943 3130 4128 5613 7383 8540 9923 | 0554 2653 3729 5175 6370 7842 9610 |
| 0980 3145 4165 5693 7475 8626 9925 | 0687 2714 3816 5365 6845 7869 9617 |
| 1010 3147 4200 5744 7480 8790 9987 | 0935 2727 3938 5515 6847 8003 9760 |
| 1064 3286 4201 5752 7503 8996 | 0969 2759 4027 5554 6849 8187 |
| 1105 3341 4218 5792 7579 9089 | 1241 2806 4182 5658 6984 8462 |
| 1423 3419 4277 6191 7604 9120 | 1410 2821 4386 5724 7061 8498 |
| 1519 3436 4399 6201 7707 9169 | 1439 2883 4412 5730 7182 8565 |
| 1679 3542 4433 6368 7784 9187 | 1760 2897 4637 5788 7225 8683 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/04/23

| SWARNALAXMI SERIES Dr No:184 | DAY - LION SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.50000/- 913343 | 1st Prize Rs.50000/- 434956 |
| 2nd Prize Rs.7000/- 92120 | 2nd Prize Rs.7000/- 34849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13968 24149 24834 35648 46512 | 12156 23756 34444 45889 56444 |
| 57345 57875 79154 81247 92412 | 67420 78217 78631 89834 91819 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0065 1173 1269 3705 4392 6124 7644 | 0058 2334 5173 5510 5696 6321 6349 |
| 7861 7992 8233 | 7538 8866 9738 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2815 3154 3656 4009 4440 6322 7758 | 0439 2568 2891 3260 4205 4218 4567 |
| 8096 8419 8712 | 6799 7382 9414 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 1348 2556 4048 5196 7017 8685 | 0193 1125 2262 3321 4685 5862 7717 |
| 0177 1587 2598 4416 5335 7227 8924 | 0205 1154 2283 3327 4812 6017 7929 |
| 0294 1683 2768 4423 5375 7272 9159 | 0468 1238 2307 3346 4970 6311 7967 |
| 0295 1696 2827 4579 5412 7350 9305 | 0469 1488 2387 3408 5016 6331 8071 |
| 0648 1720 2881 4584 5701 7483 9368 | 0496 1557 2421 3432 5055 6373 8106 |
| 0722 1828 2910 4646 5774 7597 9610 | 0538 1585 2437 3566 5117 6388 8484 |
| 0728 1944 2932 4672 5855 7627 9627 | 0605 1645 2537 3834 5252 6470 8518 |
| 0812 2042 3301 4685 6072 7940 9643 | 0721 1665 2562 3946 5284 6661 8809 |
| 0888 2279 3467 4813 6110 8052 9688 | 0785 1752 2578 4010 5383 6733 9386 |
| 0893 2361 3514 4874 6164 8291 9920 | 0811 1765 2615 4071 5394 7097 9747 |
| 0968 2401 3597 5033 6256 8381 | 0874 1842 2743 4198 5522 7274 |
| 1138 2415 3623 5050 6388 8527 | 0931 1872 2884 4471 5576 7377 |
| 1208 2427 3748 5079 6603 8534 | 0941 1919 3093 4587 5666 7448 |
| 1330 2435 3808 5134 6606 8585 | 1074 1955 3176 4645 5845 7542 |
| 1347 2526 3862 5148 6812 8637 | 1101 2148 3194 4649 5856 7672 |

# సులభ్ కార్మికులకు డెడ్‌లైన్!



## ఓ వైపు భక్తుల తాకిడి...మరోవైపు పారిశుధ్యం టెన్షన్

## విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామంటున్న టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలపుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తు నోటీసు లేకుండా సమ్మెకు దిగడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారించింది. ఇప్పటికే 500మందికి పైగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికులను తిరుమలకు రప్పించి పారిశుధ్యం నిర్వహణ చేయిస్తోంది. ఇదే సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సులభ్ కార్మికులు తీసుకున్న నిర్ణయంపై టిటిడి యాజమాన్యంకూడా తీవ్రంగానే పరిగణిస్తోంది. దాదాపు పాతికేళ్లకుపైగా టిటిడి ఆరోగ్యవిభాగం, అన్న ప్రసాదం, అధికారుల కార్యాలయాల్లో సేవలందిస్తున్న 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మెకు దిగి ఐదురోజులు కావస్తోంది. అయితే ఇప్పటికీ మించిపోయిందే ఏమీ లేదని, కాంట్రాక్టు కార్మికులు అందరూ విధులకు హాజరైతే, ఆ తరువాత సమస్యలను పరిష్కరిస్తామని తాజాగా గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఛైర్మన్ పిలుపుపై సులభ్ కార్మికుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది శుక్రవారం ఉదయం 10గంటలవరకు స్పష్టత రానివిషయం. కార్మికుల బెదిరింపులను ధార్మిక సంస్థ టిటిడి లెక్కచేయదనే విషయాన్ని గుర్తించాలన్నారు. తిరుమలలో పరిశుభ్రతపై, స్వచ్ఛతపై టిటిడి రాజీలేని ధోరణితో నిర్ణయాలు తీసుకునే దిశగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలు అందుకునేలా ఇప్పటికే ఓ నిర్ణయానికివచ్చారు. స్వచ్ఛందంగా తిరుమల పరిశుభ్రతకు ముందుకువచ్చి ప్రత్యామ్నాయంగా తమవంతు ఇతోధిక సేవలందించేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రపంచంలోనే తిరుమలపుణ్యక్షేత్రంలో ఉన్నంత స్వచ్ఛత, పరిశుభ్రత మరెక్కడా లేదనే విషయాన్ని స్వయంగా కేంద్ర బృందం కూడా పరిశీలనలో వెల్లడించింది. స్వచ్ఛతిరుమల అంశంపై అవార్డు కూడా దక్కింది. లక్షమందికిపైగా రోజువారీగా దేశవిదేశాల నుంచి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. విపరీతంగా భక్తుల తాకిడిఉన్నా ఎక్కడాకూడా పారిశుధ్యం నిర్వహణలో, సేవలందించడంలో వెనుకంజలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవిసెలవులు మొదలవడంతో భక్తులతాకిడి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. తిరుమలలో అన్ని విభాగాల్లో, కొండంతా పరిశుభ్రంగా ఉంచడంలో, బహిరంగ మరుగుదొడ్ల శుభ్రతలో సులభ్ కార్మికుల సేవలు కీలకం. ఇప్పుడు ఏకంగా 3వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యం నిర్వహణలో విఫలం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడంతో కొంతవరకు సమస్య లేదు. తిరుమల ముందులాగాకున్నా ఉన్నంతలో శుభ్రంగానే కనిపిస్తోంది. 24గంటలూ నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో పడినచెత్తపడినట్లు తొలగించేస్తున్నారు. తిరుమల పారిశుధ్యం విషయంలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ డి.హరిత, టిటిడి అధికారులు, ఉద్యోగులు, మీడియాతో ఇఒ ధర్మారెడ్డి సమాలోచనలుచేశారు. రానున్న 25 రోజుల వరకు తిరుమలలో పారిశుధ్యం సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధుల నిర్వహణకు శ్రమదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలకసంస్థ నుంచి కూడా పారిశుధ్యం సిబ్బందిని, పంచాయతీల సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సంచారం అధికంగా ఉండే సిఆర్ఒ, యాత్రికుల వసతి సముదాయాలు, ఆలయం పరిసరాలు, ఆస్థానమండపం, మాఢవీధులు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూ వితరణశాలల వద్ద అదనపు డిప్యూటేషన్ సిబ్బంది సేవలను విరివిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు.



భగీరథ మహర్షి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## భగీరథ మహర్షికి నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన నివాళిని అర్పించారు. తన మజిలీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికపై ఏర్పాటు చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలను వేసారు. పుష్పాలతో అంజలిఘటించారు. దివి నుంచి భువికి గంగమ్మను తీసుకుని వచ్చిన ఘనత భగీరథునిదన్నారు. ఆయన అందరికి ఆదర్శనీయుడన్నారు. దివి నుంచి గంగను భూమిపైకి తీసుకుని రావడానికి ఆయన కఠోర తపస్సు చేసారన్నారు. అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసారన్నారు. ఎవ్వరైన ఇది జరుగదు అన్నదానిని కార్యచరణకు తీసుకుని వస్తే వారిని భగీరథ ప్రయత్నం చేసాడన్నారు. మనం మంచి చేయాలనే లక్ష్యంతో, సంకల్పంతో చేసే ప్రతిపని సఫలమవుతుందన్నారు. మంచి కోసం పోరాటం చేయాల్సివస్తే మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేయాలన్నారు. భగీరథుడు తన సంకల్పసిద్ధి కోసం వెనుకంజవేయకుండా కఠోరమైన దీక్షను కొనసాగించారన్నారు. ఎట్టకేలకు ఆ పరమేశ్వరున్ని కటాక్షాన్ని పొంది గంగను భువికి తీసుకుని వచ్చారన్నారు. భారతీయ పౌరాణిక, ఇతిహాసాల్లో భగీరథుని పాత్ర అద్భుతంగా వర్ణించబడిందన్నారు. మహనీయులు, పురాణ పురుషులను స్మరించుకోవడం అత్యుత్తమం, అవశ్యకమన్నారు. భగీరథుని చరిత్ర స్ఫూర్తిదాయకమైందన్నారు. ఇకపై రాష్ట్రమంతటా భగీరథ మహర్షి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమాచార మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎపి సగర, ఉప్పర సంక్షేమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్సార్సీ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుధ్యం నిర్వాణకు వలంటీర్‌గా రండి

### టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ పారిశుధ్యకార్మికుల సమ్మెతో తిరుమలలో నివాస గృహాలుండే బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్ల ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు స్థానికులు, సిబ్బంది, వ్యాపారులు వాలంటీర్లుగా ముందుకు రావాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పిలుపునిచ్చారు. డివిజన్లుగా విభజించుకుని అన్ని ప్రాంతాల్లో, గృహాల ముందు, వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద తడి, పొడి చెత్తను వేరుచేసి చెత్తలారీకి అందించాలన్నారు. సులభ్ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం నిర్వహణ పర్యవేక్షిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం గురువారం మధ్యాహ్నం బాలాజీ నగర్‌వాసులతో సమావేశమయ్యారు. అందరూ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా పారిశుధ్యం నిర్వహించుకోవాలన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం మనపైవచ్చిందని, హాకర్లు, దుకాణాదారులు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యం పారిశుధ్యం నిర్వహణ చేసుకోవాలన్నారు.

## బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 27ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలలో పేదవారికి వైద్యసేవలందించేందుకు వీలుగా బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి గురువారం ఓ దాత 10లక్షల వెయ్యి రూపాయలు డిడిలను విరాళంగా అందించారు. ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు అందజేశారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య



బాలక తరుణ్ (ఫైల్)

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పరీక్షలో ఫెయిల్ అయ్యానని అవమానభారంతో తనువే చాలించాలనుకున్నాడు ఓ విద్యార్థి. ఏకంగా రైలు బండికి ఎదురెల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం టెక్కలిలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన బాలక తరుణ్ (17) అనే విద్యార్థి టెక్కలిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఇంటర్‌ఫలితాలు వెలువడడంతో తరుణ్ అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఈ అవమాన భారం తట్టుకోలేక గురువారం టెక్కలిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికిగురై తరుణ్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్పష్టమవుతుంది. తల్లిదండ్రులు బాలక కృష్ణారావు, దమయంతి చెన్నైలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలిసిమెలిసి తిరిగే తరుణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## చదువుల రేడుకు షోడశాభిషేకాలు: భక్తుల సంబరాలు



### గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ వి కె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

## వరదరాజస్వామి ఆలయానికి మహర్దశ



వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి

### ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగాఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి హాజరయ్యారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పురాతన ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహర్దశ కల్పిస్తున్నారు. గత మార్చి 1న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత రాజుల కాలంలోనిర్మించిన ఆలయాలు శిథిలావస్థకు చేరుకోవటంతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఒకే ఒక వైష్ణవ దివ్యక్షేత్రమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో పలుమరమ్మత్తులు చేపట్టుటకు నిర్ణయించారు. అయితే దేవాదాయశాఖ స్థపతి సూచనలతో ఆలయ నిర్మాణం శిధిలమైందని గోడలు కాలం చెల్లాయని కాబట్టి కొత్త ఆలయం నిర్మించక తప్పదని సూచించారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఆలయాధికారులతో చర్చించిన తరువాత సుమారు రూ.6కోట్లతో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీకాళహస్తి నడిబొడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు సుమూహూర్తంగా గురువారం నిర్ణయించారు. ఈ భూమి పూజా కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి హాజరయ్యారు. ఆలయఅర్చకులు శ్రీనివాస శర్మ, వేదపండితులు బాలసుబ్రమణ్యంల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు రూపొందించారు. మొదట ఉత్సవర్లకు ప్రత్యేంగా అలంకరించారు. ఎదురుగా హోమగుండంను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. హారతులిచ్చారు. తరువాత వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రత్యేకంగా ఆహ్వానించిన వేదపండితులు హోమాలు జరిపారు. తరువాత పూర్ణాహుతి అందించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ సృష్టిలో ప్రతి వస్తువుకు, ప్రతి జీవికి ఏదో ఒక దశలో నిర్వీర్య స్థితి ఉంటుందన్నారు. అలాగే వరదరాజస్వామి ఆలయానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడదేవస్థానం ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు శ్రీకాళహస్తీశ్వరుడు పాలకమండలి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించారని తాము ఎంతకాలం పదవి అనుభవించామన్నది ముఖ్యంకాదని తమ హయాంలో ధార్మిక సేవలు ఎంత వరకు అందించామన్నది ముఖ్యమన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో చారిత్రత్మక పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలున్నాయని వాటి బాగోగులను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

## సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవనం నిర్మాణం



ఏలూరులో నిర్మించిన సమీకృత ఆర్థిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

### ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అకౌంట్స్ సిహెచ్‌కె.మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ సిఇఒ బి.సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎల్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటెక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కిటెక్చరల్ బోర్డు (ఏపిఎస్‌బి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్దతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు.

గత కట్టడాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసిలపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్దతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఇంత సూక్ష్మంగా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోని ఆర్కిటెక్ విభాగ పరిశోధన ప్రమాణాల మేరకు భవనాలతో పాటు అందులోని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు ఉత్తమ సేమలు అందించేందుకు వీలుగా కూర్చునే కుర్చీల నుండి ప్రతి ఒక్క ఫర్నిచర్‌ను నాణ్యతా ప్రమాణాల మేరకే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో భవనాలు నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వం చేపట్టి అసంపూర్తిగా మిగిల్చిన భవనాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందులోనే ఏలూరులోని సమీకృత ఆర్థిక శాఖ భవన సముదాయమని ఆయన తెలుపుతూ సుమారు 26,500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనంలో వివిధ ఆర్థిక శాఖలకు సంబంధించిన విభాగాలుఇక్కడి నుండే పనిచేయబోతున్నాయని వివరించారు. ఏలూరులో గతంలో ఖజానా, ఆడిట్, బీమా, ఇలా వివిధ విభాగాలు వేర్వేరు చోట్ల నుంచి పనిచేసేవని ఇప్పుడు వాటన్నింటినీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఒకే భవనంలో సమీకృతంగా ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల ఆయా విభాగాలు మరింత బాగా సేవలందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు.

## రూ.50కోట్ల వ్యయంతో కేన్సర్ రోగులకు లీనియర్ యాక్సిలరేటర్

### ఎన్‌బిఒఇఎంఎస్ ఇడి డాక్టర్ మిను బాజ్‌పాయ్



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం మొత్తం మీద వైద్యరంగంలో అమలవుతున్న కార్యక్ర మాల అమలును పర్యవేక్షించేందుకు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరింత కృషిచేస్తుందని, క్యాన్సర్ రోగులకోసం వినియోగించే లీనియర్ యాక్సిలరేటర్ 50కోట్ల రూపాయలు వ్యయం అవుతుందన్నారు. మనదేశంలో ఇలాంటివి కొన్ని వందల సంఖ్యలో అవసరమవుతాయని అన్నారు. ఇంతటి ఖరీదైన వైద్యపరికరాలను ఉత్పత్తి చేసేందుకు మన వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎస్వీసిహెచ్‌సికి చెందిన డాక్టర్ గణపతి, బర్డ్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్‌తో కలసి తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్, బర్డ్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ మాట్లాడుతూ తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు పాటిస్తున్నారని ప్రశంసించారు. టిటిడి ఆస్పత్రుల్లో నిరుపేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, గుండె శస్త్రచికిత్సలు, మోకీలు, తుంటిమార్పిడి, అత్యంత సంక్లిష్టమైన వెన్నుపూస ఆపరేషన్లు, గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేయడం హర్షణీయమన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్‌ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్యసౌకర్యాలు, స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారన్నారు. దేశం నలుమూలలనుంచేగాక ఇతర దేశాలనుంచికూడా గుండెకు సంబంధించి బాధపడుతున్న చిన్నపిల్లలతో తల్లిదండ్రులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుండటం గొప్పవిషయమన్నారు.

## దేశ భద్రత విషయంలో జోక్యం చేసుకోం!

### తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లపై ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత, పవిత్రత కాపాడే విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోలేమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల క్షేత్రం నోఫ్లయింగ్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి రెండురోజుల క్రిందట మూడు హెలికాప్టర్లు కొండపై ఎగరడంతో సర్వత్రా ఆందోళనకలిగింది. ఒక్కసారిగా మూడు హెలికాప్టర్లు శేషాచలంకొండలపై దేవదేవుని ఆలయానికి సమీపంలో చక్కర్లుకొట్టడం జరిగింది. ఈ విషయంపై గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మీడియాప్రతినిధులు వివరణ కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూల ధోరణితోనే స్పందించారు. తిరుమలలో రెండురోజుల క్రిందట సాయంత్రం మూడు హెలికాప్టర్లు ఎగరడంపై వివరణఇస్తూ ఆ హెలికాప్టర్లు (ఆర్మీ) మిలిటరీకి చెందినవని తేలిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన అంశంలో టిటిడి జోక్యంచేసుకోదని, పాలకమండలి కూడా దీనిపై స్పందించదన్నారు.

నోఫ్లయింగ్ జోన్ అమలులో ఉందని, తిరుమల గగన తలంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషేధం ఉందన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, దేశభద్రతకు సంబంధించి నేవీ, ఆర్మీ విభాగం వెళ్ళినపుడు స్పష్టత వస్తుందన్నారు. అంతేగానీ దీన్ని రాద్ధాంతంచేయడం, అపోహాలు సృష్టించడం మంచిదికాదన్నారు.

## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

### భోగాపురంలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**విజయనగరం (భోగాపురం), ఏప్రిల్27 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సంద ర్భంగా అధికారులంతా తమకుఅప్పగించిన బాధ్యత లను సమన్వయంతో నిర్వర్తించి కార్యక్రమానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజ రయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరతరాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభాప్రాంగణానికి సమీ పంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతిఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించా లని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సీఎం కార్యక్రమం జరిగే ఎ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద, శంకుస్థాపన శిలాఫల కాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

VMRDA-LAYOUT/APDPMS No.1167/0026/LP/VMRDA/2022, తేది. 17-04-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీమతి కనకాల నాగవల్లి, విజయనగరం జిల్లా మరియు మండలం, వేణుగోపాలపురం (బిట్ 1 & 2) గ్రామం నందలి సర్వే సంఖ్య 10P, 9P లో ఎకరములు 5.7596 సెంట్లు గల భూమిని లే అవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ VMRDA-LAYOUT/APDPMS No.1167/0026/LP/VMRDA/2022 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

28-4Pg4 :Layout 1 4/28/23 12:33 AM Page 1



వార్త

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు.

-విలియం బ్లేక్

# జలవివాదాలు సృష్టించకండి!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనరాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. కీలక పదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుగానో లేక కావాలనో పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలక విషయాల్లో ఎంతో దూరదృష్టితో ఆలోచించి అనేక స్థాయిల్లో చర్చించి సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యంగా నీటి వివాదాల విషయంలో అంతులేని జాప్యానికి అవకాశమిచ్చినా నిర్ణయాలు కొంతమేరకైనా సామరస్యంగా ఉండేలా చూసుకునేవారు. మిగతా విషయాలు ఎలావున్నా నీటి సమస్య పరిష్కరించడంలో కేంద్రపెద్దలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉంది. అందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. కావేరినది జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు మధ్య జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రజల మధ్య పెరిగిన విద్వేషాలాగ్ని రగులుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ విభేదాలు పొడచూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా పోలవరం డ్యామ్ ఎత్తు విషయంలోనో, ముంపు విషయంలోనో అభ్యంతరాల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలవరం ఏ ముహూర్తాన ప్రారంభించారోకానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. ఇప్పటికీ అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి ఎగువనున్న రాష్ట్రాలు ఎప్పటికప్పుడు దానికి మోకాలొడ్డేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఏదిఏమైనా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో శ్రీరాంసాగర్ డ్యామ్ మధ్యలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మించిన మరాఠీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనే చెప్పొచ్చు. అప్పుడు ఎందరు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా నిర్మాణాన్ని ఆపలేకపోయారు. వాస్తవంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో చిన్న, పెద్ద కలిపి నాలుగు వందల నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల్లో బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులున్నారు. ఇన్నేళ్లుగా బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు సఫలంకాలేదని చెప్పక తప్పదు. ఇప్పుడు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథకూడా భూగర్భజలాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారని పిస్తున్నది. దీనికితోడు ఆనాటి పాలకుల పక్షపాతం, అవగాహనరాహిత్యం కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగారాయలసీమ, తెలంగాణతోపాటు ఆంధ్రలోని కొన్ని ఎగువప్రాంతాలు కూడా ఉన్నాయి. ఇప్పటికీ కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులు అయిన కృష్ణా, గోదావరి నదులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా, బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తంచిందించి పంటలను పండించేశ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. నేటికీ యేటాలక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు కళ్లముందే సముద్రం పాలవుతున్నది. ఇంకొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం దాదాపు నాలుగుకోట్ల ఎకరాల సాగుభూమిలో సగానికి కూడా నీరు అందించలేకపోతున్నారు. ఇందులో చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్నిజిల్లాల్లో సాగుభూమిలో ఇరవై శాతానికే నీరు అందుతుంటే మరికొన్ని జిల్లాల్లో అరవై ఐదు శాతానికిపైగా నీరు అందిస్తున్నారు. దీనికితోడు ఒకనాడు వ్యవసాయరంగంలో అత్యంతప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వరదల్లో తెగిపోయిన ఈ చిన్ననీటి వనరులకు మరమ్మతులు లేక పూడ్చేవారు లేక మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్ల పట్టాలకోసమో ఆక్రమణలకుగురై వేలాది చిన్ననీటి వనరులు కన్పించకుండాపోయాయి. రాష్ట్ర చరిత్రను పరిశీలించినా చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాతవచ్చిన విజయనగరాధీశులు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠం వేశారు. వర్షపు నీరును వృధాగా పోనీయకుండా భౌగోళికంగా ఒక క్రమ పద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న నీటికుంటలను ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగుద్వారా నీటిని మరొక కుంటలోనికి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసుకొని చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వర్షపునీటితోపాటు నదుల ద్వారా వస్తున్న నీటిని సముద్రంపాలు కాకుండా వినియోగంలోకి తెచ్చుకుంటే తెలుగురాష్ట్రాలను సస్యశ్యామలం చేయొచ్చు. నీటి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. అన్నిప్రాంతాలకు న్యాయంజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి నీటివివాదాన్ని ఎగదోయడం ఏమాత్రం న్యాయం కాదు. నీటి చిచ్చురగిలితే ఆ తర్వాత దాన్ని ఆపడం ఎవరితరం కాదు.



ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.

ఫ్రాంక్లిన్



ఒక నిర్ణయం తీసుకొని అమలు జరపడం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితంపై నిమగ్నమవటమే నాయకుని లక్షణం.

విలియం జేమ్స్

# సప్తవ్యసన సంక్షోభాన్ని నివారించండి!

**పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్ల వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం.**



మేకిరి దామోదర్

ఏ కాలంలోని మనిషి అయినా దుర్వ్యసనాలకులోనైతే జీవితంలో బాగుపడలేదు. మనిషి జీవన వేగంలో అధిక సంపాదన, పేరు ప్రతిష్టలు లాంటి అనర్థక స్వార్థపు పోటీలో పడిపోయాడు. అవి సాధించడంలో విఫలమై ఒత్తిళ్లకు లోనవుతున్నాడు. ఆ తరువాత వ్యసనాలకు బానిసవుతున్నాడు. అలా కృంగిన మనసును సాంత్వన పరచుకోలేక బలవన్మరణాలు, ఆత్మహత్యలు ఈ దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. ఇది చివరికి జాతీయ సంక్షోభానికి దారితీస్తుందా! అనిపిస్తుంది. ఇలా వ్యసనాల బారినపడిన వారు వాటి నుండి బయటపడాలని తపన పడుతుంటారు. కొత్తవారు ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుంటారు. ఏదో తెలియని కొత్త లోకంలో విహరించాలనో, క్షణిక సుఖాల కోసమో అందమైన భ్రమల వలయంలో రకరకాల అపోహాలలో కొందరు వ్యసనపరులవుతున్నారు. ఇందులో రాజు, పేదనే తేడా లేదు. వెలుగుతున్న సిగరెట్‌కు రెండో చివర ఒక మూర్ఖుడు ఉంటాడు. అన్న ఆంగ్ల సామెత ఈ సప్తవ్యసనాల అన్నింటికి వర్తిస్తుంది. ఆ సప్తవ్యసనాలు పరస్త్రీ వ్యామోహం. పూర్వం, వర్తమానం అనే తేడా లేకుండా కాలమేదైనా మనిషిని అధఃపాతాళానికి తొక్కేసే వ్యసనం ఇది. ఈ వ్యసనంలో నాడు కథల్లో రావణాసురుడు, దుర్యోధనుడు లాంటి వారు బలికాక తప్పలేదు. నేడు ఆధునిక కాలంలో కూడా పైశాచికంగా మృగాళ్ల ర్యాగింగ్ విష సంస్కృతి, ప్రేమల పేరుతో అమానవీయ ఘటనలు, వికృత చేష్టలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. పరస్త్రీ వ్యామోహంలో పడివిలువలు, నైతికత బంధాలు, సంబంధాలు కనుమరుగైపోతున్నాయి. దేశం, రాష్ట్రం పరువు తీస్తున్నారు. కాలం మారినా ఈ విషయంలో మార్పు రాకపోగా స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా చేస్తున్నారు. పబ్బులు, క్లబ్బుల పేరుతో విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఇలా రూపాంతరం చెందిన అనేక విధాలుగా స్త్రీని ఆట వస్తువుని చేసిన విష సంస్కృతి నానాటికీ దిగజారిపోతుంది. కాలం ఏదైనా ఈ సృష్టికి మూలమైన అమ్మను, అమ్మాయిలను కాపాడుకోవడం కోసం సమాజం యావత్తు అనాగరిక విధానాలకు, ఉన్మాద విషసంస్కృతికి చరమగీతం పాడాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది. ఇక మద్యపానం ఇది మామూలుగా ఉన్నప్పుడు మాటపెగలని, మాట్లాడని మనుషులు మద్యం కడుపులో పడగానే మహా వక్తలైపోతారు. సూక్తులు వల్లించే ప్రబోధకులుగా మారిపోతుంటారు. అంతేకాదండి ఎంతటి ఘనకార్యాన్నైనా నిర్వహించడానికి మత్తులో మునుకుంటారు. నేడు జరుగుతున్న ఘోరాలకు, నేరాలకు, దుర్మార్గాలకు, వికృత చేష్టలకు మద్యమే కారణం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్లేవేళ పౌరుషాగ్ని రగిలించడానికి మద్యపానం సేవించేవారు. నాడు దానిని 'వీర పాణం- సురాపాణం' అనేవారు. ఆనాడు మదన కథనానికి సైతం మద్యపానం సేవించారట. నాటి మద్యపానం సేవించడం లాంటి మూఢవిశ్వాసాలు పోకపోగా, అవి రూపాంతరం చెంది అన్ని అరిష్టాలకు, దుర్మార్గాలకు కారణభూతమవుతున్నాయి. నేటి ప్రజా పాలనకు మద్య ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. జనం ఆరోగ్యం గాలికి వదిలేశారు. అనారోగ్య భారతాన్ని చూడబోతున్నాం. ఈ మద్యపానం మూలంగా సమాజం, భావితరం రోగగ్రస్తంగా మారబోతుందనే స్పృహని కోల్పోతున్న విధానాల నుండిమనం మరాల్సి ఉంది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సి ఉంది. ఇక కోపం గురించి అయితే కఠినంగా, పరుషంగా మాట్లాడే వారు పూర్వంలో చాలా తక్కువగా ఉండే వారు. అంటే వేళ్లమీద లెక్కపెట్టే వాళ్లే ఉండేవారు. నేడు వాళ్లు ఎక్కువైపోయారు. కోపం కొందరికి ముక్కుమీదనే ఉంటుంది. మనిషికి కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది. కోపం ఎందరో శత్రువులను తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది. కాబట్టి



తగిన కారణం ఉంటేనే కోపాన్ని ప్రదర్శించాలి. మొత్తంగా జాతి ప్రయోజనాలను ఆశించి కోపం కనపరచవచ్చు. ఆగ్రహం, కోపం ప్రదర్శించడానికి కొన్ని మెతకకోపపు పద్ధతులు గాంధీజీస్వాతంత్య్ర పోరాటంలో ప్రదర్శించారు. సత్యాగ్రహం, మౌనపోరాటం, నిరాహారదీక్ష, సహాయ నిరాకరణలాంటివి. ఇవి వ్యక్తులకు, సమాజానికి మేలు చేస్తాయి. కోపం వ్యక్తిగతం కాకూడదు. సమాజ హితానికి తోడ్పడాలి. వ్యక్తిగతమైతే మాత్రం కోపం శాపమే. శత్రువే ఎలా అంటే చీటికి మాటికి అనవసరంగా కోపాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివారిని చావాలని శాపనార్థాలు పెట్టడం లాంటిది. ఎవరిపైనైనా విసరడానికి ఎర్రగా కాలే నిప్పుకణికలను మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే. నేడు వ్యక్తుల నుండి రాజకీయ అధినేతలవరకు ఎంత కఠినంగా, ఎంత పరుషంగా మాట్లాడితే అంత పేరుప్రతిష్టలుగా భావించేవారు. ఇలాంటి వారు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు. ఇది చాలా ప్రమాదకర పరిణామని సమాజం గుర్తించి నడుచుకోవాలి. బాధ్యులు విలువల కోసం నైతికత కోసం సమాజంలో వ్యవహరించాల్సిన బాధ్యతలను విస్మరించరాదు. ఇక ధనం ఇది పూర్వం ధనాన్ని రాజులు వారి పాలన, ప్రాభవం, వ్యసనాలు, విలాసాలకోసం పన్నుల రూపంలో వసూలు చేసి కొందరు దుర్వినియోగపరిచేవారు. ఇంకొందరు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిన వారున్నారు. అందుకే ఓ సామెత జననానుడిలో ఉంది. 'రాజుల సొమ్ము రాళ్లపాలు' అని అంటారు. నేడు కూడా 'ధనం మూలం ఇదం జగత్' అంటారు. డబ్బుంటే ఏమైనా చేయగలం. ఏదైనా సాధించగలమనే దురాశ కాలాలు మారినా రెట్టింపు అవుతుంది తప్ప తగ్గడం లేదు. ధనాన్ని సంపాదించడం కోసం పాలకులు ఎన్నో అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ధనం మనిషి జీవించడానికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉంటే చాలదా! ఆ విజ్ఞత కొరవడింది. అంతేకాదు ధనం కోసం సమాజంలో ఘోరాలు, నేరాలు, హత్యలు, అరాచకాలకు ధనం, మద్యమే ప్రధాన కారణం అవుతున్నాయి. పాలకులు అధికార పీఠంకోసం అవినీతి అడ్డదారుల్లో ధనాన్ని పోగు చేసుకొని దాచుకొని ఎన్నికలవేళ ఓట్ల కోసం పప్పుబెల్లాల్లా ఫలహారంలా జనానికి పంచి అధికారాన్ని చేపడుతున్నారు. ధనవ్యామోహంలో పడిన వారెవరైనా చివరి దశలో నీ వెంట ధనం రాదు, మంచిని మాత్రమే పెంచుకోవాలనే స్పృహతో వ్యవహరించాల్సి ఉంది. ఇలా సప్త వ్యసనాలలో ఈ ప్రధానమైన నాలుగింటితోపాటు జూదం, వేల, దండన లాంటి వ్యసనాలకు కూడా పాలకులు, పాలితులు లోనవ్వకుండా ఉండే విధానాలు రావాలి. జూదం బారిన పడిన వారి ధర్మరాజు రాజ్యాన్ని కుటుంబాన్ని కోల్పోయి అరణ్యాల పాలైనారు. అలాగే నేటి సమాజంలో పేకాట, కారు రేసులు, గుర్రపు పందేల లాంటి మొదలగు వ్యసనాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి మూలంగా సమాజం ఎన్నో అవస్థల పాలవుతుంది. అలాగే వేట, పూర్వం రాజులు వేటకు వెళ్లి క్రూర మృగాల బారి నుండి ప్రజలను కాపాడేవారు. నాడు అది వినోద వ్యసనం. కానీ నేడు ఈ వేట వ్యసనంలో పడిన ఉన్నత వర్గాలవారు వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అలా జంతువులను వేటాడి ఆహారంగా జింక మాంసాన్ని, హోదా, గౌరవంకోసం పులి చర్మా లు, గోళ్లు, ఏనుగు దంతాల వగైరా చట్ట వ్యతిరేక చర్యల్లో శిక్షలు అనుభవించిన పెద్దలున్నారు. ఆధునిక కాలంలోనూ ఇంత అనాగరిక పద్ధతులు అవసరమా? దండన పూర్వం రాజులకు రాజులకు మధ్య సామ్రాజ్యకాంక్షతో యుద్ధాలు జరిగేవి. కఠిన దండనలు ఉండేవి. అమానవీయంగా దండనలు విధించేవారు. నేడు ఎవరి మీద అయిన ఏమైనా కక్ష ఉంటే దాన్ని తీర్చుకోవడానికి అనేక పద్ధతులు పాలకులు పాటిస్తున్నారు. పాలక మిత్ర, ప్రతిపక్షాలు, వైరిపక్షాలు అన్న విభజన రేఖలు గీసి దుర్మార్గపు విధానాలను అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా దేశాల మధ్య సామ్రాజ్య కాంక్ష పెరిగిపోతుంది. దేశీయంగా పాలకులు, ప్రతిపక్షాలు వైరిపక్షాలుమధ్య కక్షసాధింపు చర్యలకు రూపాంతరం చెందిన దండనలు, శిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం. ●

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరగాలి


తిరుమలశెట్టి సాంబశివరావు

ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వంపై కొత్తగా ఆర్థిక భారంపడని డిమాండ్లనైనా ఆమోదిస్తే మంచిది. ఒకటో తారీఖులోపు ఉద్యోగులకు జీతభత్యాలచెల్లింపు, పీఆర్సీ బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్‌లోన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయ సమ్మతమైన వాటిని అమలు చేయాలి. పీత కష్టా లు పీతవి, సీతకష్టాలు సీతవి అన్న సామెతలా ఎవరి ఆర్థిక ఇబ్బందులు వారికి ఉంటాయి. రాష్ట్ర విభజనవేళ అశాస్త్రీయ రీతిలో పెంచి, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రయోజనాలను అందించ డంలో సాకులు వెతకడం భావ్యంకాదు. గత ప్రభుత్వాలు చేసు కున్న ఒప్పందాలను కూడా గౌరవించాలి. లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. ఇక పాత పెన్షన్‌స్కీమ్ వంటి క్లిష్టమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పరిష్కరించుకోవాలి. రాష్ట్ర విభజన పిమ్మట రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటాపోటీగా ఇతర రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలను అధికంగానే పెంచాయి. ఫలితంగా పెన్షన్ల భారం కూడా భారీగా పెరిగిపోతుంది. ఉదాహరణకు పాతికవేల రూపాయల చిరుద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత కూడా పెరుగుతున్న కరవు భత్యాలు, పీఆర్సీల వలన యాభైవేల రూపాయల పెన్షన్ పొందే వింత స్థితి వచ్చింది. సర్వీసులో ఉండి నిధులునిర్వహిస్తున్న కాలంలో తక్కువ జీతాలు, రిటైరైన పిమ్మట రెట్టింపు జీతాలు ఇవ్వడం సహేతకం కాదు. ఇక సాధ్యం కాకపోవచ్చు. వేతన ఒప్పందాల్లో పెరిగిపోతున్న పర్సంటేజ్ విధానంతోనే ఈస్థితివచ్చింది. గతంలో ఇతర రంగాల్లో వలెనే ప్రభుత్వ ఉద్యోగులకుకూడా జీతాలు సాదాసీదాగానే ఉండేవి. అప్పుడు సమాజంలో ఉన్నత, వ్యాపార వర్గాలు నాలుగైదు ఎకరాలున్న రైతు కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆసక్తి చూపేవారుకాదు. ఇక బంట్రోతు, పోలీసు వంటి ఉద్యోగాలకు పెద్దపోటీ ఉండేది కాదు. నేడు ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఆ ఉద్యోగాలకు ఎగబడే దుస్థితి వచ్చింది. ఆనాడు కొద్ది జీతాలతో బతుకులు వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపడానికి రిటైరైన పిమ్మటజీతంలో సగంపెన్షన్‌గా ఇచ్చేవారు. స్వాతంత్య్రం సాధించిన పిమ్మట ప్రభుత్వాలు వేతన కమిటీల సిఫార్సులతో ఉద్యోగుల జీతం, కరవు భత్యం వంటివి తరచూ పెంచుతూ స్వామికార్యం, స్వకార్యం అన్నట్లు మంత్రుల, ప్రజాప్రతినిధుల జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు కూడా ఉదారంగా పెంచుకుపోతుంటే ప్రభుత్వంపై జీతాలు, పెన్షన్ల భారం, భారీగా పెరుగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర రంగాల్లో పదవీ విరమణ చేసి ఎటువంటి పెన్షన్ సౌకర్యాలు లేని వారు ఎందరో ఉన్నారు. ఇక అసంఘటిత రంగంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికుల వంటి వారికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్యపు పెన్షనే దిక్కు. ధరలు పెరిగినప్పుడల్లా వారికి కూడా జీవన వ్యయం పెరిగిపోతుంది కదా. ప్రభుత్వంపై భారంఅంటే మంత్రుల, అధికారుల సొంత సొమ్ము కాదు. పన్నుల రూపంలో మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, పన్నుల భారం ప్రజానీకం భరించలేని తారాస్థాయికి చేరాయి. అసలు ఇది ప్రభుత్వం, ఉద్యోగులు మాత్రమే కాదు, ప్రజలసమస్యలు కూడా. ఇటువంటి వాటిపై మన ప్రతిపక్షాలు సమగ్రంగా చర్చించుకోకుండా, సంఘటిత వర్గాల ఆందోళనలకి బేషరతు మద్దతు ఇస్తూ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రి మెడలో వంచామని భావిస్తుంటాయి గానీ సమస్య జటిలమై మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అదనపు భారాలతో వంగేది, కుంగేది, సామాన్య ప్రజానీకమే. నేడు దేశంలో ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరుగుతుంటే ఆర్థిక అసమానతలు, అశాంతి, పాశ్చాత్య విలాస సంస్కృతి పెరిగిపోతుంది. కనుక మొదట ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉంటూ తమ అదనపు ఆర్థికసౌకర్యాలను తగ్గించుకొని క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలపై మళ్లీ పన్నుల వడ్డింపు

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి యేటా ఏప్రిల్ 28న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్‌కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని గల్ఫ్ అమరుల దినోత్సవం (గల్ఫ్ మార్టియర్స్ డే)గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దులలో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లేవారు 95శాతం ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనంవలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. బతుకు తెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు వివిధ కారణాలతో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహికి జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడం లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్‌గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20నవంబర్ 2019లో లోక్‌సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా 15,022, యుఏఈ 9,473, కువైట్ 3,580, ఒమాన్ 3009, ఖతార్ 1,611, బహరేన్ 1,235 మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు



స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెబర్ 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాల్లో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతిచెందారు. సౌదీ అరేబియా 683, యుఎఈ 370, కువైట్ 195, ఒమాన్ 94, ఖతార్ 60, బహరేన్ 44, ఆరు గల్ఫ్‌దేశాలలో 1,446 మంది ప్రమాదాల్లో మృతిచెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్‌లోనే 61శాతం సంభవించాయి. ఇదిలావుండగా గత మూడేళ్లలో నేపాల్ 27, ఫిలిప్పీన్స్ 153, మలేసియా 76, సింగపూర్ 55 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 మంది ప్రమాద పరిహార కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కువైట్ 142, ఒమాన్ 127, సౌదీ అరేబియా 85, ఖతార్ 41, యుఎఈ 24 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విదేశాల్లో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021లో లోక్‌సభకు తెలిపింది. సౌదీ అరేబియా 1,154, యుఎఈ 894, కువైట్ 668, ఒమాన్ 551, బహరేన్ 200, ఖతార్ 109, ఆరు అరబ్ గల్ఫ్‌దేశాలలో 3,576 మంది కొవిడ్‌తో చనిపోయారు. అన్నిదేశాల మొత్తం మరణాలతో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతిచెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాలకాలంలో 125దేశాలలో మృతిచెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్ రికార్డుల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్‌దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1600 మంది తెలంగాణ వలసకార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలలతరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్‌దేశాల ఆస్పత్రుల మార్చురీలలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జిఒ నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో సిఎం ప్రకటించిన విధంగా గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నారై పాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ ప్రవాసీ మిత్ర అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ●

# ప్రజావాక్కు



## అడ్డంకులు సబబు కాదు!

**రాష్ట్రంలో** ప్రతిపక్ష నేత సభలకు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డంకులు సృష్టించడం, రాళ్లు రువ్వడం తగదు. 175 అసెంబ్లీ స్థానాలకు 175 గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నారు. అలాగే 25 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ఒక సర్వే రిపోర్టు వదిలారు. ఇంకా అడ్డంకులు సృష్టిస్తున్నారంటే ప్రజల మద్దతు లేక నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న అరాచకంగా భావించాలి. ఇవే పోకడలు కొనసాగితే మొత్తం సీన్ రివర్స్ అయ్యే ప్రమాదంఉంది. ఐపాక్ బృందం కూడా పరిస్థితి ఆందోళనకరంగాఉందన్న సంకేతాలు ఇవ్వడం అధినేతకు కునుకు లేకుండా చేస్తున్నాయన్న కథనాలు వింటున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓటమిపై సమీక్షించుకుంటామన్న పాలకపక్ష నేతలు రోడ్ల మీద చొక్కాలు విప్పి వీరంగం వేయడం విచిత్రంగా ఉంది. ఇలాంటి వెకిలి చేష్టలతో గ్రాఫ్ రోజు రోజుకీ పడిపోతున్నది. అదే వాస్తవం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## జనాభా భారమా? బహుమానమా?

**ఐక్యరాజ్యసమితి** రిపోర్టు ప్రకారం ఈయేడాది జులై నాటికి భారత్ ప్రపంచ జనాభాలో ప్రథమస్థానం పొందనుంది. ఇంతవరకూ 148కోట్ల జనాభాతో మొదటిస్థానంలో ఉన్న చైనాను పక్కకునెట్టి తానే నెంబర్ వన్‌గా నిలవబోతుంది. గతంలో ఉన్న అంచనాల మేరకు మరికొన్నేళ్లలో సాధించవలసిన రికార్డుని ముందుగానే సాధిస్తుంది. కొన్ని శతాబ్దాలుగాచైనా కొనసాగిస్తున్న స్థానాన్ని మనదేశం ఆక్రమించబోతుంది. అయితే ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొనేలాప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరంఉంది. చైనా అమలు చేసిన విధానాల వలన వాళ్ల జనాభా పెరుగుదల మందగించింది. అధిక జనాబా అందిపుచ్చుకుంటే అద్భుత అవకాశం. జారవిడు చుకుంటే అంతులేని భారం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## దళితబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**తెలంగాణ** రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలోని దళిత విద్యావంతులకు దళితబంధు పథకంలో ఉన్నత విద్యలను అభ్యసించేలా, నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులను, వికలాంగులకు ఈ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి. దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉపాధి అవకాశాలలో వయోపరిమితి దాటుతున్న నిరుద్యోగ దళిత విద్యావంతులను గుర్తించి ఉపాధి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## కనుమరుగవుతున్న జీవజాలం

**అభివృద్ధి** పేరుతో మనిషి చేపడుతున్న వివిధ కార్యకలాపాల వల్ల భూమిపై ప్రతి సంవత్సరం 4.7 మిలియన్ హెక్టార్ల అడవులు కనుమరుగవుతున్నాయి. దీనివల్ల 10లక్షల రకాల జంతు, వృక్ష జాతులు అంతం అంచున నిలబడ్డాయి. 1970-2016 మధ్య 68శాతం క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచర జీవజాతులు క్షీణించాయి. మరోవైపు అటవీ జంతువుల వ్యాపారం పెరిగింది. ఆహారం, వ్యాపారం కోసం అడవి జంతువుల్ని వాడటం వల్ల కొన్ని రకాల వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సోకుతున్నాయి. మొక్కలు పెంచడం, కాలుష్యాన్నితగ్గించడం పర్యావరణాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యం.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## మార్పు రావాలి

**అపార్ట్‌మెంట్‌లో** అన్ని వర్గాలవారు నివసిస్తూఉంటారు. కాబట్టి అపార్ట్‌మెంట్ మనది అనే భావన అందరిలో కలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈర్ష్యా, ద్వేషభావాలు వీడి సందర్భోచితంగా మాట్లాడుకోవాలి. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఏ విషయమైన అందరితోచర్చించి, నిర్ణయం తీసుకుంటే ఏ సమస్య రాదు. నెలనెలా మెయింటెనెన్స్ అమౌంట్ ఎంత వసూలు అయింది. ఎంత ఖర్చుచేసింది వివరంగా నోటీస్ బోర్డులో పొందుపరచడం ఉత్తమ లక్షణం. ప్రతినెల మీటింగ్ పెట్టి ఏమైనా సమస్యలుంటే అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలి. అంతే కాని ఎందుకు మీటింగ్ పెట్టాలి. నోటీస్ బోర్డులో వివరాలు ఎందుకు తెలపాలి. ఖర్చు అయిన వివరాలు అందరికీ ఎందుకు చెప్పాలి అని మూర్ఖంగా ప్రవర్తించకూడదు. అపార్ట్‌మెంట్ ఒకరిదికాదు. అందులో నివసించే వారందరికీ సమాన హక్కు ఉంటుందనే విషయం మర్చిపోకూడదు.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

## బైజూస్‌తో కలిగిన ప్రయోజనం ఏమిటి?

**రాష్ట్రంలోని** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు వెచ్చించి విద్యార్థులకు టాబ్‌లు ఇవ్వడం జరిగింది. బైజూస్ సంస్థ వారి పాఠ్యాంశాలకు ప్రభుత్వం ఎంత చెల్లించిందో తెలియదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆసంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని అర్థాంతరంగా రద్దు చేసుకుంది. విద్యార్థులకు ఇచ్చిన టాబ్‌లు సాంకేతిక సమస్యలతోఎందుకూ పనికిరాకుండాపోయాయి. మరి పెట్టిన ఖర్చు వలన విద్యార్థులకు ఏమైనా ప్రయోజనం కలిగిందా. లేదంటే ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచించారా? రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వివరణ ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 28 ఏప్రిల్, 2023




# నేడు వైవి సుబ్బారెడ్డి రాక



విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం విశాఖపట్నం రానున్న నేపథ్యంలో విశాఖ విమానాశ్రయంకు ఉదయం 9.45 గంటలకు చేరుకుంటారు. అందువల్ల నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు సమాచారం తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీరాపాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న దామా దంపతులు


7లో

ఎన్నికలు ప్రజలవి, వారిదే నిర్ణయమన్న

# లింకన్ మాటలు నిజంగా గొప్పవి

-అందుకే పాలనపై జనం అసంతృప్తి అన్ని రాజకీయ పక్షాలపై ద్వేషంగా మారకూడదు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

దేశంలోని గాని ఏదైనా రాష్ట్రంలో గాని ప్రజా ప్రభుత్వాల పాలనపై అసంతృప్తి పెల్లుబికినప్పుడు జనం రాజకీయాలపైన రాజకీయ పక్షాలపైన విరుచుకుపడుతుంటారు. సరైన పరిపాలన అందించలేని ఆయా పాలకపక్షాలపై ప్రజలు నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామిక హక్కు కాని కొన్ని సందర్భాల్లో జనం మొత్తంగా రాజకీయాలను రాజకీయపార్టీను దుయ్యబడుతూ ప్రజాస్వామ్యానికి పార్టీల వల్లే కీడు జరుగుతున్నట్లు మాట్లాడడం అభిలషణీయం కాదు రాజకీయ పార్టీల ఉనికి ప్రజలాదరణ మద్దతుపై ఆధారపడి ఉంటుంది. ఓటర్లే మిగతా 7లో

# అర్హులైన వారందరికీ జగనన్న గృహాలు

మంత్రి అమర్నాధ్ వెల్లడి



విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

అర్హులైన వారందరికీ జగనన్న కాలనీలలో ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని ఇల్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వ అర్థిక సహకారం అదింస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి మండలం రొంగలవానిపాలెం గ్రామాలలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాధ్ పాల్గొన్నారు. ఈ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని గ్రామస్థులను సత్వరం పరిష్కరిస్తామని గ్రామస్థులకు చెప్పారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందు తున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణంగా పథకాలందనివారు మంత్రి అమర్నాధ్‌ను కలిసి వారి సమస్య చెప్పుకున్నారు. సంబంధిత అధికారులను పిలిచి వీలైనంతవరకు అందరకి పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల రూపకర్త జగన్మోహన్‌రెడ్డి కి ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతోందని దీంతో ప్రతిపక్షాలకు చాప చుట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో జనం ఆనందంగా ఉంటే సహించలేని విపక్షాలు పథకాలు పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మిగతా 7లో

# ప్రజాసమస్యలు పరిష్కార వేదిక సర్వసభ్య సమావేశం


7లో



దివాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

# పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్



విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

దివాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి గుడివాడ అమర్నాధ్. గుండెపోటుతో బుధవారం మరణించిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం పరామర్శించారు. మరిప్రాలెంలోని దివాకర్ నివాసానికి మంత్రి అమర్నాధ్ గురువారం సాయంత్రం వచ్చారు. ముందుగా దివాకర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఆయన మిగతా 7లో

## జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ


7లో

# కోరమండల్ కంపెనీ నిధులతో సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణం

నడుపూరు, దయాళ్ నగర్‌లలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం -పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పెదగంట్యాడ మండలం నడుపూరు దయాళ్‌నగర్‌లలో కోరమండల్ ఇంటర్నేషనల్ వారి సిఎస్ఆర్ నిధులు రూ.93 లక్షలతో పునర్నిర్మాణం చేసిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాలను గురువారం ఉదయం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడుపూరులో సుమారు 20 లక్షల అంచనాతో కోరమండల్ సంస్థ అభివృద్ధి పనులు చేపట్టగా నేటికి 70 లక్షలు వరకు ఖర్చు చేసారని అన్నారు. ఎంతో అందంగా తీర్చిదిద్దారని తెలిపారు. తన కూడా చిన్నతనంలో హాస్టల్లో చదువుకున్నానని ఆనాడు ఇటువంటి సదుపాయాలు లేవని అన్నారు. ఇప్పుడు చదువుకుంటున్నా విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని చదువులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాలికల సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు సహకరించిన ఆకాంక్షించారు. బాలికల సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు సహకరించిన కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ వారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు ప్రభుత్వం కూడా నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలో ఎన్నో మిగతా 7లో



# విశాఖలో కిడ్నీ మాఫియా అరాచకం


7లో



- పేదవాళ్ళే లక్ష్యంగా దందా
- కారు డ్రైవర్‌ను ట్రాప్ చేసి కిడ్నీ దోపిడీ
- రూ. 8 లక్షల 50 వేలు ఇస్తామంటూ కిడ్నీ తీసుకుని మోసం
- నడవలేని స్థితిలో యువకుడు
- రంగంలోకి దిగిన పోలీసులు

## తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ


7లో

## డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయండి

విద్యాలయాల వద్ద పోస్టర్ల ప్రదర్శన


7లో

# ఇంటర్ తప్పినందుకు విద్యార్థిని ఆత్మహత్య


7లో

## అనుమానాస్పద మృతిని హత్యగా నిర్ధారించిన పాడేరు పోలీసులు

పథకం ప్రకారం హత్య చేసిన వ్యక్తి అరెస్టు -హత్య చేసి ఆస్పత్రికి తరలించి అనారోగ్యంగా చిత్రీకరణ : పాడేరు సిఐ సుధాకర్, ఎస్ఐ లక్ష్మణరావు చాకచక్యంతో ఛేదించిన కేసు


6లో

# అనుమానాస్పద మృతిని హత్యగా నిర్ధారించిన పాడేరు పోలీసులు

## - పథకం ప్రకారం హత్య చేసిన వ్యక్తి అరెస్టు

## - హత్య చేసి ఆస్పత్రికి తరలించి అనారోగ్యంగా చిత్రీకరణ

## : పాడేరు సిఐ సుధాకర్, ఎస్ఐ లక్ష్మణరావు చాకచక్యంతో చేధించిన కేసు

పాడేరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్నట్టు నమ్మించి పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి వ్యక్తి మృతి చెందిన కేసును అనుమానస్పదంగా కేసును నమోదు చేసి పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావుతో కలిసి పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ లోతుగా ఈ కేసును ధర్యాప్తు చేయగా పథకం ప్రకారం హత్య చేసి అనారోగ్యంతో మృతి చెందినట్టు నమ్మించడానికి ప్రయత్నించగా పోలీసులు లోతు ధర్యాప్తుతో హత్యగా నిర్ధారణ కావడంతో హత్యకు కారణమైన వ్యక్తిని అరెస్టు చేసిన ఉదంతం ఇది.పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ చివుకుచింత గ్రామానికి చెందిన సమరెడ్డి ప్రీతీ జి.మాడుగుల మండలం నేరేడువలస గ్రామానికి చెందిన లోంజ ఉద్రాక్ష హరి విజయ్ 2014 సంవత్సరంలో ప్రేమించుకొని వివాహం చేసుకున్నారు.ప్రస్తుతం వీరికి ఒక పాప కూడా ఉంది.ఈ పాపతో అనకాపల్లి జిల్లా చోడవరం మారుతీనగర్లో నివాసం ఉంటున్నారు.ఈ మధ్య కాలంలో ప్రీతీ భర్త లోంజ ఉద్రాక్ష హరి విజయ్తో ఫైనాన్స్ వ్యాపారం నిమిత్తం తరుచూ గోడవలు పడుతూ ఉన్నారు. ఈనెల 18వ తేదీ ఉదయం 7.30 నిమిషాల సమయంలో ప్రీతీ తన భర్తను చోడవరం నుంచి చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తన అనారోగ్యంతో ఉన్నాడంటూ జాయిన్ చేసింది. చికిత్సపొందుతూ లోంజ ఉద్రాక్ష హరి విజయ్ జిల్లా ఆస్పత్రిలో మృతి చెందారు. ఈ మృతిని పాడేరు పోలీసులు అనుమాన స్పదంగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తూ కాల్ డేటాను మృతుడు కు వైద్యులు ఇచ్చే ప్రథమ పోస్టు మార్గం ఆధారంగా లొంజ ఉద్రాక్ష హరి విజయ్ను చోడవరం మారుతీరగర్లో వారి ఇంటి వద్దనే ప్రీతీ తండ్రి అయిన సమరెడ్డి శంకరరావు భార్య ప్రీతీ, మరి కొందరు కలిసి హత్య చేసి ఎవరికీ అనుమానం రాకుండా పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి జాయిన్ చేసి సాధారణ మరణంగా సృష్టించినట్టు నిర్ధారణ కావడంతో ఈ కేసును హత్య కేసుగా నమోదు చేసి ముంచంగిపుట్టు మండలం దారుల పంచాయితీ చివుకుచింత గ్రామానికి చెందిన సమరెడ్డి శంకరరావు(50)ను గురువారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ హత్య కేసును అల్లూరి జిల్లా ఎస్పీ రుహిత్ సిన్హా ఆదేశాలు మేరకు తదుపరి ధర్యాప్తు నిమిత్తం చోడవరం పోలీసులకు బదిలీ చేసినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక్క విద్యాసంస్థ ఐనా తెచ్చారా?

## -వైకాపా నాయకుల కోసమే నాడు-నేడు పథకం

## : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



ఉద్యోగాల కోసం అడిగిన విద్యార్థులపై దాడులు చేయించడం తప్పా, మంత్రి గుడివాడ అమర్నాథ్కు విద్యాభివృద్ధి చేతకాదనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.చంద్రబాబు విజన్కు రూ. 8 కోట్ల రూపాయలతో నిర్మించిన రేటాడ పాలిటెక్నిక్ కళాశాల నిదర్శనం అన్నారు. మంత్రిగా గుడివాడ అమర్నాథ్ ఒక్క కళాశాలైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా టిడిపి పాలన సాగిందని అన్నారు. ఈరోజు అనకాపల్లి మండలం, రేబాకలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద సెల్ఫీ చాలెంజ్ విసిరారు. తాను ఎమ్మెల్యేగా బిసి గురుకుల పాఠశాల, తేగాడ మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తీసుకువచ్చాను అని, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏంచేశారో చెప్పాలనిసవాల్ విసిరారు. వైకాపా నాయకులు జేబులు నింపుకోవడం కోసమే జగన్మోహన్రెడ్డి నాడు–నేడు పథకం తీసుకువచ్చారని ఆరోపించారు. ఎవరో నిర్మించిన వాటికి రంగులు వేసుకోడంకాదని, చిత్తశుద్ధి ఉంటే నూతన నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఎంతో విద్యార్థులను ఐటి ఉద్యోగాలు చేస్తున్న వారిని అడగాలని అన్నారు. పానిపురి, హాల్చాల్, మామిడి తాండ్ర షాపులు ప్రారంభించడమే మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశ్రమలు అనుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు.

# హత్యా రాజకీయాలకే ప్రభుత్వం.. అభివృద్ధి శూన్యం

## పొలిట్ బ్యూరో సభ్యులు యనమల - భవిష్యత్ టిడిపిదే యనమల దివ్య



అన్నవరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

తుని నియోజకవర్గం తొండంగి మండలంలో గురువారం చిన్నయ్యపాలెం, సీతారాంపురం గ్రామాలలో టిడిపి రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు అధ్యక్షతన ఇదేమికర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నాయకులు పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జి యనమలదివ్య, రామచంద్రాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జు సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో హత్యలు దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి శూన్యంగా చెప్పారు. రాబోయేది తెలుగుదేశం పార్టీఅని అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని ఆయన అన్నారు. తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జి యనమల దివ్య మాట్లాడుతూ వైసిపిప్రభుత్వంలో అభివృద్ధి లేదన్నారు. అభివృద్ధి జరగాలంటే టిడిపి రావాలన్నారు. జగన్ ప్రభుత్వం దళితులను భయభ్రాంతులను చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాటిశేషగిరి, ఇనుగంటి సత్యనారాయణ, సుర్ల లోవరాజు, వంగలపూడిబుజ్జి, గాది వరహాలబాబు, పేకేటి హరికృష్ణ, తంగెళ్ళశ్రీను, మురాలశెట్టి సత్యనారాయణ, చొక్కా అప్పారావు, వుంగా బాబూరావు, పెంద్యాల వీరవెంకటరమణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువులకు విద్యాదీవెన ఎంతో ఊతం


మాకవరపాలెం ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పేద, మధ్యతరగతి చెందిన విద్యార్థులు సైతం కార్పోరేట్ స్థాయి విద్య అందాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి ప్రదాన ధ్యేయమని తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ గొంతిన హరిబాబు తెలిపారు. ఈమేరకు గురువారం మండలంలోని తామరం గ్రామంలో ముఖ్యమంత్రి జగనన్న విద్యా దీవెన అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి చరిత్రలో నిలిచి పోతారని కొనియా డారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఉన్నతమైన చదువులు చదివే అవకాసం వచ్చిందన్నారు. కుటుంబం అర్ధిక భారంతో తన పిల్లల్ని చదివించలేని స్థితిలో చదువు మధ్యలోనే మాన్పించే స్థితి ఉండేదన్నారు. జగనన్న పాలనలో కళాశాలలో చదివే విద్యార్థులకు విధ్యాదీవెన పేరిట పూర్తి ఫీజు చెల్లించడమే కాకుండా వసతి దీవెన పేరుతో ఏడాదికి రూ,20వేలు చొప్పన అవిధ్యార్థికి రెండు దపాలుగా అందజేయడం జరుగుతుందన్నారు.ప్రతీ కుటుంబానికి పలు విధాలుగా సంక్షేమ పథకాలు అందజేస్తూ వారిని అదుకుంటున్న ముఖ్యమ ంత్రిని మరోమారు ప్రజలు అదరించాలని లక్ష్మి పేర్కొన్నారు. కార్యక్రమంలో తామరం ఉప సర్పంచ్ ప్రసాద్ పిఎసిఎస్ డైరెక్టర్ అయ్యన్న గ్రామ పెద్దలు నారాయణరావు దొరబాబు మాజీ ఉప సర్పంచ్ శ్రీను అధిఖ సంఖ్యలో జగనన్న వసతి దీవెన అబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సారాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## 17 లీటర్లు సారాయి స్వాధీనం



మాకవరపాలెం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అక్రమంగా సారాయి విక్రయిస్తున్న రుత్తల రాజులు(50) అనే వ్యక్తి అదుపులో తీసుకున్నట్లు ఎస్సై పి,రామకృష్ణారావు తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన స్ధానిక విలేకరులకు అందించిన సమాచారం మేరకు మండలంలోని తూటిపాల చెందిన రాజులు అనే వ్యక్తిని అక్రమంగా సారాయి అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఇతను నుంచి 17 లీటర్లు సారాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులో తీసుకున్న రాజులును అరస్టుచేసి రిమాండ్కు పంపించినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు.

# మా నమ్మకం మీరే...

## టీటీడీ చైర్మన్కు వెంకన్న భక్తుల వినతి

నక్కపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం ఉపమాక వెంకన్న భక్తుల కష్టాలకు మోక్షం లభించడం లేదు. ఉపమాక క్షేత్రంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో భక్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. స్వామివారి ఉత్సవాల్లో మాత్రమే భక్తుల సౌకర్యాలపై అంతంతమాత్రంగా దృష్టిసారిస్తున్న టీటీడీ యంత్రాంగం సాధారణ రోజుల్లో ఆలయం గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని పదేళ్లక్రితమే తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకుంది. ఉపమాక క్షేత్రం టీటీడీ ఆధీనంలోకి వెళ్లడంతో ఇక ఆలయం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని భక్తులు ఆశించారు. ఆలయంలో అర్చకులు, సెక్యూరిటీ నియామకంతో పాటు స్వామివారి కళ్యాణవేదిక వంటి కొన్ని నిర్మాణాలు తప్ప ఆశించిన స్థాయిలో ఆలయ అభివృద్ధి లేదన్న ఆందోళన భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. అభివృద్ధి దేవుడెరుగు ఆలయంలో ఆచార సాంప్రదాయాలను టీటీడీ యంత్రాంగం అటకెక్కిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ సాధారణ రోజుల్లో కూడా అధికంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం స్వామివారి మహిమలకు తార్కాణం.

### మురికితో నిండిన పవిత్ర బంధుర సరస్సు....

ఉపమాక క్షేత్రంలో బంధుర సరస్సు ఎంతో పవిత్రమైనది. ఈ సరస్సులో స్నానమాచరించి గరుడాద్రి కొండపై అశ్వారూఢుడైన శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక ప్రతీరోజు స్వామివారికి అభిషేకానికి బంధుర సరస్సు నీటిని అర్చకస్వాములు బిందెలతో కొండపైకి తీసుకువెళ్లే సాంప్రదాయం ఉండేది. ఏళ్లతరబడి బంధురసరస్సును శుభ్రం చేయకపోవడంతో చెరువులో పెద్దయెత్తున చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. సరస్సులో కనీసం కాళ్లు కడుక్కునే సాహసం కూడా భక్తులు చేయలేకపోతున్నారు. స్వామివారికి బంధుర సరస్సులో నీరు తీసుకువెళ్లడానికి అవకాశం లేకపోవడంతో కొండపై ఉన్న కొళాయి నీటినే అభిషేకానికి వినియోగిస్తున్నారు. బంధుర సరస్సు అభివృద్ధికి సంబంధించి చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసిన అధికారులు చెరువును శుభ్రం చేయడంలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. చెరువులో నీరు మురికిమయం కావడంతో ఈ ఏడాది కళ్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు పైపులు, ట్యాంకులతో జల్లు స్నానం ఏర్పాటుచేయడం గమనార్హం. బంధుర సరస్సును వినియోగంలోకి తీసుకువచ్చి స్వామివారికి అభిషేకానికి వినియోగించడమే కాకుండా భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

### దూరప్రాంత భక్తులకు వసతి ఏదీ....

ఉపమాక వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు వస్తుంటారు. ఉపమాక క్షేత్రంలో భక్తులకు వసతి సౌకర్యం లేకపోవడంతో సమీప పట్టణాలైన తుని, పాయకరావుపేట, యలమంచిలిలో బసచేసి స్వామివారిని దర్శించుకోవడానికి వస్తున్నారు. ఇక ఈ క్షేత్రంలో టీటీడీ సిబ్బంది పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గరుడాద్రి పర్వతంలో గత కొన్ని నెలలుగా తేనెటీగ తుట్టలు ఉన్నప్పటికీ అధికారులు వీటిని తొలగించే ప్రయత్నం చేయకపోడంతో 10 రోజుల క్రితం తేనెటీగలు భక్తులపై దాడిచేసి గాయపరిచాయి. ఉపమాక క్షేత్రంలో సమస్యలను పరిష్కరించవలసినదిగా గత కొన్నేళ్లుగా స్థానికులు టీటీడీ యంత్రాంగానికి మొరపెట్టుకుంటున్నప్పటికీ స్పందించడంలేదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి శుక్రవారం నక్కపల్లి విచ్చేస్తున్న టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ఉపమాక క్షేత్రంలో సమస్యలను స్వయంగా పరిశీలించాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సాంకేతికను ఒడిసి పట్టుకోవాలి

## డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ కామత్

గోపాలపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



శరవేగంగా మారుతున్న సాంకేతికతపై ఇంజనీర్లు పూర్తి పట్టు సాధించాలని, తద్వారా పరిశోధన రంగంలో తమకంటూ ముద్ర వేసుకునేందుకు వీలుంటుందని డిడిఆర్అండ్డి కార్యదర్శి, డిఆర్డిఓ ఛైర్మన్ సమీర్ వి.కామత్ అభిప్రాయ పడ్డారు. స్థానిక నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్టిఎల్)లో కండీషన్ మానటరింగ్పై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సును ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా సదస్సులో ఆయన ప్రసంగిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా యంత్రాలు, నిర్మాణాల యొక్క ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థలలో పరిశోధనలు చేసి అత్యాధునిక రూపకల్పనలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కండీషన్ మానటరింగ్ అన్నది విలాసవంతమైన జీవన విధానం కోసం కాదని, ఇది ప్రతి ఒక్కరికి అవసరమని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ ఎంజె.సిద్ధికి ప్రసంగిస్తూ రూపకల్పనల సమయంలోనే తగిన జాగ్రతలు పాటిస్తే వ్యవస్థలలో విస్వసనీయత, భద్రత, లభ్యత, నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరింత అవకాశముంటుందన్నారు. ఎన్ఎస్టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ రక్షణ, పౌర రంగాల వ్యవస్థలలో ఎన్ఎస్టిఎల్ విశేష కృషి చేసి పురోగతిని సాధించిందన్నారు. మానిటరింగ్ రంగంపై అవగాహన వ్యాప్తి చేయడంలో ఎన్ఎస్టిఎల్ గణనీయంగా దోహదపడిందన్నారు. అడ్మిరల్ సూపరింటెంట్ సంజయ్ సాధు, మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.భుజంగరావు,కండీషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పివిఎస్ గణేష్కుమార్, డాక్టర్ టి.వెంకటరత్నం, జిఆర్పి.సింగ్ తదితరులు ప్రసంగించారు.

# మోదీ ప్రభుత్వం కార్పొరేటర్లకు ధారాదత్తం చేస్తుంది




పాయకరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

దేశాన్ని కాపాడు కోవాలంటే ప్రజావ్యతి రేకనిరంకుశ వ్యతిరేక బీజేపీని సాగనంపాలని సిపిఐ, సిపియం నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం పాయకరావుపేట మెయిన్రోడ్ ప్రక్కన పాంగణంలో ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన ప్రచారభేరి సభలో నాయకులంతా మాట్లాడారు. సభాధ్యక్షులుగా బందులసుబ్బలక్ష్మి వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పేటమండలకార్యదర్శి వెలుగులఅర్జురావు కార్యక్రమానికి వీరందరినీ స్వాగతించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరి ఉమ్మడిసంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వరంగపరిశ్రమలను ఒడరేవుల్ని ఆఖరికి మన అందరికీ అన్నంపెట్టే వ్యవసాయాన్ని సైతం మోదీప్రభుత్వం కార్పోరేటర్లకు ధారాదత్తం చేస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు అండగా ఉండాల్సిందిపోయి వారిపై నిత్యావసరసరుకుల ధరలను విపరీతంగా పెంచి వారి జీవనవిధానాన్ని దెబ్బతీస్తున్నట్లు తెలిపారు. విద్యుత్బిల్లులు ముట్టుకుంటేనే షాక్కొడుతున్నాయన్నారు. పెరిగిపోతున్న పెట్రోల్ డీజిల్ ధరలు మనబ్రతుకుల్లో మంటలు రాజేస్తున్నాయని ప్రభుత్వాల వైఖరి పట్ల దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లాకార్యదర్శి బాలేపల్లివెంకటరమణ, సిపిఎం అనకాపల్లి జిల్లాకార్యదర్శి లోకనాథం, సిపిఐ జిల్లాసహాయకార్యదర్శి రామునాయుడు, సిపియం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు జికోటీశ్వరరావు, సిపిఐ సీనియర్నాయకులు రావుజగ్గారావు, సిపియం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజు, సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు గురుబాబు, సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు కెసన్యాశిరావు, సిపియం జిల్లాకమిటీసభ్యులు అల్లురాజు, సిపిఐ సీనియర్ నాయకులు శివప్రకాష్, సిపియం నాయకులు ఎంసత్యనారాయణ, సిపియం నాయకులు రాజేష్, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం, మందులతో క్షయ, లెప్రసీ వ్యాధులు దూరం

మాకవరపాలెం ఏప్రిల్ 27 ప్రభాతవార్త



క్షయ,లెప్రసీ ప్రాణాతకర వ్యాధి కాదని సరియైన క్రమంలో మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే ప్రమాదం కానేకాదని జిల్లా లెప్రసీ అండ్ టి.బి అధికారి డాక్టర్ శారధాబాయ్ అన్నారు. ఈమేరకు గురువారం మాకవరపాలెం బూరుగుపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు పరిదిలోని 40మంది రోగులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ సంధర్భంగా శారధాబాయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నిక్షయ యోజన పథకం ద్వారా ఫార్మాకంపెనీల సహాకారంతో ప్రభుత్వం గుర్తించిన క్షయ,లెప్రసీ రోగులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీవిధ్య డాక్టర్ చర్మిస్మా సిహెచ్ఓ ఎం.రమేష్ ఎంపిహెచ్ఓ జాన్సన్ టి.బి,సూపర్వైజర్ మూలయ్య ఎంఎల్హెచ్పిఎస్ ఆరోగ్యకార్యకర్తలు ఆశా వర్కర్లు హాజరయ్యారు.

# సీతారాంపురంలో ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త




పాయకరావుపేట మండలం సీతారాం పురం గ్రామంలో శ్రీప్రకాష్ అనుభంద సంస్థ స్పేసెస్ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవాశిబిరం కార్యక్రమాలు నేటితో ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం-2 ఆఫీసర్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 21 నుండి సీతారాంపురం గ్రామంలో వ్యాదులపై అవగాహనా ర్యాలీ, స్వచ్ఛాభారత్, దోమల నిర్మూలనపై శానిటేషన్ కార్యక్రమం, కంటివైద్యశిభిరం, అలాగే డెంగ్యూ వ్యాధి, ధూమపానం, మద్యపానం నిర్మూలన, ర్యాలీలు ఉద్యోగంలో లేని యువతపై సర్వే లింగసమానత్వంపై ర్యాలీ తదితర అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్కూలు హెచ్ఎం రాఘవులు మాట్లాడుతూ విద్యార్దులు భవిష్యత్లో మరిన్ని సేవాకార్యక్రమాల్లో పాల్గొని దేశానికి సేవచేయాలని పిలుపుఇచ్చారు. యువత చెడు మార్గాల్లో ప్రయాణించకుండా వివేకానందుని భోదనలను అనుసరించి మంచిమార్గాల్లో నడుచుకుని ఆదర్శప్రాయులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్దులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ప్రెసిడెంట్ మరిడయ్య, గ్రామపెద్దలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోనికి తీసుకెళ్ళేందుకే ప్రచార విభాగాలు

## జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా



పాయకరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వైఎస్సార్పార్టీ ప్రచార విభాగాలను ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రచార విభాగ అధ్యక్షులు ఆర్ధనంజయ్రెడ్డికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశించడంతో అనకాపల్లి జిల్లా 7 నియోజక వర్గాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సూచనలు సలహాలతో త్వరలో పార్టీప్రచారవిభాగాల ఏర్పాటు జరగనున్నట్లు జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా తెలిపారు. పాయకరావుపేట పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఈ సంధర్భంగా స్థానిక విలేఖరులతో సాయిబాబా మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో గల 7 నియోజకవర్గాల్లో కూడా జిల్లాఅధ్యక్షులను, మండలస్థాయిలో మండల అధ్యక్షులను నగరపంచాయితీల్లో పట్టణ అధ్యక్షులను నియమించాలని పైస్థాయినుంచి తమకు ఆదేశాలు రావడం జరిగిందన్నారు. జిల్లాఅధ్యక్షులు ధర్మశ్రీ ఆదేశాలమేరకు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పార్టీకి కష్టపడేప్రతిఒక్కరినీ గుర్తించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతినియోజకవర్గంలో పార్టీకి నమ్మకంగా పనిచేసే వ్యక్తులను ముఖ్యంగా యువతను కూడా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మహిళలకు కూడా వీటిలో ప్రాధాన్యత కల్పించడం ఉంటుందన్నారు. మండలంలో కూడా నియోజకవర్గస్థాయిలో ఒకఅధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు నలుగురు ప్రధానకార్యదర్శులుగా 10 మందిని కార్యదర్శులను నియమించాలని పార్టీ ఆదేశాలుగా అన్నారు. ఎమ్మెల్యేలు సూచించిన వ్యక్తుల్ని పార్టీకి కష్టపడేవారి జాబితాను వైఎస్సార్ కాంగ్రెస్ తాడేపల్లికి పంపించేందుకు కసరత్తు చేపట్టినట్లు చెప్పారు. గతనాలుగేళ్ళుకాలం నాటినుండి పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను విసృతంగా ప్రజల్లోనికి తీసుకువెళ్ళేందుకు ప్రచారకమిటీల పాత్ర ఎంతో కీలకంగా చెప్పారు. ప్రతినియోజక వర్గాల్లో ప్రజల వద్దకు ఎమ్మెల్యేలు ధైర్యంగా వెళ్లగలుగుతున్నారంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మికంగా ప్రవేశపెడుతున్న పథకాలేనని జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా తెలియజేశారు.

# ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణతా ఫలితాలు సాధించిన పేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

పాయకరావుపేట, ఏప్రిల్, 27 ప్రభాతవార్త



పాయకరావుపేట ఎస్ఆర్జిజె కాలేజీలో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణతా ఫలితాలు విద్యార్ధి విద్యార్ధినులు సాధించి టాపర్గా నిలిచినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్కుమార్ తెలియజేశారు. గురువారం ఈ సంధర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్కుమార్ తెలియచేస్తూ ఇంటర్మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో ఎంపిసిలో వెలగా దుర్గమణిచంద్రశ్రీనుకు 320 మార్కులు, బైపిసిలో చేపలశాంతికి 307, సిఇసిలో పిక్కిఆనంద్కు 343, హెచ్ఇసిలో మేరుగు ప్రకాష్కు 279, ఓఎస్లో శానపల్లిహైమాకు 434 వచ్చినట్లు తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షాఫలితాలలో ఎంపిసిలో పడాల దీపికకు 889 మార్కులు, బైపిసిలో కోనసాయివాణికి 828, సిఇసిలో షేక్బషీరమ్మకు 822, హెచ్ఇసిలో కెరాజేష్కు 647, ఇటిలో జిరాజుకు 702, ఓఎస్లో కెసువర్ణకు 863 మార్కులు జూనియర్కాలేజీ విద్యార్థి విద్యార్థినులు సాధించినట్లు తెలిపారు. మెరుగైన ఉత్తీర్ణతాఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్దులను ప్రశంసిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్కుమార్ తెలియచేసారు.

# ఎంఎస్పేట రోడ్డు శంకుస్థాపన వాయిదా

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం ఎంఎస్పేటలో రూ1కోటి వ్యయంతో నిర్మాణం తలపెట్టిన సిసిరోడ్డు శంకుస్థాపన పనులు వాయిదా పడినట్లు జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా గురువారం తెలియచేసారు. 28వ తేదీ శుక్రవారం జరగాల్సిన శంకుస్థాపన కార్యక్రమం వైవిసుబ్బారెడ్డి నక్కపల్లి, ఎస్రాయవరం మండలాల్లో పర్యటన కారణంగా వాయిదా పడినట్లు సాయిబాబా తెలియజేశారు.

# చెల్లని జగనన్న ఇళ్ళపట్టాలు - రోడ్డెక్కిన రైతులు

## - స్థలంలోనికి అడుగుపెడితే పురుగుల మందుతాగి చస్తాం

## లబ్ధిదారులకు రైతన్నలు హెచ్చరికలు - రైతన్నలకు నష్టపరిహారం చెల్లించకుండానే

## కళ్ళు మూసుకుని పట్టాలు ఇచ్చిన రెవెన్యూ- అయోమయంలో లబ్ధిదారులు

పాయకరావుపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



కన్ను మిన్ను కానకుండా రెవెన్యూ అధికారులు వ్యవహరించిన మూర్ఖత్వవైఖరికి నేడు జగన్ ఇళ్ళపట్టాల లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. పట్టాలు చేతికి వచ్చాయన్న ఆనందమే తప్ప ఆ పట్టాలు ఇచ్చిన స్థలాల్లో అడుగుపెట్టే అర్హత లబ్ధిదారులకు లేకుండా పోయింది. రెవెన్యూ అధికారులు నష్టపరిహారం చెల్లించని తమభూముల్లోనికి జగనన్న ఇళ్ళపట్టాలు లబ్ధిదారులు అడుగుపెడితే పురుగులమందు తాగిచస్తామని రైతుల హెచ్చరికలు జారీచేయడంతో పిఎల్పురం గ్రామంలో జగనన్న కోలనీలో కొంతమంది లబ్ధిదారులు పరిస్థితి అయోమయంగా మారింది. దీనికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట మండలం పిఎల్పురం గ్రామంలో సుమారు 35 ఎకరాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా సుమారు 1500 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చారు. పాయకరావుపేట చరిత్రలో గతంలో ఇంత మొత్తం ఇళ్ళపట్టాలు ఇచ్చిన సంధర్భాలు లేవు. దీంతో పేదల కళ్ళల్లో ఆనందభాష్పాలు నిండుకున్నాయి. ఇందులో సుమారు 7 ఎకరాల స్థలంలో ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా తమ ఇష్టం వచ్చినట్లు లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేసింది. దీంతో రైతులు కోర్టును ఆశ్రయించారు. కోర్టురైతులకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో పట్టాదారులు ఎవరూ ఆస్థలంలోనికి వెళ్ళడానికి అవకాశం లేకుండా పోయింది. స్థలం కోర్టువివాదంలో ఉన్న నేఫద్యంలో పట్టాదారులకు ప్రభుత్వం ఇళ్ళుకూడా మంజూరుచేయలేదు. ఈస్థలంలో ఇళ్ళుకట్టుకుందామన్న లబ్ధిదారుల ఆశలు నెరవేరలేదు. ఈ కాలనీలో వివాదంలో ఉన్న స్థలాలు మినహాయించి మిగిలిన సుమారు 1150 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్ళుమంజూరుచేసింది. ఇందులో కేవలం 600 మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ళుమొదలుపెట్టారు. ఈ లబ్ధిదారులు కూడా డబ్బులు పూర్తిస్థాయిలో లేక ఇళ్ల నిర్మించలేక నానాఅవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఒక ప్రక్క తక్షణమే ఇళ్ళు నిర్మించాలని లబ్ధిదారులపై ఒత్తిడితీసుకువస్తున్నప్పటికీ లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోలేక చేతులెత్తేస్తున్నారు. ఇదిలా ఉండగా రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాల వల్ల తమకు ఇళ్ళపట్టాలు ఇచ్చిన ఇంటిస్థలంలోకి వెళ్ళే హక్కు కోల్పోయామని మాకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోకి వెళితే రైతులు పురుగుల మందు తాగి చస్తామని హెచ్చరిస్తున్నారని లబ్ధిదారులు ఇటీవల హౌసింగ్ అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా మరోప్రక్క ఈ స్థలం కోర్టువివాదంలో ఉండటంతో హౌసింగ్ అధికారులు ఇళ్ళుకూడా మంజూరుచేయలేదు. మరి ప్రభుత్వం ఎమ్మెల్యే, రెవెన్యూఅధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా లబ్ధిదారులకు ఇచ్చిన జగనన్న ఇళ్ళపట్టాలపై ఏవిధంగా స్పందిస్థారో వేచిచూడాలి. రెవెన్యూ నిర్లక్ష్యం ఈ పట్టాల పంపిణీలో పూర్తిగా కనిపిస్థు ందని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీరాసాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న దామా దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

86వ వార్డు రాజీవ్ నగర్లో శ్రీ రాసాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు, భార్య దమయంతి శ్రీ అమ్మవారిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించి, అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, చేగొండి శ్రీనివాసరావు, పత్తిపాటి శ్రీను, శ్రీనివాస్‌పట్నాయక్ ప్రసాద్, మూర్తి, ఆర్కె రాజు, రాము నాయుడు, మోహన్, పండు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రజలవి, వారిదే నిర్ణయమన్న లింకన్ మాటలు నిజంగా గొప్పవి

5వ పేజీ తరువాయి

నాయకులను లేదా ప్రజా ప్రతినిధులను (చట్టసభల సభ్యులను) ఎన్నుకుంటారు ఎన్నికల ప్రక్రియ ప్రజలకు తమకు నచ్చిన పార్టీలను నేతలను గద్దెనెక్కించడానికి చక్కటి అవకాశం ఇస్తోంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఓటర్లకు ఎనలేని అధికారాలను అందిస్తున్నాయి. ... ఎన్నికల ప్రక్రియ ద్వారా నడిచే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు రాజకీయాలకుల కీలక ప్రాధాన్యం ఉంది ... అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ (1809-1885) దాదాపు రెండు శతాబ్దాల క్రితమే ఎన్నికలకు ఉన్న ప్రాధాన్యాన్ని మాట్లాడుతూ ఎన్నికలు ప్రతిబింబిస్తాయి. ... అంటే ఓటర్లు వారి నిర్ణయాలకు వారే బాధ్యులనే విషయాన్ని లింకన్ ఇంత చమత్కారంగా వర్ణించారు.

## అర్హులైన వారందరికీ జగనన్న గృహాలు

5వ పేజీ తరువాయి

అన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరిచేందుకు తాను కృషి చేస్తున్నానని తద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని అమర్నాథ్ తెలియజేశారు. ... అనకాపల్లిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఆలోచించడం ? అని ఆయన ప్రశ్నించారు.

## దివాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

5వ పేజీ తరువాయి

ఓదార్చుతూ దివాకర్ ఆకస్మిక మరణం తనను ఎంతగానో వేదనకు గురిచేసిందని,ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. దివాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అమర్నాథ్ భరోసా ఇచ్చారు.

## జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయండి

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీలు వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం రాజాబాబు ... అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆనందపురం మండలం గిడిజాలలో నిర్మిస్తున్న ఫేజ్-2 ఫేజ్-3 జగనన్న కాలనీలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ... ఫేజ్-2లో నిర్మిస్తున్న మొత్తం 855 ఇండ్లలో 538 వివిధ దశలో ఉన్నాయని 317 ఇండ్లకు గ్రౌండ్ లెవెల్ పనులు మొదలు పెట్టాలన్నారు. ఫేజ్-3 లో 1390 ఇండ్లకు గాను 1325 ఇండ్లు ఇప్పటికే మొదలుపెట్టి వివిధ దశలో ఉన్నాయని, 65 ఇండ్లకు నిర్మాణం మొదలు పెట్టలేదని ... ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పిడి (యుసిడి) పాపు నాయుడు, వీఎంఆర్డీఏ ప్రధాన ఇంజనీరు ... పాల్గొన్నారు.

## కోరమండల్ కంపెనీ నిధులతో సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణం

5వ పేజీ తరువాయి

పాఠశాలలు, ఆసుపత్రులు వసతి గృహాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో రెండు వసతి గృహాలు కోరమండల్ వారి సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అలాగే దివీస్ లాబొరేటరీస్ వారి సహకారంతో మరొక రెండు హాస్టల్స్ అభివృద్ధి చేయాలని ... కోరారు. అనంతరం దయాల్‌నగర్‌లో 23 లక్షలతో అభివృద్ధి చేసిన బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. ... జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ మిల్లర్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, విద్యార్థులు, స్థానిక నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఆశతో ప్రజల ఆరోగ్యాన్ని గుల్లచేస్తున్నారని వీరు ఆరోపిస్తున్నారు. ... ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ ఆహారపదార్థాలను గుర్తించలేక తిని అనుదినం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. ... ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ ఆహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ ఆహారం

నాన్‌వెజ్ వంటకాలు ఆకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు అధికారులు అంటున్నారు. ... వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు.

## జేసీఎల్ మీటింగ్ మే2కు వాయిదా

భీమునిపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



జెసిఎల్ మీటింగ్ మే2కు వాయిదా పడినట్లు సి.జె.ఎం. ఐక్య కార్య సమితి తెలిపింది. చిట్టివలస జ్యూట్ కార్మికుల సమస్యలపై జేసిఎల్ సమక్షంలో చిట్టివలస జ్యూట్ మిల్ యాజమాన్యం కెకె బజోరియ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. జేసీఎల్ ఎం.రామారావు బజోరియతో మాట్లాడుతూ జ్యూట్ కార్మికులకు ఇంత వరకు ఎంతమంది కార్మికులకు నష్టపరిహారం చెల్లించారు, ఇంకా ఎంతమందికి చెల్లించాలి, ఆ లిస్టు కావాలని అడిగారు, అప్రెంటీసులకు ఇంతవరకు ఎంతమందికి చెల్లించారు, ఇంకా ఎంతమందికి చెల్లించాలి, పిఎఫ్‌లు ఎంతమంది కార్మికులకి ఇంతవరకు చెల్లించారు, ఇంకా ఎంతమంది కార్మికులకు చెల్లించాలి, వాటి తాలూకా లిస్టు కూడా తక్షణమే ఇవ్వాలి, ఫైనల్ సెటిల్‌మెంట్‌లో కార్మికుల బ్యాంకు బుక్‌లో డిఫరెన్స్‌లు ఉన్నవాటికి, లిస్టు ఇవ్వాలిలని జేసీఎల్ కె కెని అడిగితే 2 రోజుల్లో లిస్టులు ఇస్తామని అంగీకరించారు. కేకే బజోరియ ఆరోగ్యం బాగాలేక రాలేదని చెప్పారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల విషయం కార్మికుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారం చేయకపోతే, సో కాదు నోటీస్ పంపించడం జరుగుతుందని కెకె బజోరియకి జేసీఎల్ గట్టిగా చెప్పారు. జేసిఎల్ సమక్షంలో హాజరైన కార్మిక సంఘాల నాయకులు, సీజెఎమ్ కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.ఆది నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు ఎస్.ఈశ్వర్ రావు, సి.హెచ్.ఆదిరెడ్డి, టి.కూర్మారావు, సి.హెచ్. త్రినాథరెడ్డి, బి.రామారావు, ఏఐటీయూసీ నాయకులు అల్లుబాబు రావు, టిఎన్‌టియుసి నాయకులు ఎన్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి కస్తూరిభా పాఠశాలకు ఇంటర్లో సత్ఫలితాలు

### హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ గంగా కుమారి




భీమునిపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ ఫలితాల్లో భీమిలి కస్తూరిభా బాలికా విద్యాలయంకి ద్వితీయ సంవత్సరంలో 78శాతం, ప్రథమ సంవత్సరంలో 61 శాతం ఉత్తీర్ణత వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. భీమిలి పాఠశాలలో బైపీసీ గ్రూప్ ఒకటే ఉందని అన్నారు. 32 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కాగా 25 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 1000 మార్కులకు గాను 900 మార్కులు దాటిని వారు 5గురు విద్యార్థినిలు, 850 మార్కులు దాటిన వారు 4గురు విద్యార్థినులు ఉన్నారని ఆమె చెప్పారు. అందులో పి.లహరి అనే విద్యార్థినికి 960 మార్కులు వచ్చి పాఠశాల టాపర్‌గా నిలిచారని, మండలంలో ఉత్తీర్ణత టాపర్ జాబితాలో లహరికి స్థానం లభించడం పట్ల ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో ఎన్.సాయి కావ్య అనే విద్యార్థినికి 407 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిందని చెప్పారు. వీరంతా పేద కుటుంబాల నుండి వచ్చిన సరస్వతి ఆణిముత్యాలని, కస్తూరిబా పాఠశాలలో ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. చదువులోనే కాకుండా స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో కూడా పిల్లలకు ఉన్నతమైన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ తల్లిదండ్రులు తన పిల్లల ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్ కోసం కస్తూరిబా పాఠశాలలో చేర్పించే విధంగా ఆలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ గంగా కుమారి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కార వేదిక సర్వ సభ్య సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్.పి.పి. వాసురాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సుమాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పంచా యితీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయితీ లలో ఉత్తమ సేవలు అందించినందుకు 9 విభాగాలకు గాను సర్పంచ్‌లకు సన్మానించి సర్టిఫికెట్‌లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భీమిలి మం డలంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రతీ పంచాయితీలో ఇప్పటి వరుకూ జరిగిన అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులపై ఆరా తీయడంతో పాటు పంచాయితీ సర్పంచ్‌లను ఎంపిటిసిలను ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోని మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ పంచాయితీగా రాష్ట్రంలో రెండో స్థానం విశాఖ జిల్లాలో మొదటి స్థానం మన భీమిలి నియోజకవర్గంలో భీమిలి మండలంకి చెందిన టి.నగరప్పాలెం నిలవడం చాలా సంతోషంగా ఉందని హౌసింగ్ విషయంలో (జగనన్న కోలనీ) నిర్మాణం విషయంలో ప్రథమ స్థానంలో నిలవడం చాలా హర్షించదగ్గ విషయం అని నేను నియోజకవర్గంకి యంయల్ఏ అయినా వాలంటీర్‌గా నిరంతరం ప్రజలు మధ్య తిరుగుతూ వారి సాదర బాధలు తెలుసుకొని పరిష్కారం చేయడం నా లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని దానికి ప్రతీకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని నా దృష్టిలోకి ఏ సమస్య తీసుకువచ్చినా పరిష్కారం చేయడంలో ఏనాడు అలసత్వం చూపలేదని ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని పార్టీలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా అందరికి సమ పాలన అందిస్తున్నారని అర్హత ఉన్న వారందరూ ఈ 90 రోజుల్లో జగనన్న కాలనీకి అప్లై చేసుకుంటే ప్రతీ ఒక్కరికీ ఇవ్వాలని సిఎం ఆదేశాలు కనుక మీ పంచాయితీ లలో వార్డులలో హౌసింగ్ కోసం నమోదు చేసుకునేలా నాయకులు తెలపాలని నియోజకవర్గం అభివృద్ధి కోసం సమస్యలు పరిష్కారం విషయమై జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రితో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని పేదవాడికి కావల్సింది రెండో విద్యా వైద్యం ఆ రెండు ఫ్యామిలీ ఫిజిషియన్ (ఇంటింటికి వైద్యం) నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్ లా చేయడంతో పాటు విద్యా దీవెన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం లాంటివి పెట్టి పేదవాడికి విద్యను అందేలా చేసారని ప్రజలు మేలు కోరే ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ అధికారులు ఎంపీడీఓ వెంకటరమణ, తహశీల్దార్ వేణుగోపాల్, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఎ.ఎం.సి.చైర్మన్ ఎల్లమంచి సూర్యనారాయణ, దాట్ల పెద్దబాబు, సర్పంచ్‌లు పొట్నూరి ఛాయగౌతమ్, గాడు వెంకటనారా యణ, చెల్లూరి పైడప్పడు, కాదా సూర్యనారాయణ, ఎంపిటిసి కోరాడ రమణ, సిరిగిడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణదేవిపేట కళాశాలలో.. ఇంటర్ పరీక్షల్లో అమ్మాయిలే టాపర్లు

గొలుగొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కృష్ణదేవిపేట కళాశాలలో అమ్మాయిలు టాపర్లుగా నిలిచారు. ఎంపీసీలో పైన హిమబిందు 931 మార్కులతో కాలేజ్ టాపర్ గా గెలిచింది. అలాగే బైపీసీలో చింతకాయల జాహ్నవి 927, విజయ శ్రీ 917 మార్కులు సాధించి కళాశాలకు టాపర్లు నిలిచారని ప్రిన్సిపాల్ గంగరాజు తెలియజేశారు. గురుకుల కళాశాలలో అల్లు గిరిబాబు 887 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. గురుకుల కళాశాలలో 66 మంది పరీక్షల్లో పాల్గొనగా 44 మంది పాస్ అయ్యారని, 22 మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయండి

### -విద్యాలయాల వద్ద పోస్టర్‌ల ప్రదర్శన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నగర పోలీసు కమిషనర్ డా.సి.శ్రీం. త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు పోలీసులు స్కూల్స్, కాలేజ్‌లు, ఎడ్యూక్యూషన్ ఇనిస్టిట్యూషన్స్ వద్ద పోస్టర్‌లు ప్రదర్శించి అవగాహన కల్పించారు. యువత మేలుకొని డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్ తప్పినందుకు విద్యార్థిని ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పరీక్ష ఫలితాలు నూరేళ్ల జీవితాలను బలితీసుకుంటున్నాయి. తాజాగా ఇంటర్మీడియట్ పరీక్ష తప్పిన ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. విశాఖ నగరంలోని 62 వార్డు, త్రినాధపురానికి చెందిన ఆత్మకూరు అఖిలశ్రీ గాజువాకలోని గాయత్రీ కళాశాలలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల విడుదల అయిన ఇంటర్ ఫలితాలలో ఆమె ఫెయిల్ అయ్యింది. దీంతో మనస్తాపానికి గురైంది. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఫ్యాన్ హుక్‌కి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకొన్న మల్కాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం కెజిహెచ్‌కు తరలించారు. సిఐ లూథర్‌బాబు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాడి రైతులందరూ ఉచిత గర్భధారణ ఇంజక్షన్లు సద్వినియోగపర్చుకోండి

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పాడి రైతులందరూ ప్రభుత్వం కల్పించిన ఉచిత గర్భ దారణ ఎదఇంజక్షన్ల పథకాన్ని వినియోగించుకోవలసినదిగా మాడుగుల ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల గ్రామంలోని మరిడిమాంబ గుడి వద్ద పాడి రైతులతో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. మాడుగుల ఏరియా పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు, 1962 అంబులెన్స్ పశు వైద్యాధికారి డా.శైలేంద్ర, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి పంటలకు స్వస్తి.. సాంప్రదాయ పంటలకు విముక్తి

### చట్ట వ్యతిరేక పంటలకు ధీటుగా సాంప్రదాయ పంటలను అందిస్తాం : జీకేవీధి సిఐ అశోక్ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలో గంజాయి పంటలకు ధీటుగా సాంప్రదాయల పంటల విత్తనాలు అందిస్తామని సిఐ అశోక్ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలో వ్యవసాయ శాఖ అధికారులతో, మహిళా పోలీసులతో పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మారుమూల గ్రామాలలో గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలుగా వ్యవసాయ అధికారుల చొరవతో రైతులకు లబ్ధి చేకూరే పంటలను, రైతులకు అవసరమైన మొక్కలను పంపిణీ చేయుటకు రైతుల వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండలంలో మారుమూల గ్రామాలలో గంజాయి ప్రత్యామ్నాయ పంటలుగా విత్తనాలు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి పంట రవాణా వంటి పనులకు పాల్పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సలహాలు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ, గిరిజన ప్రజానీకానికి తొడ్పాటుగా ఉండడానికి పోలీసు శాఖ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని సిఐ అశోక్ కుమార్ తెలిపారు. అన్ని శాఖల వారిని సహకరించి సాంప్రదాయ పంటలకు విలువలను పెంచాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఈవోపీఆర్డీ పాపారావు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో కిడ్నీ మాఫియా అరాచకం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఆర్థిక అవసరాలు.. మనిషి చేత ఎలాంటి పని అయినా చేయిస్తాయి. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు దుర్మార్గులు పేదల జీవితాలతో ఆడుకుంటున్నారు.. తాజాగా విశాఖ నగరంలో కిడ్నీ మాఫియా అరాచకం బయటపడింది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవాళ్లను టార్గెట్ చేసి, డబ్బు ఆశచూపి అమాయకుల కిడ్నీ తీసుకుని మోసం చేసిన గ్యాంగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదుతో ఈ గ్యాంగ్ అరాచకాలు బయటపడ్డాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కిడ్నీ రాకెట్ మూలాల్ని ఛేదించే పనిలో ఉన్నారు.

### డబ్బు ఆశ చూపి కిడ్నీ ఎలా కాజేశారంటే..

విశాఖ నగరంలోని పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి వాంబే కాలనీలో నివాసం ఉంటున్న వినయ్ కుమార్ కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ మేరకు క్యాబ్ డ్రైవర్ వినయ్ కుమార్‌తో స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఉద్యోగి కామరాజుతో కొంత కాలంగా పరిచయం ఏర్పరుచుకున్నారు. వినయ్ తన ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని తనబాధను చెప్పుకున్నాడు. ఇదే అదునుగా భావించిన కామరాజు.. కిడ్నీ అమ్మితే రూ.ఎనిమిదిన్నర లక్షలు వస్తాయని వినయ్‌కి చెప్పి నమ్మేలా చేశాడు. ఈ విషయం వినయ్ తల్లిదండ్రులకు తెలియడంతో అతడిన మందలించి.. ఇక్కడ ఉండొద్దని హైదరాబాద్ పంపించారు. తర్వాత కూడా కామరాజు తనకు ఫోన్ చేసి బెదిరించినట్లు బాధితుడు వినయ్ తెలిపారు. కిడ్నీ ఇస్తానని మోసం చేశావని.. తల్లిదండ్రులను రోడ్డుకు ఈడుస్తానని బెదిరించాడని.. కామరాజు ఒత్తిడితో హైదరాబాద్ నుంచి వచ్చినట్లు వినయ్ చెప్పాడు. ఆ వెంటనే తనను రైల్వే న్యూ కాలనీ దగ్గర నుంచి పెందుర్తికి తీసుకువెళ్లాడని వినయ్ వివరించాడు. పెందుర్తి దగ్గర ఉన్న తిరుమల ఆస్పత్రిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి.. కిడ్నీ తీసేసినట్లు చెప్పాడు. తాను ఇంటికి వచ్చాక రూ.ఐదు లక్షలు ఇచ్చారని వీడియో తీయించి.. తన తండ్రికి మాత్రం రూ.2లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. కామరాజు మిగిలిన డబ్బులు తీసుకెళ్లాడని.. రూ.8లక్షలు ఇస్తామని.. రూ.2 లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చినట్లు వినయ్ తెలిపాడు. తాను ఇప్పుడు నడవలేకపోతున్నట్లు బాధితుడు వినయ్ చెప్పాడు. కిడ్నీ ఇస్తే ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చని భావించానని.. కానీ నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు వినయ్కుమార్ పీఎంపాలెం స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పీఎం పాలెం పోలీసులు.. ఈ కేసును పెందుర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.

### కిడ్నీ రాకెట్ మూలాల్ని ఛేదించడానికి రంగంలోకి దిగిన పోలీసులు...

కిడ్నీ రాకెట్ మూలాల్ని ఛేదించడానికి పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. డీసీపీ విద్యాసాగర్ నాయుడు పెందుర్తిలోని తిరుమల ప్రైవేట్ ఆస్పత్రికి చేరుకున్నారు. దీంతో తిరుమల ఆస్పత్రి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. ఆశాస్త్రీయంగా కిడ్నీ తొలగించడంతో బాధితుడు వినయ్‌కుమార్ మంచం పట్టినట్లు విచారణలో వెల్లడైంది. 8.5 లక్షలకు బ్రోకర్లు కామరాజు, శ్రీను డీల్ కుదుర్చుకుని, పెందుర్తి తిరుమల ఆసుపత్రిలో అపరేషన్ చేయించారు. కిడ్నీ మార్పిడి యూనిట్ లేకుండా సర్జరీ చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అర్థోపెడిక్ సర్జన్ పరమేశ్వరరావుకు కిడ్నీ ఆపరేషన్ చేసే అర్హత కోణంలో విచారణ చేపట్టారు. బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. పేదరికం అడ్డు పెట్టుకుని కేటుగాళ్లు అవయవ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. పెందుర్తి తిరుమల ఆసుపత్రి కేంద్రంగా దందా జరుగుతోందని.. ఆసుపత్రి మూసివేసి తిరుమల ఆసుపత్రి యాజమాన్యం పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మధ్యవర్తులు శ్రీను, కామరాజు, ఎలినా, కోసం పోలీసులు గాలిస్తున్నారు.

### కిడ్నీ రాకెట్‌లో డాక్టర్ పరమేశ్వరరావుదే కీలక పాత్ర ..!

పెందుర్తి ప్రాంతంలోని తిరుమల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ పరమేశ్వరరావు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. వినయ్‌ను తన ఆస్పత్రికి రప్పించి వేరే వైద్యుల సహాయంతో కిడ్నీ తొలగించారా, లేదా ఇతర ప్రాంతానికి తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించారా అన్నది తేలాల్సి ఉంది. వాస్తవానికి ఆయన ఎముకుల వైద్యులు. గతంలో నిమ్స్‌లో చేశారని, ప్రస్తుతం తగరపువలసలోని ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో పని చేస్తున్నారని గుర్తించారు. ఆయన భార్య కూడా హోమియో వైద్యురాలని తెలిసింది. ఎస్ కోటకు చెందిన ఆయన తిరుమల ఆస్పత్రి నిర్వహిస్తుండగా, బంధువులంతా రియల్ ఎస్టేట్‌లో స్థిర పడ్డారు. ఒక ఆర్థో వైద్యుడయి ఉండి కిడ్నీని ఎలా తొలగిస్తారని కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. చెబుతున్నారు. కిడ్నీ వ్యవహారంలో ఆయన పాత్ర వెలుగు చూడడంతో ఆస్పత్రికి ఏ మేర వసతులున్నాయి అన్న కోణంలో కూడా పోలీసులు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది.

## తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలోని నర్సీపట్నం మండలం, నర్సీపట్నం టౌన్, గొలుగొండ మండలం నాతవరం మండలం ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో గురువారం నిర్వహించారు. మాజీమంత్రి అయ్యన్న బూత్ స్థాయిలో సోషల్ మీడియా సభ్యులు, బూత్ కన్వీనర్లు ఏ విధంగా పనిచేయాలన్నదే అన్నది వివరించారు. అలాగే 2024లో తెలుగుదేశం. పార్టీ గెలుపే ధ్యేయంగా అందరూ కష్టపడి పని చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలు చేస్తున్న మోసాన్ని మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదిక మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. వైసిపి అరాచ కాలను అక్రమాలను దౌర్జన్యాలను ప్రజలకు సోషల్ మీడియా వేదికగా తెలియజేయాలని అన్నారు. బూత్ స్థాయిలో పని చేసే బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరు వారికి అప్పగించిన 50 కుటుంబాలక అవసర మైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసి వారందరినీ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా చూడ వలసిన బాధ్యత బూతు కన్వీనర్లపై ఉందని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని 4 మండలాలు మున్సిపాలిటీకి సంబంధించి సోషల్ మీడియా సభ్యులు తెలుగుదేశం నాయకులు బూతు కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో కనీస వేతనం 500 చెల్లించాలి

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో కనీస వేతనం రూ.500 చెల్లించాలని కోరుతూ... గ్రామీణ కార్మిక ప్రజలకు సంబంధించిన పది డిమాండ్లపై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా గురువారం మాడుగుల మండల అభివృద్ధి కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, అఖిలభారత ఆదివాసి సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ ధర్నాలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ వివిధ రకాలైన మార్పులను ప్రవేశపెడుతూ నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం అమలు కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరం కాగా బడ్జెట్లో కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని గ్రామీణ కార్మికులకు 15 రోజులకు మించి పని కల్పించడానికి ఈ కేటాయింపు సరిపోదని ఆయన అన్నారు. గ్రామీణ కార్మికులకు చేసిన పనికి వేతనం చెల్లిస్తున్న సమయంలో ఒక పని దినములో రెండుసార్లు జియో టాకింగ్‌తో ఫోటోలు తీయాలనే ఆంక్షలు అర్థం లేదని ఆయన అన్నారు. నెట్ కనెక్టివిటీ లేనిచోట ఈ ఫోటోలను అప్లోడ్ చేయడంలోనూ, ఆన్లైన్లో మస్టర్ నమోదు చేయడంలో సమస్యలు ఎదురవుతున్నాయని దాని వలన ఆదివాసి గ్రామీణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అజయ్ కుమార్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న సమయంలో ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్లో ఉపాధి హామీ పథకంలో కనీస వేతనాన్ని కేవలం 275 రూపాయలుగా నిర్ణయించారని, అదే కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఇచ్చిన కనీస వేతనాల నోటిఫికేషన్లు నైపుణ్యం అవసరంలేని పనికి జాతీయ కనీస వేతనంగా 429 రూపాయలు నిర్ణయించారని అజయ్ కుమార్ గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంలో కనీస వేతనాన్ని 500 కు తగ్గకుండా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.గణేష్ మాట్లాడుతూ గ్రామీణ కార్మికులకు పట్టణ కార్మికులందరికీ ఈ శ్రామిక్ గుర్తింపు కార్డులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రావికమతం మండలం కన్వీనర్, మోసూరు రాజు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలు అన్నింటిని షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉద్దేశించిన పది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండలానికి చెందిన జాలంపల్లి పంచాయితీ, శంకరం పంచాయితీల నుండి ఆదివాసి ఉపాధి హామీ పథకం కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తులసీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పి.శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం సూచనల మేరకు 33/11కెవి పీఎం పాలెం సబ్‌స్టేషన్‌లో 11కెవి బక్కన్నపాలెం ఫీడర్ నిర్వహణను చేపట్టాలని, కావున శుక్రవారం 28న ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు సరఫరా అంతరాయం కలుగుతుందని తులసీనగర్, అశోక్ నగర్, ఎస్సీ, ఎస్టీ లేఔట్, ఆర్ హెచ్ కాలనీ, ముస్లిం కాలనీ, మైన్ రోడ్ ఎస్‌బిఐ నుండి చేపలమార్కెట్ ఏరియా మొదలగు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, పీఎం పాలెం తెలిపారు.

## టీకాలపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



భారతదేశంలో టీకా ప్రాముఖ్యతను మొత్తం దేశానికి తెలియజేయడానికి ప్రతి సంవత్సరం జాతీయ టీకా దినోత్సవం చేస్తారు. దీనినే జాతీయ ఇమ్యునైజేషన్ డే అని కూడా అంటారు. ఈ రోజును మొదటిసారిగా 1999వ సంవత్సరంలో పాటించారు. 2022 సం.లో భారత ప్రభుత్వం 15సం.ల నుండి 18 సంవత్సరాల మధ్యనున్న వయసున్న పిల్లలకు కొవిడ్ 19 టీకాను, వృద్ధులకు బూస్టర్ డోసు ప్రారంభించినందుకు జాతీయ రోగనిరోధకత దినోత్సవం ముఖ్యమైందని అయితే ఈ జాతీయ ఇమ్యునైజేషన్ దినోత్సవం యొక్క 2022వ సంవత్సరం నేపథ్యం ఏమనగా వ్యాక్సిన్లు అందరికీ పని చేస్తాయని జనాల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ జాతీయ టీకా దినోత్సవం ప్రతి సంవత్సరం చేస్తున్నారు. దీనికి ముఖ్యమైన కారణంగా జనాల్లో అవగాహన కలిగించి వ్యాధి నిరోధకతను ఎలా పెంపొందించుకోవాలని తెలియజేస్తారు. 2019 సంవత్సరంలో వచ్చే కోవిడ్-19 చాలా మంది ప్రజల ప్రాణాలు తీసిందని దాన్ని నివారించడానికి కోవిడ్ వ్యాక్సిన్‌ను అందరికీ ఇచ్చారు. చరిత్ర ఏమనగా - 1995 సంవత్సరంలో భారతదేశం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి, వారికి మొదటి మోతాదు ఇవ్వబడింది. ఇది వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తిని వ్యవస్థని పెంచుతుంది. జీరో నుండి ఐదు సంవత్సరముల వరకు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో ప్రోగ్రాం పెట్టింది. ప్రభుత్వం పోలియో రహిత సమాజం కోసం కృషి జరిగింది. అసలు టీకా అంటే ఏమనగా అత్యంత ప్రమాదకరమైన అంటు వ్యాధులను నివారించడానికి ఈ టీకాలు వేయడం అత్యంత ప్రభావవంతమైన పద్ధతి. ఈ టీకా కారణంగా రోగ నిరోధక శక్తి పెరిగి ప్రపంచవ్యాప్తంగా మసూచి నిర్మూలించడానికి, ప్రపంచంలో పెద్ద మొత్తంలో పోలియో విజిల్స్, ధనుర్వాతం వంటి వ్యాధుల నుండి నివారించడానికి ఒక ఇమ్యునైజేషన్ షెడ్యూల్ చార్ట్ తయారు చేయడమైనది. ప్రస్తుతం చాలా వరకు లైసెన్స్ పొందిన వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా-విశాఖ జిల్లా- కన్వీనర్- ప్రజా వైద్యులు- డా.కుప్పిలి సురేష్ బాబు ఈ జాతీయ వ్యాక్సినేషన్ దినంపై అవగాహన కలిగించారు.

## మేడే కార్మిక దినాన్ని ఉత్సాహంగా నిర్వహిద్దాం



పాడేరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త

మేడే కార్మిక దినాన్ని ఉత్సాహంగా నిర్వహిద్దాం అని సిఐటియు అల్లూరు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపు నిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కార్మికులు శ్రామికులు కష్టజీవులు రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమనే నమ్ముకుని బతుకే ప్రతి ఒక్కరు మే ఒకటో తారీఖున కార్మికుల పర్వదినం జరుపుకోవాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున కార్మిక శ్రామిక వర్గం పైన స్వాతంత్రం నుండి సాధించుకున్న చట్టాల మీద హక్కుల మీద దాడి జరుగుతుందని అన్నారు. కార్మిక వర్గం వచ్చి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పైన పోరాటం చేయడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పైన పలుమార్లు ఉద్యమాలు చేస్తున్నా కడసివునా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేడే స్ఫూర్తితో నైనా బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాలు కదిలి రాకపోతే దింపి అయినా కార్మిక చట్టాలు హక్కులు సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి శెట్టి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు గడుతూరి సత్యనారాయణ వై.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంటా రాక కోసం భీమిలీ ఓటర్ల ఎదురుచూపు...

### గంటా హయాంలో జరిగిన అభివద్ధే కారణం -వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

ఆనందపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు మళ్లీ భీమిలి నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉండే భీమిలి నియోజకవర్గం గంటా శ్రీనివాసరావు హయాం తర్వాత ఒకింత పార్టీ వెనుకబడిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అభివృద్ధి లేమి వల్ల ఆ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు మళ్లీ తెలుగుదేశం పార్టీకి తమ ఆదరాభిమానాలు చూపిస్తున్నారని తెలిపారు. గంటా శ్రీనివాసరావు ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని దానికి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శమన్నారు. గతంలో భీమిలి ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి సుమారు రూ.2600 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రతీ చోట చేపట్టి రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దారని తర్వాత భీమిలిలో అభివృద్ధి కొరవడిందని దాంతో మళ్లీ గంటా శ్రీనివాసరావు రాకతోనే నియోజకవర్గ అభివృద్ధి జరుగు తుందని భీమిలి వాసులు గట్టిగా నమ్ముతున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ తరపున గంటా శ్రీనివాసరావు భీమిలీ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తే అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించడానికి నియోజకవర్గ వాసులు సిద్ధంగా ఉన్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## ముకుందపురంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం




ఆనందపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కుటుంబ డాక్టర్ విధాన ప్రక్రియ కార్యక్రమం ముకుందపురం గ్రామ పంచాయితీలో జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి వైద్యాధికారి డా.వై. దుర్గ కళ్యాణి ఆధ్వర్యంలో 4వ లక్షివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కలిమి గంగరాజు అధ్యక్షత వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పల్లె ప్రజలకు వైద్యం మరింత చెరువు చేయాలని తలుపులో ప్రభుత్వ అమలు చేస్తుందని అన్నారు. 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారుగా 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. సలహాలు ఇచ్చారు. తదుపరి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న కొట్ల సన్యాసిరావు ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని సూచన సలహాలు ఇచ్చారు. అంగన్వాడీ సెంటర్ను దర్శించి పిల్లలకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దొంతల శ్రీను, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబ మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు మెట్లదేవి, ఎ.నాగేశ్వరరావు, సిహెచ్, పైల సత్యవతి, మద్దాల మానస, ఆశా కార్యకర్తలు పల్లి ఆదిలక్ష్మి, రేగాని పైడిరాజు, సిమ్మ మంగా, వరుపుల దేవుడమ్మ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామ పైడితల్లి అమ్మవారు సిరిమానుకు ప్రత్యేక పూజలు

పద్మనాభం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో వచ్చే నెలలో జరుగు శ్రీ పైడితల్లి అమ్మవారి గ్రామ పండగ సినిమానుకు గురువారం ప్రత్యేక పూజలు గ్రామస్తులు చేశారు. ఈ సినిమాను మద్ది గ్రామపంచాయితీలోని తుని పొలంలో గల కాళ్ళ వారి కల్లాలో ఉంది. ఈ సిరిమాను ప్రదేశము కృష్ణాపురం గ్రామము నుండి ప్రజలు తండోప తండాలుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణాపురం సర్పంచ్ మొకర అప్పలనాయుడు మాజీ సర్పంచ్ బొలె అప్పలనాయుడు కృష్ణాపురం సచివాలయం కన్వీనర్ గాదు అప్పలరాజు కృష్ణాపురం మాజీ సర్పంచ్ సుంకర నారాయణ రావు సుంకర అచ్చిలనాయుడు సుంకర పైడినాయుడు గ్రామ యువత నాయకులు పాల్గొన్నారు.

## పెదవలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### బడుగు బలహీన వర్గాల వారికి లబ్ధి చేకూరుస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఏకైక సీఎం జగన్ మాత్రమే : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పెదవలస గ్రామంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధి చేకూరని వారు ఎవరైనా ఉంటే సంబంధిత సచివాలయ సిబ్బంది దగ్గరకు వెళ్లి నమోదు చేసుకుని లబ్ధి పొందాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి అన్ని విధాల సహకరిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. రాబోయే ఎన్నికలలో మరోసారి సీఎం పదవిని బహుమానంగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ప్రజలందరూ గుర్తించుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించి సీఎం జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, చింతపల్లి వైస్ ఎంపీపీలు, జీకేవీధి వైస్ ఎంపీపీలు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఇర్ఫియా, సర్పంచులు పోరం అప్పకుట్టు కుండేరు రామకృష్ణ, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావుద్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైసీపీ నాయకులు అంజి, పిండి రామకృష్ణ కంపిలేటి బాలరాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి లేక గ్రామాలలో సర్పంచులు ముఖం చూపించుకోలేకపోతున్నాం

### సర్వసభ సమావేశంలో సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి)

ఆనందపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



గ్రామాలలో మౌళిక వసతుల పనులు చేయలేక ప్రజలకు మొఖం చూపించుకోలేక పోతున్నామని మామిడిలోవ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు భీమిలి శాసనసభ్యులను నిలదీశారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతుండగా మల్లికార్జునరావు అడ్డుతగిలి గత మూడేళ్లుగా గ్రామాలను అభివృద్ధి చేయలేక ప్రజలకు ముఖం చూపించుకోలేకపోతున్నామన్నారు. జల జీవన మిషన్ ద్వారా నిధులు కేటాయించామని ప్రారంభం చేసిన నేటికీ పనులు పూర్తి కాలేదు అన్నారు. గ్రామాలలో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్న ఒక్క రోడ్డు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడుస్తూ కార్పొరేట్ ఆసుపత్రిలో మొండి బకాయిల వలన ఆరోగ్యశ్రీ పథకం వైద్య సేవలు చేయలేమని కార్పొరేట్ ఆసుపత్రులు చేతులు ఎత్తిస్తున్నాయన్నారు. సచివాలయం వ్యవస్థ వచ్చిన తర్వాత సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా వైసిపి నాయకులకు ఇష్టానుసారంగా పనులను అప్పగిస్తున్నారన్నారు. దీనిపై శాసనసభ్యులు మల్లికార్జున రావుపై రాజకీయం చేయొద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి మాట్లాడుతూ 6 నెలల క్రితం జల జీవన మిషన్ ద్వారా 60 లక్షలు నిధులు మంజూరైన బోర్లు వేశారే తప్ప మిగిలిన పనులు జరగకుండా మధ్యలోనే వదిలేసారు అన్నారు. జడ్పిటిసి కోరాడ వెంకట్రావు జగనన్న పథకం కింద మంజూరైన 459 మంది లబ్ధిదారులకు ఇల్లు సమస్య కోర్టులో కేసు ఉన్నందున పరిష్కరించి ఇల్లు మంజూరు చేయాలన్నారు. బీపీ కల్లాలు సర్పంచ్ కోన పైడ్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల బిల్డింగు, జగనన్నకాలనీ స్థలం మార్పు చేసి ఇల్లు కేటాయించాలన్నారు. పాలవలస సర్పంచ్ నాగోతు నరసమ్మ మాట్లాడుతూ 80 మందికి జగనన్న బిల్లులు రాలేదనీ పరిష్కరించాలన్నారు. వైస్ ఎంపీపీ బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ గంభీ రిజర్వాయర్ దగ్గర ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గంభీరం రిజర్వాయర్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య వారంలో రెండు రోజులు ఇద్దరు డాక్టర్లు ఉంటారని హెల్త్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. జడ్పిటిసి కోరాడ వెంకట్రావు వీధి కుక్కల బెడదలు ఎక్కువగా ఉన్నాయని ఇటిపై తగిన నివారణ చర్యలు వైద్యులు చేపట్టాలన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆరో తరగతికి 40 మాత్రమే సీట్లు ఉన్నాయని వీటిని పెంచాలన్నారు. బాలికల వసతి గృహం వార్డెన్ మాట్లాడుతూ రోడ్డు అధ్వాన స్థితిలో ఉందని రోడ్డు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ రాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోనీ అప్పలనాయుడు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యనారాయణ సర్పంచులు గన్‌రెడ్డి శ్రీనివాసరావు, బర్రెడ్డి మల్లికార్జున్ రావు, బిఆర్ బి నాయుడు చందక లక్ష్మి, లోడగల రమణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పెందుర్తిలో గల శ్రీ తిరుమల ఆసుపత్రి గురించి పలు వార్తా పత్రికలలో కిడ్నీ రాకెట్ అనువార్త రావడం, దాని మీద డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం స్వయంగా టీం సభ్యులతో కలిసి వెళ్లి శ్రీ తిరుమల ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో శ్రీ తిరుమల ఆసుపత్రి అసలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2002/2007(సవరించబడిన) ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొనలేదు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే ఓపి సేవలు, ఎముకల శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఈ మొత్తం విషయాలు పరిశీలించి, 2 ఓటి థియేటర్లు, మిగతా ఆసుపత్రి పరికరములు అన్ని ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి టీంతో పరిశీలించి జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారికి తనిఖీ నివేదిక అందించారు. దానికి జిల్లా కలెక్టర్ వారు స్పందించి తక్షణమే శ్రీ తిరుమల ఆసుపత్రిని సీజ్ చేయవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి, పెందుర్తి ఎమ్మార్వో ఆనంద్ వారిని పంచనామాతో లోకల్ పోలీస్ వారి సహకారంతో, విఆర్వోతో కలిసి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.



## పాడి రైతులతో పశువిజ్ఞాన బడి

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పాడి రైతులందరూ ప్రభుత్వం కల్పించిన ఉచిత గర్భ ధారణ, ఎద ఇంజెక్షన్ల పథకాన్ని వినియోగించుకో వలసినదిగా మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు తెలిపారు. గురువారం మాడుగుల గ్రామంలోని మరిడిమాంబ గుడి వద్ద పాడి రైతులతో పశువిజ్ఞాన బడి నిర్వహించి వై.ఎస్.ఆర్ సంచార పశు వైద్య సేవా వాహనం సిబ్బంది ఆధ్వర్యంలో 18 గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 8 చూడి పశువులకు చూడి పరీక్షలు, 38 పశువులకు పేడ, రక్త పరీక్షలు నిర్వహించారు. మాడుగుల ఏరియా పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు, 1962 అంబులెన్స్ పశు వైద్యాధికారి డాక్టర్ శైలేంద్ర, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజ్ క్లీన్ చేయించిన నర్సీపట్నం టౌన్ పోలీస్

నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం... నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో నర్సీపట్నం టౌన్‌లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించిన నర్సీపట్నం సిఐ నమ్మి గణేష్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ నందు మున్సిపాలిటీ సిబ్బం ది సహకారంతో డ్రైనేజీలు క్లీన్ చేయించారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య కొంతవరకు ఎ తగ్గుతుందని అన్న టౌన్ సిఐ నమ్మి గణేష్ అన్నారు. నర్సీపట్నం టౌన్‌ఎస్ఐ గోవిందరావు పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 1 నుంచి నర్సీపట్నం మినీ స్టేడియంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్



నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అధ్వర్యంలో నర్సీపట్నంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ మే 1 నుండి మే 31 వరకు శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లు, క్రీడా సామాగ్రి ఇవ్వనున్నట్లు క్రీడాధికారి నగిరెడ్డి సూర్యారావు తెలిపారు. నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆర్చరీ, బాక్సింగ్, వూషూ, థాయ్ కోండో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ మొత్తం ఆరు క్రీడలపై శిక్షణ వివరాలకు శాప్ కోచ్ అబ్బు 933277777దచీశీఅవ౧8ను సంప్రదించాలన్నారు. వి.ప్రియాంక ఆర్చరీ కోచ్, వై.శేఖర్(వూషూ కోచ్), పి.వీరబాబు (థాయి కోండో), దేవి పిడి(వెయిట్ లిఫ్ట్), కోటిబాబు, పిడి (వాలీబాల్), పి.మౌనిక ఎన్ఎస్ఎస్ఐఎస్ కోచ్ - బాక్సింగ్ శిక్షణ ఇస్తారన్నారు. ఉదయం 6 నుండి 8 వరకు, సాయంత్రం 4 నుండి 7 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో సాధించిన వారు ఎవరైనా సరే ముందుగా ఇటువంటి సమ్మర్ క్యాంప్ ద్వారానే మొదటి సారిగా శిక్షణ ప్రారంభించారని, దీనిని క్రీడాకారులు అందరూ ఉపయోగించుకోవాలని సూర్యారావు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించిన పిడి అవకతవకలపై ఫిర్యాదు : జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య

నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించిన మెప్మా పిడి నక్కా సరోజిని, మునిసిపల్ కమీషనర్ కనకరావు అవకతవకలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని నర్సీపట్నం మున్సిపాలిటి 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య తెలిపారు. ఈ మేరకు గురువారం జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిడిపై ఫిర్యాదు. చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ 11న నర్సీపట్నంలో అప్పటి ఉమ్మడి విశాఖజిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీలో జరిగిన వైఎస్సార్ ఆసరా పథకం అవినీతి గురించి తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో కలెక్టర్ ఈ విషయాన్ని మెప్మా వీడికి అప్పుజెప్పడం జరిగిందని, ఈ విషయంపై దర్యాప్తు చేసిన మెప్మా పిడి తప్పుడు సమాచారంను అప్పటి ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్కు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక రోజు జరిగిన వైఎస్సార్ ఆసరా ప్రోగ్రాంను ఏడు రోజులు జరిగిందని చూపించి రూ.11,70లక్షల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులతో చేతులు కలిపిన పిడి తప్పుడు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయమై తాము స్థానిక వార్డు సచివాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా సంప్రదించగా కేవలం ఒక్క రోజు మాత్రమే ప్రోగ్రాం జరిపినట్లు మాకు వివరణ ఇచ్చారన్నారు. కావున ఒక్క రోజు మాత్రమే ప్రోగాం చేసి ఏడు రోజుల ప్రోగ్రాం చేసినట్లు ప్రజానిధులు దుర్వినియోగం చేసిన అధికారులు, నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందని, దీంతో ఆయన స్పందిస్తూ జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణకు ఈ విషయంపై దర్యాప్తు చేయాలని ఆదేశించడంతో డిప్యూటీ కలెక్టర్ జానవేణి శ్రీశ్రీ ఈ అవకతవకల విషయంను పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక అందించాలని సూచిం చారు. జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు పోలుపర్తి సూరిబాబు, నమ్మి రమణరాజు, యామేష్ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మండిపడ్డారు. గురువారం మాడుగుల నియోజవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం చంద్రయ్యపేటలో నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జి పీవీజీ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్బవరపు రామునాయుడు, సబ్బవరపు కన్నం నాయుడు, గవిరెడ్డి దేముడుబాబు, చిట్టినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కన్నూరు సూర్యనారాయణ, లెక్కల మల్లేశ్వరరావు, పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జి జురెడ్డి రాము,సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడంనాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో నర్సీపట్నం ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా

నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఇంటర్ ఫలితాలలో నర్సీపట్నం ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ ఫలితాలలో సిహెచ్. గంగాభవాని 457/470, సి.హెచ్ వెంకట శిరీష 447/470, బి.పావని 426/470, జి.హేమలత 412/470, వి. దుర్గాప్రసాద్ 412/470, జి.హేమ సావిత్రి 409/470, బైపిసిలో ఎస్.పద్మ 408/ 440, సిహెచ్.దుర్గ భవాని 409/440, సీఈసీలో ఎస్.విజయ దుర్గ 447/500 ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ కె.ఇందు 963/1000, సిహెచ్ హేమశ్రీ 958/1000, వైశైలు 941/1000, ఎస్.సత్య లోహిత 937/1000, వై.ప్రవల్లిక 931/1000, వై.చైతన్య 922 1000, బైపిసిలో వి.నైమిత 928/1000, వై.రూపశ్రీ 919/1000 అధిక మార్కులు సాధించి టాపర్సా నిలిచారు. టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ లగుడు హరిప్రసాద్, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఎస్.రామజోగారావు కళాశాల డైరెక్టర్స్ ఎం.వెంకట్ కె.రమణ పుష్పగుచ్ఛంతో విద్యార్థులను అభినందించారు.

## రిషి జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

స్థానిక నర్సీపట్నం రిషి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పెట్ల ఉమ శంకర్ గణేష్ నిన్న విడుదల అయిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి అత్యధిక మార్కులు సాధించిన బి.సాయి సాత్విక (ఎంపిసి) 463, బి.లక్ష్మి దుర్గ (ఎంపిసి) 463 మార్కులు, 457 మార్కులను పైబడి సాధించిన విద్యా ర్థులు 10 మంది అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎల్.లతశ్రీ (బైపీసీ) 981, రేష్మ (బైపీసీ) 980 తదితర విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభనందించారు. రిషి కళాశాల కరస్పాండెంట్ కోన సతీష్, డైరెక్టర్ ఆర్.వై.నాయుడు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల సమీక్షలో పాల్గొన్న బూడి

మాడుగుల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త



పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలపై తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అలాగే సీఎస్ డా.కె.ఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి బసంత్ కుమార్, సెర్ప్ సీఈఓ ఏఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పంచాయతీ రాజ్‌కి సంబంధించి వివిధ అంశాలపై సమీక్షించినట్లు మంత్రి ముత్యాలనాయుడు తెలిపారు.

## అవురువాడలో ఉపాధి పనులు పరిశీలించిన ఎండిఓ



మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎండిఓ పి మీనా కుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కూలీలతో ముచ్చటించి పనులు చేస్తున్న ప్రధానాన్ని గమనించారు. అలాగే ఉపాధి పనులకు అధిక సంఖ్యలో కూలీలు వచ్చే విధంగా చొరవ చూపాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. సచివాలయంలో సమావేశం అయ్యారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఇతర ఉద్యోగులతో ఆమె స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులు వాటి తీరుతన్నులు గురించి చర్చించారు.

## మహిళపై లైంగిక దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మహిళపై లైంగిక దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం చోడవరంలో మహిళా సంఘం ఆదరణలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీడికాడ మండలం వరహాపురం గ్రామాలలో ఎలమంచిలి లక్ష్మి అనే మహిళాపై ఈనెల 13న యలమంచిలి చిన్న అనే వ్యక్తి శారీరకంగా లైంగికంగా దాడి చేశాడనీ ఈ సంఘటనపై చీడికాడ పోలీసువారికి ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. చీడికాడ పోలీసు వారు తుతూ మంత్రంగా కసు కట్టి అనంతరం స్టేషన్ బెల్ ఇచ్చి ముద్దాయిని వదిలేసారాన్నారు. ముద్దాయిపై నిర్భయ, దిశవంటి కేసులు నమోదు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈరోజుకి 15 రోజులు అయినప్పటికీ ముద్దాయిని పోలీసులు దాచిపెట్టి ముద్దాయి అందుబాటులో లేదని చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనిపై పోలీ సులు వెంటనే చర్యలు తీసుకొని బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు, బాధితురాలు భర్త ఎలమంచిలి రాము, ఎలమంచిలి ఎర్రయ్య, ఎలమంచి మల్లమ్మ, వెంకటలక్ష్మి, నాగిరెడ్డి సత్యనారాయణ, మిస్క సత్యరావు పాల్గొన్నారు.

## చంద్రయ్యపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



చోడవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కే.కోటపాడు మండలం, చంద్రయ్యపేట గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేపడుతున్న కార్యక్రమాలకి, యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువగలం పాదయాత్రకు వస్తున్న జనదరణ గాని, జన సందోహం గానీ చూస్తుంటే వైఎస్ఆర్‌సిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్ అనే నినాదాన్ని పాటిస్తూ వస్తున్నారన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే 5 రూపాయలకే పేదల కడుపు నింపడానికి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటీన్లు ఎత్తివేసారన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లు వెంటనే తిరిగి మండలానికి ఒకటి ప్రారంభిస్తారని చంద్రబాబు నాయుడు తెలియజేశారని అన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనుగుణంగా ఆదరణ పథకం పెట్టి పనిముట్లు అందిస్తే ఆ పథకాన్ని కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం రాగానే తీసివేసిందన్నారు. ఈ వైకాపా పాలనలో మహిళలకు రక్షణ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేదలు ఆకలి కేకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కారణమని అన్నారు. అలాగే విశాఖపట్నం లో ఉన్న గోపాలపట్నం రైతుబజారు, సర్క్యూట్ హౌస్ ఇలా కొన్ని ప్రభుత్వ స్థలాలను తాకట్టు పెట్టి 25 వేల కోట్లు అప్పు తెచ్చి ఈ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వేశారన్నారు. మళ్లీ మనకు మంచి రోజుల రావాలంటే ఈ మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుని గెలిపించు కొని వారికి బహుమతిగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ జురెడ్డి రాము, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రాము నాయుడు, క్లస్టర్ ఇంఛార్జిలు కన్నురు సూర్యనారాయణ, లెక్కల మల్లేశ్వరరావు, యూనిట్ ఇన్‌ఛార్జి ప్రభాకరరావు, సర్పంచ్ వెలగల పైడం నాయుడు, ఎక్స్ సర్పంచ్ బండారు నర్సిం నాయుడు, చిట్టిబాబు, గవిరెడ్డి కన్నం నాయుడు, నాయుడు, కన్నమ నాయుడు, తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాడుగుల రాణి ఆధ్వర్యంలో శాంతి హెూమం

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మాడుగుల సంస్థాన వారసురాలు అయినా రాణి మయాంక్ కుమారి దేవ్ ఆధ్వర్యంలో గురువారం మాడుగుల శతకం పట్టు వద్ద శాంతి హెూమం నిర్వహించారు. గత నెలలో అమ్మవారు శతకం పట్టు అగ్ని ప్రమాదానికి గురైంది. అంతేకాకుండా గతంలో కూడా ఒకసారి పండగ సమయంలో ఈ శతకం పట్టు అగ్ని ప్రమాదానికి గురైంది. తరచుగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం గ్రామానికి మంచిది కాదని భావించిన మహారాణి మయాంక్ కుమారి తన స్వీయ పర్యవేక్షణలో శతకం పట్టులో శాంతి హెూమాన్ని నిర్వహించారు. రాజకుమారి లలిత లవంగాదేవ్ పర్యవేక్షించగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పుష్పల అప్పలరాజు, సభ్యులు ఎస్ శ్రీనివాసరావు డి.సూర్యారావు బీహెచ్ నాయుడు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ శాంతిహెూమాన్ని విశాఖ రాఘవేంద్ర ఆలయానికి చెందిన వేద పండితులు సోమ సుందర్, ప్రసాద్, కుమారులు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి ఎడ్ల కళావతి పాల్గొన్నారు.

## దొరల వీధిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

మాడుగుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మాడుగుల గ్రామపంచాయితీ పరిధిలో గల దొరల వీధిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. కేజీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేజే పురం వైద్యాధికారి డా.ఎల్‌వివిఎస్ఎస్ ప్రసాదపాత్రుడు వారి సిబ్బంది పాల్గొని రోగులకు సేవలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాన్నారు. ఎంపీహెచ్ఎస్ పి రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు బి శ్రీలత డి భవాని, హెచ్ఎస్ పి హేమమాలిని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ పర్యటనను విజయవంతం చేయండి




విజయనగరంటౌన్, ఏప్రిల్27 (ప్రభాత వార్త) : ఈనెల 29వ తేదీన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారని జనసేన నాయకులు తెలియజేశారు. గురువారం స్థానిక జి.ఎస్.ఆర్. హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్, గిరడ అప్పలస్వామి, ఆదాడ మోహనరావు, బాబూ పాలూరి, మ(్రాపు సురేష్, తుమ్మగంటి సూరి నాయుడు, విసినిగిరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన చీపురుపల్లి నియోజక వర్గంలో నాదెండ్ల మనోహర్ పర్యటించి వైకాపా నాయకుల దాడిలో గాయపడిన జనసైనికులను పరామర్శిస్తారని తెలియజేశారు. అనంతరం విజయనగరం పట్టణంలో జి.ఎస్.ఆర్.హోటల్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో శ్రీకాకుళం జిల్లాలోని కొత్తగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేస్తారన్నారు. అనంతరం ఉమ్మడి విజయనగరం జిల్లాలోని ముఖ్య నేతలతో సమావేశమై పార్టీ బలోపేతంపై చర్చిస్తారన్నారు. అలాగే మొదటి నుండి పార్టీ కోసం కష్టపడుతున్న జనసైనికులు, వీరమహిళలతో మాటామంతి కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా పార్టీ నాయకులందరూ ఏకతాటిపై పనిచేస్తామని ప్రకటించారు. పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోని ముఖ్య నాయకులందరూ అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జనసేన నేతలు మిడతాన రవికుమార్, త్యాడ రామకృష్ణ (బాలు) తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి విద్యార్థులకు చైర్మన్ అభినందనలు



సాలూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించడంతో అభినందనలు వెల్లివెత్తుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఉదయం కళాశాల ఆవరణలో యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్పులు సాధించిన సువ్వాడ భావన (974) వి.సత్యవతి (969)కి చైర్మన్ కొల్లి స్వాములు చేతులు మీదుగా పుష్ప గుచ్చాలు ఇచ్చి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఇతర విద్యార్థులను అభినందించి ముమ్మందుమరిన్ని విజయాలు అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.హెచ్.ప్రసాద్, కళాశాల డైరెక్టర్ కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### రీజనల్ జోనల్ ప్రెసిడెంట్‌గా

## గంపరాయి తిమోతిరాజ్ ఎన్నిక



మెంటాడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : మండలంలోని మెంటాడ న్యూకాలనీలో బైబిల్ రాక్ చర్చిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిజిఎసి గౌరవ అధ్యక్షుడుగా గంపరాయి తిమోతిరాజ్ ఎన్నుకోవడం జరిగింది. జాతీయ రాష్ట్ర సిజెఎసి జాతీయ క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు బిషప్,రెవ,డాక్టర్,చేగోడి,జాషువా డానియల్ 2021 ఆగస్టు 11 నుంచి 2023 ఏప్రిల్ 24తేదీ సోమవారం వరకు ఉత్తరాంధ్ర 6జిల్లాల రీజినల్ జోనల్ ప్రెసిడెంట్‌గా కొనసాగుటకు సిజెఎసి నాయకులు అవకాశం ఇచ్చారు. 2023 ఏప్రిల్ 24 తేదీ సోమవారం రాయలసీమ నంధ్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో హోసన్నా పెంతుకోస్తు మందిర ప్రాంగణంలో సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండి 26 జిల్లాల దైవజనులు హాజరయ్యారు. వారి సమక్షంలో జాతీయ నాయకులు తిమోతి రాజుకు అధికార పత్రం ఐడికార్డు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

## క్యాట్ ఎక్స్‌పోజర్ విజిట్‌పై క్షేత్రస్థాయిలో సమీక్ష



బాడంగి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : చెరుకు రైతులు క్షేత్రస్థాయిలో క్యాట్ ఎక్స్‌పోజర్ విజిట్‌పై దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సిఓ శాంతి సమీక్ష నిర్వహించారు. స్థానిక తికాన సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఆమె గురువారం నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో పుణెలో గల చెరుకు నుండి బెల్లం పౌడర్ తయారు చేయు విధానంపై మహారాష్ట్రలో గల పుణెలో ఫ్యాక్టరీలను రైతులకు క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తము 25 మంది రైతుల జట్టు ఎఫ్‌ఈఓ సభ్యులను పుణె తీసుకుని వెళ్లి తదనంతరం వారు క్షేత్రస్థాయిలో పంటల్లో మెళకువలు తెలుసుకునేందుకు గాను అప్పటికి ఇప్పటికి తేడాపై గురువారం సమీక్ష నిర్వహించారు. రైతులు గ్రామాల్లో వారు తయారు చేస్తున్నటువంటి చెరుకు నుండి బెల్లంకు సరైన గిట్టుబాటు లేకపోవడం దళారీలు బెల్లాన్ని కొనుక్కోకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో రైతుల జట్టు ఎఫ్ పి ఓ నుండి ఎక్స్పోజర్ విజిట్‌కు పుణె తీసుకెళ్లినట్టు ఆమె తెలిపారు. పుణెలో బెల్లంపొడును ఫ్యాక్టరీలు తయారు చేయడం తయారీలో మెళకువలను, ప్యాకింగ్ పై రైతులకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగింది. రైతుల ఫీల్డ్ విజిట్ ద్వారా వారి సమస్యలను తెలుసుకుని లావాదేవీలను సులభ పద్ధతిలో ఈ ఎక్స్పోజింగ్ ఉపయోగపడిందని దీక్ష సీఈవో శాంతి సమీక్షలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల జట్టు డైరెక్టర్లు రైతులు పాల్గొని ఫీల్డ్ విజిట్ పై సమీక్ష నిర్వహించారు.

## ఘనంగా కొత్తమ్మతల్లి పండగ మహోత్సవాలు



విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : స్థానిక చిన్నపల్లె వీధిలోని గండువారి ఇలవేల్పు కిల్లమ్మతల్లి,కొత్తమ్మతల్లి పండగ మహోత్సవాలను ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగు రోజుల పాటు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో గండువారి కుటుంబ పెద్దలు,స్థానికులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం సభ విజయవంతం చేయాలి



గజపతినగరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహించిన సభను విజయవంతం చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గజపతినగరం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కె.సుధాకర్ పట్నాయక్, ఎస్.ఎ.భాషలు పిలుపునిచ్చారు. గురువారం గజపతినగరంలోని ఫంక్షన్‌హాల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు సుధాకర్‌పట్నాయక్ అధ్యక్షతన తాలూకా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని డీఎలు విడుదల చేయాలని, పిఆర్‌సి ఒప్పందాలు అమలు చయాలని, 1న జీతాలు చెల్లించాలని తదతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి వైఎస్ఆర్ భీమా అందజేత



మక్కువ, ఏప్రిల్ 27ప్రభాతవార్త : మండల కేంద్రం మక్కువ లో ఓయాల లక్ష్మి అనే మహిళ అనారోగ్య కారణంగా మృతి చెందింది మృతురాలి కుటుంబానికి తక్షణమే వైఎస్సార్ భీమా 10000 రూ నగదు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగు నాయుడు మృతురాలి కుమారుడు ఓయాల వరం కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్స్ కొత్తూరు శంకరరావు పొన్నాడ కృష్ణ, శ్రీనివాసరావు గృహ సారథులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

### భోగాపురంలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం (భోగాపురం), ఏప్రిల్27 (ప్రభాత వార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సందర్భంగా అధికారులంతా తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. వేసవి కారణంగా ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభా ప్రాంగణానికి సమీపంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతి ఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సీఎం కార్యక్రమం జరిగే ఎ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద, శంకుస్థాపన శిలాఫలకాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా రెండు చోట్ల పార్కింగ్ ప్రదేశాలను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో కలసి పరిశీలించారు. ఆయా ప్రదేశాలకు బస్సులు, ఇతర వాహనాలు చేరేలా అప్రోచ్ రోడ్లను రోడ్లు భవనాల శాఖ ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రముఖుల వాహనాల పార్కింగ్ కోసం కూడా ఒక ప్రదేశాన్ని గుర్తించాలని సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వేదికలో ప్రతి గ్యాలరీకి ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించి ఆయా గ్యాలరీల్లో వుండే వారి అవసరాలను చూడాలన్నారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, చీపురుపల్లి ఆర్‌డిఓ అప్పారావు, ఎస్‌డిసిలు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, పద్మలత, బి.సుదర్శనదొర, జిల్లా అధికారులు డిఆర్‌డిఏ పిడి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర్, గ్రామీణ నీటిసరఫరా ఎస్ఇ ఉమాశంకర్, విజయనగరం మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ విజయశ్రీ, ఇఇ రమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. రవికుమార్, తహశీల్దార్ శ్రీనివాసరావు, జి.ఎం.ఆర్.సంస్థ ప్రతినిధులు రామ్మోహన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డిని శృంగవరపుకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాస రావు గురువారం సాయంత్రం తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ లాంటి ప్రచార కార్యక్రమాలని అనుసంధానం చేసుకొని ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు సూచించారు, గడప గడపకు మన ప్రభుత్వంలో అత్యవసర పనులకు ప్రతి సచివాలయానికి కేటాయించిన 20లక్షల పనుల బిల్లులు విడుదల చేసామని వాటితో పాటు నియోజకవర్గంలో అత్యవసర అభివృద్ధి పనుల విషయమై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సూచించారు,ఎన్ ఆర్ జీఎస్ ప్రయార్టీ , నాన్ ప్రయార్టీ బిల్లులు సుమారు 15 కోట్లు విడుదల చేయమని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ని కోరారు.ఇటీవలే కొన్ని నిధులు విడుదల చేసామని మిగతావి కూడా త్వరితగతిన విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసామని, ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే వివరించారు. పార్టీ కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి అభినందించారు.

## ఇంటర్ పరీక్షల్లో వాసు కళాశాల విద్యార్థుల ప్రతిభ



బొబ్బిలి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : ఇంటర్మీడియేట్ పరీక్షల్లో పట్టణంలోని వాసు జూనియర్ కళాశాల విద్యార్దులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో మార్కొండ పట్నాయకుని ప్రణతి 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు తెలిపారు.బైపిసిలో రౌతు సంతోషి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించింది. అలాగే ప్రదమ సంవత్సరం పరీక్షల్లో చందాల పావని 470 మార్కులకుగాను 464 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. బైపిసిలో రంగుముద్రి జ్యోతి 426 మార్కులు సాధించింది. ఈసందర్బంగా వాసుదేవ రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రణాళిక బద్దంగా విద్యను అందిస్తే ఈ ఫలితాలు సాద్యమని అన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్దులను, అధ్యాపకులను కరస్పాండెంట్ వాసుదేవరావుతో పాటు కళాశాల వ్యవస్థాపకులు రౌతు రామ్మూర్తి అభినందించారు. అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అభ్యుదయ స్కూల్ కరస్పాండెంట్ చింతా శారద విద్యార్దులను, వారి తల్లిదండ్రులను సత్కరించారు.

## సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

### అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావు



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ పి.వి.డి.ప్రసాద రావు ఆదేశించారు. సచివాలయాల కార్య దర్శులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయాల ఔన్నత్యాన్ని మరింత మెరుగుపరిచి ప్రజలకు అందించే సేవలను విస్తృతం చేయాలని చెప్పారు. ముఖ్యంగా సచివాలయాల కార్యదర్శులు రికార్డుల నిర్వహణలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలన్నారు. విధి నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాలన్నారు. నిర్దేశించిన మేరకు సచివాలయాల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు, హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ, టీపీఆర్ఓ సింహాచలం, సచివాలయాల ఇన్‌ఛార్జ్ ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కమల షార్ట్ ఫిల్మ్ చిత్రం మంచి గుర్తింపు పొందాలి

### – షార్ట్ ఫిల్మ్ చిత్రం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : ఎస్.కోట లోకల్ టాలెంట్ యం.జె స్టూడియోస్ ఆధ్వర్యంలో నిర్మించిన 'కమలం షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని గురువారం ఎస్.కోట కేంద్రలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ "కమల షార్ట్ ఫిల్మ్ చిత్రం మంచి గుర్తింపు పొందాలని ఆమె ఆకాక్షించారు.ఈచిత్రంలో హిరోగా వాకాడ బాలు,హిరోయిన్‌గా ఐశ్వర్య నటించారు. ఇక కొరియోగ్రాఫర్‌గా రాక్ స్టార్ రాజేష్, నిర్మాతగా కమలటీం,దర్శకుడుగా యస్ టిఆర్ గా వ్యవహరించారు. ఈసందర్భంగా వీరందరకు మాజీ ఎమ్మెల్యే కోళ్ల అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టీడీపీ సీనియర్ నాయకులు కె.మల్లేశ్వరరావు,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కె.శ్రీను పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 28 ఏప్రిల్ 2023

## గళం విప్పేనా? గతిమారేనా??

### – నేడు నగరపాలక సంస్థ సాధారణ సమావేశం



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : విజయనగరం నగరపాలకసంస్థ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు అజెండాను పాలక వర్గ సభ్యులకు అందజేశారు. అయితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రస్తావించడం లేదు. దీంతో నగరంలో చాలా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నగరంలో ఏ డివిజన్ చూసిన ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్నా అనేకచోట్ల పనులు జరిగిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రధానంగా మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, సరైన రోడ్లు లేకపోవడం తదితర సమస్యలపై పాలకవర్గ సభ్యులు కౌన్సిల్ సమావేశంలో గళం విప్పడం లేదు. నగరపాలక సంస్థలో 50 మంది సభ్యులు ఉండగా ఇందులో 49 మంది అధికార పార్టీకి చెందిన సభ్యులే ఉన్నారు. అయితే కౌన్సిల్ సమావేశాల్లో ప్రజల సమస్యలపై ప్రస్తావించడం లేదు. సమస్యలపై సభ్యులు ప్రస్తావించకపోవడంతో మొక్కుబడిగా జరుగుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. నగరపాలక సంస్థలో ప్రతిపక్షం లేకపోవడంతో ప్రజల సమస్యలను వినిపించే నాదుడు లేకపోవడంతో ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటున్నాయి. ప్రధాన రహదారులు గతులమయంగా తయారయ్యాయి. పైపులైన్లు లీకులు అవడం వల్ల మంచినీరు వృధాగా పోతోంది. చాలాచోట్ల వీధిలైట్లు వెలగక పోవడంతో అంధకారం రాజ్యమేలుతోంది. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో అధికారపార్టీ సభ్యులు ఘోరంగా విఫలమవుతున్నాయి. కేవలం అజెండాకే పరిమితమై సమావేశానికి హాజరయ్యామనే ఉనికిని కాపాడుకుంటున్నారు. టీడీపీ పార్టీ పాలకవర్గం అధికారంలో ఉన్నప్పుడు కౌన్సిల్ సాధారణ సమావేశాలకు గంట ముందు జీరో అవర్ కేటాయించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశాల్లో ప్రస్తావించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళేవారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదు. అజెండాలో పొందుపరచాల్సిన అంశాలను ఆమోదించి సమావేశాలు నిర్వహించామనే గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ కనిపించడం లేదు. నగర ప్రజల తరపున కౌన్సిల్ సమావేశాల్లో గళం విప్పే నాయకులు లేక పోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

## కీడాకారిణి ఆర్థిక చేయూతకు జడ్పీ చైర్మన్ హామీ



గరివిడి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : సౌత్ ఆఫ్రికాలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 8 వరకు జరిగే ఐదవ వరల్డ్‌కప్ టెన్నీకాయిట్స్ చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించి మహిళా విభాగంలో ఎంపికైన కొండలక్ష్మీపురం గ్రామానికి చెందిన రౌతు మౌనికకు ఆరిథక చేయూత అందించేందుకు జడీప చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తన శిక్షణ, సౌతాఫ్రికా ప్రయాణ ఖర్చులకు లక్షా 25 వేల రూపాయలు వ్యయం అవుతుందని జడ్పీచైర్మన మజ్జి శ్రీనివాసరావుకు మౌనిక వినతి పత్రం అందించారు. ఈ మేరకు చిన్నశ్రీను ఆ పైకం భరించేందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. కాగా సౌత్ ఆఫ్రికా టెన్నీకాయిట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.మౌనిక, జి.హేమమాధురి, పి.జెం.ఎం.డి రామారావు, వి.వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. మే10 నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎ.యాదయ్య తెలిపారు.

## ఇంటర్ పరీక్షల్లో మనీష ప్రతిభ



బొబ్బిలి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : అరసాడ గ్రామానికి చెందిన కొండ్రవీడి మనీష ఇంటర్ మీడియేట్ వార్షిక పరీక్షల్లో 1000 మార్కులకు గాను 918 మార్కులు సాధించి ప్రశంసలు అందుకుంటున్నది. ఈ బాలిక నెల్లిమర్లలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీ విద్యనభ్యసించి అత్యుత్తమ ఫలితాలను సాధించింది. మనీష తండ్రి వెంకటరమణ ప్రభుత్వ ఉద్యోగి కాగా, తల్లి జయలక్ష్మి గృహిణి. మనీషను కళాశాల ప్రిన్సిపాల్ కెబిబి రావు, అధ్యాపకులు, అరసాడ గ్రామపెద్దలు అభినందించారు.

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

## రాష్ట్ర మహాసభలను విజయంతం చేయాలి

విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : రాజమండ్రిలో ఈ నెల 31వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజనయగరం జిల్లా రహదారులు, భవనాల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బియ్యాల చంద్రశేఖర్, రూబే అనిల్‌కుమార్, కార్యవర్గసభ్యుడు కాలపెంటంనాయుడు విజ్ఞప్తి చేశారు. రహదారులు, భవనాలశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు సి.హెచ్.పాపారావు ఇచ్చిన పిలుపు మేరకు విజయనగరం జిల్లా నుంచి రహదారులు, భవనాలశాఖ జిల్లా కార్యవర్గం ఈ నెల 30వ తేదీన జరిగే మహాసభకు హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## వడ్లపూడి పోలీస్ స్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు



వేపాడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : మండలంలోని వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్ఐ కె.రాజేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మంచి నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రయాణీకులు, విద్యార్థులు, వాహనచోదకులు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా వాహనాలు, మండల కేంద్రానికి ప్రజలు రాకపోలతో రద్దీగా ఉన్న సోంపురం –ఆనందపురం ఆర్.అండ్.బి రహదారిలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అమర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు



విజయనగరం టౌన్, ఏప్రిల్27 (ప్రభాత వార్త) : పట్టణంలో ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ వి.ఇందుమతి జ్యోతి ప్రజవలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.ఇందుమతి మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. అతి తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. రానున్న కాలంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ అవినీతిపై బీజేపీ పోరాటం



**వంగర, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి కుంభ కోణాలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో పోరాటం చేస్తామని విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నంనాయుడులు తెలిపారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని వారు విమర్శించారు. అవినీతిని అవసరమైతే ఆధారాలతో నిరూపిస్తామన్నారు. గురువారం వంగరలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపోరు సభల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని ప్రజలకు వివరించామన్నారు. వైసీపీ వైఫల్యాలు,అవినీతిని ఎండగడుతూ కార్యాచరణ సిద్ధం చేశామని, ఎక్కడికక్కడ పోరాటాలు చేసి, ప్రభుత్వం తీరుపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ పత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందన్నారు. రాష్ట్రంలో కాపులకు, బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగడం లేదన్నారు. అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించే కార్యాచరణ సిద్ధంగా ఉందని వారు వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడుతూ పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతే ప్రధాన అజెండాగా వైసీపీ పాలన ఉందని తీవ్రంగా విమర్శించారు. ల్యాండ్,శాండ్, వైన్, మైన్‌లలో దోపిడిచేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. వైసీపీ పాలనపై భారతీయ జనతాపార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.

# టాపర్స్‌కి అభినందించిన ఐటిడిఎ పీఓ



**సీతంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఐటిడిఎ సీతంపేట పరిధిలోని గిరిజన విద్యార్థులు సత్తా చాటారు. దీనిలో భాగంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఐటిడిఎ పీఓ కల్పనకుమారి గురువారం తన చాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా సీఓఈ కళాశాల, మల్లి విద్యార్థి, సవర శంకరరావు ఎంపీసీ విభాగంలో 969 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడంపై సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా బాలుర గురుకుల పాఠశాల, సీతంపేట విద్యార్థి ఒకేషనల్ కోర్సు సీజీఏలో 981 మార్కులతో స్టేట్‌ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. వీరితో పాటు సీతంపేట బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఉలక శ్రీజ, బైపీసీ విభాగంలో 953 మార్కులు, బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి సవర ప్రేమ్‌కుమార్ ఎంపీసీ విభాగంలో 963 మార్కులు మొదటి సంవత్సరంలో జన్నికీర్తన 477 మార్కులు సాధించారు. వీరిని కూడా పిఓ అభినందించారు. అంతే కాకుండా ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులతో కూడా పీఓ మాట్లాడారు. ఫెయిల్ అవ్వ డానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫెయిల్ అయినందుకు నిరాశ చెంద వద్దని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధం అవడానికి కావల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ నగేష్, ఓఎస్‌డి ఎడ్యుకేషన్ యుగంధర్, ప్రిన్సిపాల్స్ కె.విశ్వనాధం, సూర్యకుమారి, ఐఐటి సూపర్ 60 కోర్స్ డైరెక్టర్ మురళీబాబు, గురుకుల సెల్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో పైడితల్లి అమ్మవారి పండగ శోభ



**వీరఘట్టం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో పైడితల్లి అమ్మవారి పండగ హడావుడి ప్రారంభమైంది. ఇంత వరకు స్తబ్ధతగా ఉన్న వీరఘట్టం గురువారం చిన్నపాప-పెద్దపాప అమ్మవార్ల దర్శనంతో ఒక్క సారిగా పండగ శోభ సంతరించుకుంది. వేకువ జాము నుంచి భక్తులతో తూర్పుదిశలో పాత పోస్టాఫీసు సమీపంలో ఉన్న గుడి వద్ద కిటకిటలాడింది. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలి వెళ్లడంతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది. ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబం అంతా చల్లగా చూడాలంటూ ప్రార్ధనలు చేశారు. అయితే చిన్నపాప-పెద్దపాప ఉత్సవాలను స్థానిక రజకుల ఆధ్వర్యంలోనే నిర్వహించడం మొట్ట మొదట నుంచి ఆనవాయితీ. దాని ప్రకారమే వారే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ గురువారం ఉత్సవాలను వారే నిర్వహించారు. ముందుగా పాల జంగిడితో గ్రామమంతా కలియ తిరిగారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# దొంగలించిన రెండు లక్షల సొత్తు స్వాధీనం



**రాజాం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**

గత ఫిబ్రవరి నెలలో రాజాం మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనం డిక్కీలో ఉంచిన రెండు లక్షలు రూపాయలు నగదు అపహరణకు గురైంది. పోలీసులు ఆ కేసును చేదించి గత మార్చి ఒకటో తేదీన చిత్తూరు జిల్లా, నగిరి మండలం, ఓ.జి కుప్పం గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తించి, అతడును అదుపులోకి తీసుకొని అతడు నుండి ఆ దొంగలించిన సొమ్మును స్వాధీనం పరుచుకొని కోర్టు ఉత్తర్వులు ప్రకారం, గురువారం నాడు ఆ నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది. ఈ కేసును సేదించిన క్రైమ్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాలు నిరాశకు గురి చేశాయి

**సంతకవిటి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు నిరాశకు గురిచేశాయి. ఇంటర్‌లో శతశాతం ఫలితాలు సాధించా ల్సిన కళాశాలలో ఉత్తీర్ణత కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు నిరాశకు గురయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 51శాతం ఉత్తీర్ణత కాగా రెండో సంవత్స రంలో 52 శాతం మాత్రం ఉత్తీర్ణత సాధించారు. అయితే కళాశాలకు చెందిన ఒక దివ్యాంగ విద్యా ర్థిని మంచి ఫలితాలు సాధించడం కొంత ఆనందదాయకంగా ఉంది. గరికపాడు గ్రామానికి చెందిన ఉప్పాడ కృష్ణవేణి విద్యార్థిని సీఈసీ గ్రూపులో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 892 మార్కులు సాధించింది. ఈ విద్యార్థిని దీక్షతో చదివి సత్తా చాటింది. దివ్యాంగుల ప్రతిభ పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంచి మనసు పెట్టి చదువుకుంటే ఎంత విజయమైనా సాధించవచ్చని ఆమె నిరూపించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 50.8శాతం, బైపీసీలో74.5శాతం, సిఇ సీలో 38.7 శాతం హెచ్ఇసిలో 37.5 శాతం ఉతీర్ణత సాదించారు.

# దేశ సంపదను దోచిపెడుతున్నారు

## సీపీఐ, సీపీఎం నాయకులు పి.కామేశ్వరరావు, ఎం.సూర్యనారాయణ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

దేశ సంపదను మోదీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు దోచుపెడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఎస్.కోట సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో సీపీఐ, సీపీఎం సంయుక్తంగా నిర్వహించిన ప్రచారభేరి ముగింపు సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణలు పాల్గొని మాట్లాడారు. బిజెపి తొమ్మిదేళ్ల పాలనలో దేశం అన్ని రంగాల ప్రజలు నానా ఇబ్బందులుకు గురయ్యారని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలలో దేశం అప్పుల్లో మునిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగవకాశాలు లేక యువత భవిష్యత్తు కోల్పోయిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబు ప్రస్తుతం మోదీ జపం ప్రారంభించారని ఆరోపించారు. విశాఖ ఉక్కు లాభాల్లో ఉన్నా ప్రయివేటికరణకు బిజేపి ప్రభుత్వం పాల్పడడం అన్యాయమన్నారు. రానున్న ఎన్నికల్లో బిజేపి ప్రభుత్వం పతనం ఖాయమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దికృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, సీపీఎం జిల్లా నాయకులు చల్లా జగన్, మండల కార్యదర్శి మద్దిల రమణ పలువురు సీపీఐ, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నేత, మాజీ జెడ్పిటిసి సింగుబాబు మృతి

## నివాళులు అర్పించిన ప్రముఖులు - అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి, జిల్లా క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దంతులూరి శంకరసీతారామరాజు (సింగుబాబు) (74) గురువారం ఉదయం మృతి చెందారు. ఈయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖలోని ఓ ఆసుపత్రిలో చికిత్సపొందుతు గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, అభిమానులు, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు భారీ స్థాయిలో కొండవెలగాడ చేరుకున్నారు. గురువారం మద్యాహ్నం సింగుబాబు అంత్యక్రియలు వేలాది మంది అభిమానుల అశ్రునయనాల మధ్య ఆయన స్వంత వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. సుమారు ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ రంగంలో రాణించి ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించారు. సుమారు ఐదు సార్లు గ్రామ సర్పంచ్‌గా, తుమ్మలపేట పిఎసిఎస్ అద్యక్షుడుగా, జెడ్పిటిసిగా వ్యవహరించారు. తాజాగా జిల్లా క్షత్రియ సంఘం అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. ముక్కుసూటిగా వ్యవహరించిన నాయకుడుగా ఆయనకు పేరుంది. మాజీ మంత్రి సాంబశివరాజుకు ముఖ్య అనుచరుడుగా వ్యవహరించారు. సాంబశివరాజు వెంట దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలోనూ, అనంతరం వైసిపిలోనూ కొనసాగారు. గత నాలుగు సంవత్సరాల కిందట తెలుగుదేశం పార్టీలోనికి మారారు. ఆయన సోదరుడు దంతులూరి జోగి జగన్నాధరాజు (గిరిబాబు), సోదరుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిగాయి.

**ప్రముఖుల నివాళులు :** సింగుబాబు మరణ వార్త టిడిపి పార్టీతో పాటు అన్ని రాజకీయ వర్గాల్లోనూ విషాదం నింపింది. ఎంఎల్‌సి డాక్టర సురేష్‌బాబు,టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, టిడిపి నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతితో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, పార్టీ నాయకులు సంగిరెడ్డి జగన్నాధం, కర్రోతు రమణ, వాల్లె అప్పలనాయుడు, బెల్లాన రామారావు, కొండవెలగాడకు చెందిన చల్లా రాము, మొయిద సీతంనాయుడు, గదల అచ్చింనాయుడు, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, తదితరులు సింగుబాబు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# గంపా శ్రీదేవిని వరించిన ఆంధ్రరత్న అవార్డు



## హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

**పాచిపెంట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మండలంలో కుంతం మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న గంపా శ్రీదేవికి ఆంధ్ర రత్న అవార్డు దక్కడం అభినంద నీయమని పాచిపెంట మండలం ఇటీవల కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు అన్నారు. అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో స్థానిక ఉపాధ్యాయురాలు,కవయిత్రి గంపా శ్రీదేవి రచించిన మాతాపిత శతకం, తెలుగు భాషా శతకం తదితర రచనలకు సాహిత్య రంగంలో ఆంధ్ర రత్న అవార్డు బహూకరించబడింది. శ్రీదేవి అవార్డు లభించిన సందర్భంగా మండలంలో గల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు ఒరిస్సా రాష్ట్రాలకు సంబంధించి వివిధ కళారంగాలలో ప్రతిభ చూపిన 43 మందికి అవార్డులు అందజేశారు. సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహనరావు, అవార్డుల నిర్వాహకులు డాక్టర్ గణగళ్ళ విజయకుమార్,కృష్ణా జిల్లా విశ్రాంత కలెక్టర్ బి.లక్ష్మి కాంతం, రిటైర్డ్ జడ్జి బూర్గుల మధుసూధన్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ,ప్రముఖ నవలా రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారని అవార్డు గ్రహీత శ్రీదేవి తెలిపారు.

# ఇంటర్ బైపీసీలో సత్తా చాటిన అనూష



**బాడంగి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మార్చి 2023లో జరిగిన ఇంటర్ పరీక్షలలో ద్వితీయ సంవత్సరం 137 మందికి గాను 49 మంది పాసయ్యారు. 36శాతం ఉత్తీర్ణత వచ్చింది. ప్రథమ సంవత్సరం పరీక్షలలో 103 మందికి గాను 17 మంది పాసయ్యారు. 17 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఇందులో కళాశాలలో ప్రథమ స్థానం సెకండ్ బైపీసీ కి చెందిన జి.అనూష 1000 మార్కులకు గాను 924 మార్కులు సాధిం చింది. సెకండ్ ఎంపీసీలో ఆర్. సౌజన్య 849 మార్కులు, సెకండ్ సీఈసీలో ఎన్ వెంకటరమణ, పి దివ్య అనే వారికి 638 మార్కులు, సెకండ్ హెచ్ఇసిలో ఎం.పావనికి 792 మార్కులు రావడం జరిగింది. వీరిని కళాశాల సిబ్బంది అభినందించారు. మే 24 నుండి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో 'ప్రైవేటు' ప్రతిభావంతులు

**విజయనగరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

ఇంటర్ ఫలితాల్లో పలు ప్రైవేటు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులను సాధించారు. పోటీ స్ఫూర్తితో చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఫలితాల్లో నువ్వా నేనా అన్నట్లు మార్కులను పొందారు.

**ఆర్.ఎస్.అకాడమీ విజయకేతనం :**






సిఏలో విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఏర్పాటైన ఆర్.ఎస్.అకాడమీ ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో విజయకేతనాన్ని ఎగురవేసింది. ద్వితీయసంవత్సరం ఫలితాల్లో ఎంఇసిలో కె.వి.వి.ఎస్.ఎస్ నందిని ప్రియ 1000 మార్కులకు 983 మార్కులను, రిద్ధి కుమారి జైన్ 974 మార్కులను, వి.లక్ష్మిసంజన 970 మార్కులను సాధించారు. ఈ విద్యార్థినీ విద్యార్థులను అకాడమీ సంచాలకులు అంట్యాకుల రమేష్ అభినందించారు.

**శ్రీనివాసకళాశాల విద్యార్థుల ప్రతిభ :**

ఇంటర్ ఫలితాల్లో శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.పి.సి విభాగంలో కె.శాంతి 1000 మార్కులకు 983, బైపిసిలో ఎస్.దీక్షితాంజలి 978 మార్కులు, ఎంఇసిలో బి.శివప్రియ 906 మార్కులు, సిఇసిలో కె.ఎస్.నిఖితచౌదరి 949 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో ఇ.రోహిత్‌వర్మ 470 మార్కులకి 457 మార్కులు, బైపిసిలో కె.శరణ్‌ఫ్లోరా 440 మార్కులకి 427 మార్కులు, ఎంఇసిలో టి.అమృతవర్ధిని 500 మార్కులకు 424 మార్కులు, సిఇసిలో తాళ్లపూడి కృష్ణవేణి 434 మార్కులు, హెచ్ఇసిలో ఎ.వర్షిత 456 మార్కులు సాధించారు.


**శ్రీ వెంకటరమణ జూనియర్ కళాశాల జయకేతనం :**



నగరంలోని మరో కళాశాల శ్రీ వెంకటరమణ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు కూడా ఇంటర్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో ఎం.సాహితి 470 మార్కులకు 461 మార్కులు, డి.మాధురి 461 మార్కులు, ఓ సాయిమణికీర్తన 461మార్కులు, బైపిసిలో వి.శిరీష 440 మార్కులకి 422 మార్కులు, సిఇసిలో షేక్ రఫియా 500 మార్కులకి 471 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానం సాధించారు. ఈ కళాశాలలో 90 శాతం పైగా విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల చైర్మన్ వెంకటరమణ, ప్రిన్సిపాల్ లోక్‌నాధంలు తెలిపారు.

# వీరఘట్టంలో విద్యుత్ శాఖ సరికొత్త హంగులు



**వీరఘట్టం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో విద్యుత్ శాఖ ఎఇ బాలాజీ ఆధ్వర్యంలో సరికొత్త హంగులకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడో వేసిన పురాతనమైన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను నిర్మిస్తు న్నారు. విద్యుత్ వైర్లను కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. అంబేద్కర్ జంక్షన్‌లో ఉన్న తుప్పు పట్టి పడిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇనుప స్తంభాన్ని తొలగించారు. అలాగే ప్రస్తుతం వీరఘట్టంలో రహదారుల విస్తరణ పనులు ఊపందుకున్నాయి. రేయింబవళ్లు కాంట్రాక్టర్ చంద్రశేఖర్ దగ్గరుండి పనులు జరిపిస్తుండగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కొత్తగా విద్యుత్ స్తంభాలను, వైర్లును విద్యుత్‌శాఖ ఏర్పాటు చేసింది. దీని కారణంగా ప్రమాదాలకు దూరంగా ఉండడంతో పాటు నాణ్యమైన విద్యుత్ అందుతుందని వీరఘట్టం ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తూ సకాలంలో స్పందిస్తూన్న ఎఇ బాలాజీకి ప్రత్యేక అభినందనలు తెలుపుచున్నారు.

# నేడే సామాజిక తనిఖీ ప్రజావేదిక

**దత్తిరాజేరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎపిఒ సత్యవతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి 35 గ్రామపంచాయతీలో సోషల్ ఆర్డర్ సిబ్బంది ఆడిట్ చేయడం జరిగిందన్నారు. చెక్ మెజర్మెంట్ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు అవాలని కోరమైడమైంది.

# పోస్టల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలి

**విజయనగరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

తపాలశాఖ ఏజెంట్ల ద్వారా పోస్టల్ రికరింగు డిపాజిట్లను ఏప్రిల్ 2023 మాసం నుండి నిలుపుదల చేయడంపట్ల పోస్టల్ ఆర్.డి. డిపాజిట్ ఖాతాదారులు చిప్పాడ ప్రభుదాస్, దామెర సత్యనారాయణరావు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. తపాలశాఖ ఏజెంట్ల నుండి పోస్టల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల క్రితం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దానిని కొనసాగించాలని కోరారు.

# అమ్మకు ఛీత్కారం..!

## అడుగడుగునా అవమానం!! శిశువుకు దిన దిన గండం!!



**విజయనగరం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

మాతా, శిశువుల సంరక్షణ కోసం ఏర్పాటైన నగరంలోని ఘోషాసుపత్రిలో సిబ్బంది పనితీరు నానాటికీ తీసికట్టు చందంగా తయారవుతోంది. ఆసుపత్రిలో అమ్మకు అవమానాలు, ఛీత్కారాలు తప్పడం లేదు. మరోవైపు శిశువుకు దినదిన గండం నూరేళ్ల అయుష్షుగా ఉంది. అయినా సరే పట్టించుకునే నాధుడు లేడు. ఇంకా ఎవరైనా కన్నతల్లి కడుపుమండి ప్రశ్నిస్తే బెదిరింపులే ఉంటాయి. నిరుపేద, మధ్యతరగతి తల్లులు మరో గత్యంతరం లేక ఈ అవమానాలు, ఛీత్కారాలు, బెదిరింపులను ఎదుర్కొక తప్పడం లేదు. ఈ ఆసుపత్రి పరిసరాల్లో తల్లులు పడుతున్న బాధ, వ్యధ వర్ణనాతీతం.

**అమ్మకు అవమానం :**

వాస్తవానికి ఘోషాసుపత్రిని ఒక ప్రధాన ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు. మహరాజుల కాలంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశాల ఎంతో పేరుప్రతిష్టలు ఉన్నాయి. కేవలం విజయ నగరానికే కాక యావత్ ఉత్తరాంధ్రకు అటు ఒడిసా, ఇటు చత్తీస్‌గడ్ రాష్ట్రాలకు చెందిన ఎందరో తల్లులు ఈ వైద్యశాలల్లోనే పురుడు పోసుకుంటారు. పురుడు అయిన తరువాత పండంటి బిడ్డతో నవ్వుతూ ఇంటికి వెళతారు. ఇక్కడ జన్మించిన శిశువుల బోసి నవ్వులు, తల్లుల చిరునవ్వులు ఆశీర్వచనాలే. వాటికోసం ఏం చేసినా, ఎంత సేవచేసినా చాలదని వేరే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాని ప్రస్తుతం ఈ వైద్యశాల పరిస్థితి అందుకు భిన్నంగా తయారైంది. అమ్మకు పురుడు పోయడం ఒక ఎత్తయితే, పుట్టిన శిశువుకు వైద్యం చేయడం మరో ఎత్తు. ఈ వైద్యశాలలో మొదటి అంతస్తులో శిశువులకు కేటాయించారు. అంటే నెలల తక్కువగా పుట్టిన శిశువులకు, బలహీనంగా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఇక్కడ ప్రత్యేకమైన చికిత్స చేస్తారు. శిశువులకు వెచ్చదనాన్ని కల్పించే పరికరాలు సైతం అందుబాటులో ఉన్నాయి. ఘోషాసుపత్రి అంటే మాతా,శిశువుల స్వర్గంగా ఒకప్పుడు భావించేవారు. ఇప్పుడు అది నరకంగా మారింది. శిశువులకు చికిత్స చేస్తున్నప్పుడు తల్లులను అనుమతించరు. తల్లులు వైద్యశాల ప్రాంగణంలో ఉండాల్సిందే. అవసరమైనప్పుడు తల్లులను లోపలికి పిలుస్తారు. శిశువులకు పాలు ఇవ్వాల్సి వచ్చినప్పుడు, లేదా తల్లి అవసరం అయినప్పుడు వారికి పిలుపు వస్తుంది. అంతవరకు తల్లులు వెలుపలే కాలక్షేపం చేయాలి. ఇక్కడే అసలు సమస్య ఉంది. సాధారణంగా శిశువుల చికిత్స విభాగంలో సిబ్బంది మూడు షిఫ్ట్‌లలో పని చేస్తారు. ఉదయం షిఫ్ట్ సిబ్బంది జాగ్రత్తగా తమ విధులను నిర్వహిస్తారు. ఎందుకంటే ఆ షిఫ్ట్‌లో వైద్యులు ఉంటారు. వైద్యులు వెళ్ళిపోగానే అసలు కథ మొదలు అవుతుంది. అంటే మధ్యాహ్నం, సాయంత్రం షిఫ్ట్‌లలో ఉండే సిబ్బంది అంతా మా ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. వారు తల్లుల అవమానించడం, తీసిపారేయడం, ఛీత్కరించడం వంటివి చేస్తున్నారు. తల్లులను కసిరిపారేస్తున్నారు. నోటికి



వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అయినాసరే తఆ తల్లులకు మరో గత్యంతరం లేదు. ఎందుకంటే ఒకవైపు పేదరికి, మరోవైపు కన్న పేగు వారిని అక్కడ కట్టిపడేస్తోంది. ఎవరైనా తల్లి కాస్తంత చొరవ చూపి సిబ్బందిని ప్రశ్నిస్తే వారికి బెదిరింపులే.

**కెజిహెచ్‌కు తీసుకెళ్ళండి!**

ప్రశ్నించిన తల్లులకు సంబంధించిన శిశువులకు సరైన చికిత్స అందదు. శుభ్రత కూడా చేయరు. తల్లులకు నేరుగా బెదిరింపులే. చెప్పినట్లు వినకపోతే కేజీహెచ్‌కు పంపించి వేస్తామని హెచ్చరిస్తారు. అంతేకాదు శిశువు అవసరాలకు స్పందించరు. కేజిహెచ్‌తో సమానమైన సౌకర్యాలను ఘోషాసుపత్రికి కల్పించారు. ఘోషాసుపత్రికి మించిన సౌకర్యాలు మరెక్కడా లేవు. అటువంటిది కేజిహెచ్‌కి పంపిస్తామంటే ఈ నిరుపేద తల్లులకు నరకమే. ఎందుకంటే విశాఖలో వైద్యమంటే, అక్కడ ఉండటమంటే సామాన్యమైన విషయం కాదు. ఆ ఒక్క బలహీనతతో సిబ్బంది తల్లులను తమకు నచ్చినట్లుగా ఆడిస్తున్నారు.

**ఎవరూ పట్టించుకోరు!**

జిల్లా కేంద్రంలో, నగరం నడిబొడ్డులో ఘోషాసుపత్రిలో ఇంత బహిరంగంగా మాత,శిశు మానసిక వేదన కొనసాగుతున్న పట్టించుకునే నాధుడు లేడు. తల్లులు ఉసురు తీస్తున్నారు. శిశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తల్లులు మౌనంగా రోదిస్తూ పడుంటున్నారు. వైద్యాధికారులు గాని, ఇతర అధికారులుగాని, పాలకులు గాని, ప్రజాప్రతినిధులు గాని ఏ ఒక్కరూ కూడా ఈ సమస్యపై దృష్టి సారించడం లేదు. సమీక్షా సమావేశాలు మాత్రం అత్యంత అద్భుతంగా జరుగుతాయి. అధికారుల కాకిలెక్కలకు పాలకులు, ప్రజాప్రతినిధులు శభాష్ అంటూ చప్పట్లు కొడతారు. సమోసాలు, తేనీరు సేవించి ఎవరు దారిన వారు వెళ్ళి పోతారు. అహా, ఓహో అనుకోవడమే. అంతేతప్ప ఏ ఒక్క సందర్భంలోను ముందుస్తు సమాచారం లేకుండా ఒక్కసారి ఘోషాసుపత్రి ప్రాంగణంలో చెట్ల నీడలో పడరాని పాట్లు పడుతూ, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కళ్లల్లో కన్న ప్రేమను చూపిస్తూ, ఆర్తిగా... అత్రంగా తమ శిశువులు ఉండే మొదటి అంతస్తువైపు చూస్తూ ఆ గాజుకల్లల్లో ఎక్కడ లేని సహనాన్ని ఎప్పుడు కప్పుడు తెచ్చుకుంటూ నిస్సహాయంగా, నిర్వేదంగా ఉన్న ఏ ఒక్క తల్లి దగ్గరికి వెళ్ళినా అసలు కథ తెలిసిపోతుంది. ఫైళ్ళలో ఉండే ప్రాణం లేని కాగితాలపై ఉన్న అంకెల గారడీ కాదు, కన్నతల్లి కళ్లల్లోంచి ఆ హృదయం పడే వేదనను గమనిస్తే చాలు. అది జరిగిన నాడు ఘోషాసుపత్రి ఏర్పాటుకు సార్ధకత లభించినట్లే. అలాంటి అధికారుల కోసం, పాలకుల కోసం, ప్రజాప్రతినిధులు కోసం ఆ నిరుపేద తల్లులు ఒళ్లంతా కల్లు చేసుకుని ఎదురు చూస్తున్నారు.

## కీర్తిశేషులు దివాకర్‌కు నివాళులర్పించిన కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మర్రిపాలెంలో గల స్వగృహం నందుకు వెళ్ళి రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ఎనలేని కృషి చేసిన పక్కి దివాకర్ మరణం తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎస్‌వికె కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ

### -జుట్టు కావ్యకు ఎంపిసిలో 470, మార్కులకు గాను 462, కార్తికేయ 458, లలితకు 452 మార్కులు

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్‌వికె కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ ఎస్‌వికె కళాశాల చైర్మన్ వంశీకృష్ణ యాదవ్ విద్యార్థినీ విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌వికె కళాశాలలో నాణ్యత గల బోధన అత్యున్నత ఫలితం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ను స్టాఫ్‌ను కొనియాడారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 90శాతం పైగా ఎస్‌వికె విద్యార్థులు ఉత్తమ ఫలితాల్లో సాధించడంతో పాటు ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారని అన్నారు. ప్రసాద్ 447, మౌనిక 446, సాయిలక్ష్మి 442, స్వాతి 440, చరణ్ 439, దినేష్ 429, హైమ 419, భారతి 416 మార్కులు సాదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె సత్యనారాయణ, ప్రసాద్, కామేశ్వరరావు, మధు, పద్మ, చైతన్య,నవీన్, శేషగిరి,తరుణ్, ఇంద్ర ప్రియ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ ఫిర్యాదుల అథారిటీ ప్రజలకు ఎంతో భరోసా

### హెచ్‌ఆర్‌సి కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్

జగదాంబ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



పోలీస్ కంప్లైంట్ అథారిటీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మానవ హక్కుల కౌన్సిల్ (హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర క్యాదర్శి మంత్రి శ్యాంప్రసాద్ కోరారు. జిల్లాస్థాయి పోలీస్ కంప్లయింట్ అథారిటిలను రాష్ట్రప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అథారిటీ వలనపోలీసు అధికారుల వలన ఎవరికైనా సరైనన్యాయం జరగకపోయినా, దర్యాప్తు ఇలా అనేక అంశాల్లో ఫిర్యాదు చేసి బాధితులు లబ్ధిపొందవచ్చునని అన్నారు. నగరంలోని రామ్‌నగర్‌లో గల సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ ఫిర్యాదుల అథారిటీ సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. పోలీస్ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడిన, ప్రాథమిక, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే ప్రజలు పోలీస ఫిర్యాదుల అథారిటీలో ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. పోలీసుల సేవల్లో బాధితులకు ఎవరికైనా అన్యాయం జరిగిన అథారిటీ దృష్టికి తీసుకెళ్ళవచ్చునని తెలిపారు. విశాఖపట్నం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు పోలీస్ ఫిర్యాది అథారిటీని ప్రభుత్వం నియమించిందని మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. అథారిటీ చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి ఎ.వరప్రసాద్, సభ్యులుగా రిటైర్డ్ డిఎస్పీ రంగరాజు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రజనీ కాంత్ రావు, శ్రీకాకుళం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పి.జగన్‌మోహన్‌రావులను ప్రభుత్వం నియమించినట్టు చెప్పారు. అధేవిధంగా రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా ఏడు జిల్లాలకు, గుంటూరు జిల్లా కేంద్రంగా ఐదు జిల్లాలకు, కర్నూలు జిల్లా కేంద్రంగా 8 జిల్లాలకు పోలీస్ కంప్లైంట్ అథారిటీలను రాష్ట్రప్రభుత్వం నియమించిందని చెప్పారు.

## మదిని దోచిన మధుర గీతాలు

జగదాంబ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



సాయిశ్రీ స్వర సంగీత సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ 'ఈవేళలోనీవు ఏంచేస్తు ఉంటావు' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీత ప్రియులను ఓలలాడించింది. జయ జయ శుభకర, కళ్ళల్లోకళ్లుపెట్టిచూడు, మధురమే సుధాగానం, పచ్చబొట్టేసినా, జాబిల్లిరావే, పరువం వానగా, సుప్రీంహీరో, భలే భలే మగాడివో వంటి ప్రజాదరణ పొందిన సినీ గీతాలు గాయనీ గాయకులు ఆశమధు, రైల్వేరమణ, గుణశ్రీ, ఎమ్మెస్ మాధ్, ఎస్ఎస్ఎన్ రాజు, లోకేష్, మల్లికాచైదరి,మహ్మద్‌ఖాన్, లయ, గీత, ఆంజనేయరెడ్డి, రాజారావు, రామ్‌కుమార్, జాస్మిన్, గౌరి, డి.అప్పారావు, వెంకటేష్‌నాయుడు, రాము, దేవదాసులు ఆలపించారు. మందుగా విశాఖసంగీత కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, సంస్థ అధ్యక్ష/రాలుఎం.ఆశామధు,కోశాదికారి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి 'అపుస్మా' అభినందనలు

ఆరిలోవ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



అపుస్మా (ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రామచంద్రారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీగా అమరావతిలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయనను అయ్యన్న విద్యాసంస్థల తరపున అపుస్మా రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ (ఐటీ విభాగం) డాక్టర్ ఖాశీం అభినందనలు తెలిపి జ్ఞాపిక అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ దేవానందరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.తులసీవిష్ణు ప్రసాద్, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎం.బి.ఎస్. శర్మ, రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, జోన్- రీజనల్ ప్రెసిడెంట్ టి. మధు, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.వి.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ఆరిలోవ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త




స్థానిక 10వ వార్డు పరిధిలోగల రవీంద్రనగర్ ఆఖరి బస్టాండ్, సేవా స్ఫూర్తి భవన్ వద్ద గురువారం సేవా స్ఫూర్తి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానే దోహదనడతాయని, సామాజిక సేవలోనే సంతృప్తి లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి సభ్యులు, గ్రామ సంఘం పెద్దలు వి.శ్రీనివాసరావు, ఎపి పాత్రుడు, సంఘం అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుంచంగిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అమర్నాధ్

అనకాపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం కుంచంగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం ప్రారంభించారు. ఈ గ్రామంలో నాడు నేడు పథకం కింద 23 లక్షల రూపాయలతో నిర్మించిన మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రాంగలివానిపాలెంలో 10.43 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను మంత్రి అమర్నాధ్ ప్రారంభించారు.

## 30న యోగా ఉత్సవం

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఈనెల 30వ తేదిన బీచ్‌రోడ్డులో యోగా ఉత్సవం నిర్వహిస్తామని యోగా చైతన్య సంస్థ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. ఆశీలమెట్ట శ్రీనగర్‌లో గల ఎన్‌ఆర్‌ఐ కళాశాలలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఏటా జూన్ 21న కేంద్రం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఇంకా 52 రోజుల గడువు వుంది అన్నారు. ప్రజలు శరీరకంగానూ మానసికంగానూ ప్రశాంతంగా జీవనం గడపడానికి ఈ కార్యక్రమం తలపెట్టాము అన్నారు. ఉదయం 6 గంటలకు యోగా ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. 9 గంటలకు సాగరికలో సెమినార్ వుంటుంది అన్నారు. సంస్థ ఉపాధ్యక్షుడు రవీంద్రనాథ్ మాట్లాడుతూ కోవిడ్ తరువాత ప్రపంచ ప్రజలు యోగా సాధన చేస్తున్నారు అని తెలిపారు. యోగా ద్వారా రోగ నిరుధక శక్తి పెరుగుతుంది అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఏటా ప్రపంచ యోగా దినోత్సవం బాగా జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది ప్రజలు పాల్గొంటారు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 11ప్రాంతాల్లో ఉచిత యోగా తరగతులు జరగుతున్నాయి అన్నారు. మీడియా సమవేశంలో సంస్థ కార్యదర్శి నాగిరెడ్డి ప్రతినిధులు రవి తదితరులు పాల్గొన్నారు.

## రచయిత కొయ్య హరిహరరెడ్డికి డా.సి.నారాయణరెడ్డి సాహిత్య కళానిధి నేషనల్ అవార్డు ప్రదానం

జగదాంబ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర విశాఖ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది. రచియత, కవి, నటులు, గాయకులు కొయ్య హరిహరరెడ్డి సాహిత్య సేవలను గుర్తించి డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్యకళానిధి నేషనల్ అవార్డు-2023ను అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ప్రదానం చేసింది. అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో తెలుగు సాంస్కృతిక మహోత్సవం- 2023 హైదరాబాద్ తెలుగు పొట్టిశ్రీరాములు యూనివర్శిటీ వేదికగా ఈనెల ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో విశాఖకు చెందిన ప్రముఖ న్యాయవాది, రచయిత,కవి, నటులు, గాయకులు కొయ్యహరిహరరెడ్డి సాహిత్యసేవలను గుర్తించి ఈ అవార్డును ప్రకటించింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కమిషన్ బిసి చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహనరావు చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. గౌరవ జ్ఞాపిక, పతకము, ప్రశంసాపత్రం బహుకరించారు. ఈ సభా కార్యక్రమంలో గౌరవ అతిధులుగా రిటైర్డ్‌జిల్లాకలెక్టర్, తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.లక్ష్మీకాంతం, రిటైర్డ్ జడ్జిమూర్గుల మధుసూదన్, ప్రత్యేక ఆహ్వానితులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ, ప్రముఖ నవలారచయిత్రి కె.వి.కృష్ణకుమారి, అఖిలభారత తెలుగ సాంస్కృతిక సమ్మైె జాతీయకార్యదర్శి డా.గణగళ్ళ విజయ్‌కుమార్ హాజరై కొయ్య హరిహరరెడ్డికి ఆశీస్సులు పలికారు.

## పది అడుగులు నడవలేని జగన్‌రెడ్డి, చంద్రబాబును ముసలితనం అని మాట్లాడడం విచిత్రం

### బుద్దా నాగజగదీశ్వరరావు

అనకాపల్లి, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనంతపురం నార్పల బహిరంగ సభలో ముక్కుపచ్చలారని విద్యార్థి విద్యార్థినులు ముందు విద్యాదీవెన సదస్సులో తీవ్రమైన మానసిక ఒత్తిడిలో వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మాట్లాడడం ఇతని యొక్క దిగజారుడుతనానికి నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. నాడు ఎన్నికల్లో గెలవడానికి కోడికత్తి, వివేకానంద రెడ్డి హత్య, పింక్ డైమండ్, అమ్మని చెల్లిని దయాదులను కూడా ఊరు, వాడా తిప్పి అబద్దపుప్రచారాలతో ప్రజలను నమ్మించే విధంగా ఆచరణ సాధ్యంకాని హామీలను గుప్పించి , తీరా అధికారానికి వచ్చిన తర్వాత తల్లి విజయమ్మను చెల్లిషర్మిలను ఆర్థికంగా రాజకీయంగా వెన్నుపోటు పొడిచి రాష్ట్రంలో లేకుండా తెలంగాణ రాష్ట్రానికి తరిమివేసిన జగన్‌రెడ్డి వెన్నుపోటుల గురించి మాట్లాడడం గురువింద గింజ గుర్తుకొస్తుందని నాగజగదీష్ అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసు సిబిఐ దూకుడు పెంచడంతో ప్రజల దృష్టి మరల్చడానికి రోజుకొక శాఖపై సమీక్షలుచేస్తు పబ్బం గడుపు కుంటున్నారని, ప్రభుత్వ సొమ్ముతో వాలంటీర్ల ద్వారా గృహ సారధులు ద్వారా ఇంటింటికి తిరిగి నన్ను నమ్మండి స్టిక్కర్లు అంటించుకునే స్థాయికి దిగజారిన నీవు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక హక్కులేదని అన్నారు. చంద్రబాబు లోకేష్ సభలకు ప్రత్యక్షంగా వేలాది మంది గంటలు తరబడి నిరీక్షిస్తు సభలను జయప్రదం చేస్తుంటే ఓర్వలేక రాళ్ళుదాడి చేయించడం అక్రమ కేసులు బనాయించడం నీ క్రిమినల్ నైజానికి నిదర్శనమని నాగజగదీస్ ఘాటుగా విమర్శించారు. విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు దాడిజగన్ పార్లమెంట్ టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు పిట్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం

అనకాపల్లి, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



తగరంపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమిటీ అధ్యక్షులు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లె సూరిబాబు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. అభివృద్ధిపనులు చేయడం కోసం పలు అంశాలు తీర్మాణం చేశారు. ఆసుపత్రి ఆవరణ ఎత్తుపెంచాలని, ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి మొత్తం చెదల నివారణ చేపట్టాలని, దోమలు రాకుండా కిటికీలకు మెస్‌లు ఏర్పాటు, రోగుల గదులకు ఎయిర్ కండిషనర్ పెట్టించాలని తదితర సమస్యల పరిష్కారం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ధర్మారావు, డాక్టర్ రమేష్ నాయుడు, తగరంపూడి సర్పంచ్ యాదగిరి అప్పారావు, తగరంపూడి సర్పంచ్ యాదిగిరి అప్పారావు, సీతానగరం సర్పంచ్ సుంకర చంటిబాబు, జంపన శివాజీవర్మ, ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, బోర్డు మెంబర్లు వైసిపి నాయకులు ఆసుపత్రి సిబ్బంది సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మపాలలో ఇంటింటికి కొళాయిలను ప్రారంభించిన మంత్రి అమర్నాధ్

విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



జల జీవన్ మిషన్‌లో భాగంగా కోటి 51 లక్షల రూపాయలతో తుమ్మపాల గ్రామంలో చేపట్టిన ఇంటింటికి కొళాయిలు కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొళాయిల ద్వారా నీటి సరఫరా కోసం 200 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఇప్పటికే నిర్మించారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌తోపాటు ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ మట్టు ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను మంత్రి అమర్నాధ్ ప్రారంభించి, ఈ సందర్భంగా మంత్రి అమర్నాధ్‌ను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు సత్కరించారు.

## భగీరథ మహర్షి కృషి పట్టుదల ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టినప్పుడు విజయం సాధించే వరకు కృషి పట్టుదలతో పనిచేయాలని భగీరథ మహర్షి నుంచి మనం తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో ఆయన జ్యోతి వెలగించి భగీరథ మహార్షికి అంజలి ఘటించారు. భగీరధుడు తపస్సుతో పాటు ఎన్నో ప్రయత్నాలు చేసి గంగను భూమికి తీసుకువచ్చారని తెలియజేశారు. అదేస్ఫూర్తితో సమాజానికి మేలు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నగర కుల యువత అభివృద్ధికి వృత్తి విద్య శిక్షణా తరగతులుఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను పొంది అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు రాష్ట్ర నగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం రాజేష్‌కుమార్ మాట్లాడుతూ భగీరధుని వృత్తాంతాన్ని వివరించారు. నగర కులాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ కు మార్పు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి పి వెంకటరమణ, వైస్ జడ్పీసి భీశెట్టి వరాహ సత్యవతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె రాజేశ్వరి, ఉమ్మడి విశాఖ జిల్లా నగర సంఘ అధ్యక్షులు గుర్రం నూకరాజు, నగర నాయకులు, నక్కా రాంబాబు, నక్కా పెంటయ్య గుర్రం నాగరాజు ఏబిసిడబ్ల్యూఓలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ ఉన్నతికి సహకరించి స్వర్గప్రాప్తి పొందిన వారికి వివేకానంద సంస్థ పిండ ప్రదానం

జగదాంబ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



వివేకానంద సంస్థ ముఖ్య వ్యవస్థాపకులు సంస్థకు సహాయ సహకారాలు అందించి,సంస్థ ఉన్నతికి తోడ్పడిన మహానీయులు, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్, వివేకానంద సంస్థకు ఎళ్ళవేళలా సహాయ సహకారాలు అందించి, సంస్థకు అనుబంధంగా చేయూతనిచ్చి, సంస్థ విజయాల్లో పాలుపంచుకున్న సంస్థగౌరవ సభ్యులు కీర్తిశేషులు డిఎస్ అగర్వాల్‌కి, కీర్తిశేషులు ఎం.ఎస్‌హక్, సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ అచ్చిరాజు, ప్రముఖ సంఘసేవకులు స్వర్గీయ సూరాడ సత్తయ్యకు, స్వర్గీయ మల్లశివకి, కె.రామారావుకు గంగానది పుష్కరాల్లో కాశీలో వారందరికి పిండప్రదానం చేస్తున్న సంస్థ సభ్యులు, వారి ఆత్మకుశాంతి చేకూరాలని సంస్థ సభ్యులు ప్రార్థించారు.

## 30న విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ ఫొటోగ్రఫీ తరగతులు

జగదాంబ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త

విశాఖ కెమెరాక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 30వతేదీ ఆదివారం సమ్మర్ ఫోటోగ్రఫీ తరగతులను నిర్వహించనున్నట్టు కెమెరాక్లబ్ ప్రతినిధులు బికె అగర్వాల్, ప్రభల్ మహంతి తెలిపారు. దీనిలో భాగంగా ఫోటోగ్రఫీ చరిత్ర, డిజిటల్ కెమెరాలు,లెన్స్‌స్, ఎక్స్‌పోజర్, రిఫ్లెక్టర్ల వాడకం, ఫోజింగ్, షూటింగ్ అవైలబుల్‌లైట్, ఎక్సెటెన్సివ్‌లీ పై అవగాహన, ప్రతి విషయంపై ప్రాక్టికల్ తరగతులను మోడల్స్‌తో ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు ప్రతి ఆదివారం శిక్షణ తరగతులుంటాయని తెలిపారు. ప్రతి బ్యాచ్‌కు నాలుగు తరగతుల శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్‌ను అర్థం చేసుకోవడమే అర్హతగా భావించి సొంత కెమెరా కల్గి ఉండాలన్నారు. ఈ శిక్షణ తరగతులను మెంటార్ బి.కె.అగర్వాల్ బీచ్‌రోడ్డులో అవామహల్, విశాఖపట్నంలో నిర్వహిస్తారు. శిక్షణా తరగతుల్లో పాల్గొనదలచిన వారు 12 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాలవరకు వయసు కల్గిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు బి.కె.అగర్వాల్ సెల్:9246623460/ 9849166060లో సంప్రదించాలని కోరారు.

## నేడు తాణాంకు పరిశ్రమల శాఖా మంత్రి రాక

పరవాడ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించడానికి రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్‌నాథ్ శుక్రవారం తాణాం గ్రామానికి వస్తున్నారని జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాణాంలో 2 కోట్ల ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారని అలాగే గ్రామంలో జలజీవన్ మిషన్‌లో 90 లక్షల రూపాయలతో నిర్మించే వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. మైలాన్ పరిశ్రమ యాజమాన్యం 1 కోటి 15 లక్షల రూపాయలతో నిర్మించిన మిని కళ్యాణమండపంను కూడా మంత్రి అమర్ నాధ్, ఎంపి సత్యవతి ,ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎంఎల్‌సి వరుదు కళ్యాణిలు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండలంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని కోరుతున్నామని అన్నారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MARFATIA MUSTAFA BURHANI, S/o Bakir Marfatia, R/o 3-77/10, AL-Burhan Mansion, Mubarak Colony, Yendada, Vizag changing my name from Marfatia Mustafa Burhani to Mustafa Bakir Marfatia S/o Bakir Marfatia henceforth being called as MUSTAFA BAKIR MARFATIA for all purposes.

(Ro.No. 4075)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996

## పర్యాటక అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



అరకులోయ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. గురువారం అరకులోయ మండలంలో పర్యటించిన ఆయన పద్మాపురం గార్డెన్ లో నిర్మిస్తున్న ట్రీ హట్స్, కొత్త వలస హెచ్ఎన్‌టిసిలో నిర్మిస్తున్న కాటేజీల నిర్మాణపు పనులను పరిశీలించారు. కాగా కాటేజీల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఈ సందర్భంగా ఈవో అధికారులను ఆదేశిం చారు. అలాగే చాపరాయిగెడ్డ సుందరీకరణ పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణపు పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని చెప్పారు. నాణ్యమైన నిర్మాణ సామగ్రి ని వినియోగించాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ డిఇ సుబ్బారావు, మ్యూజియం మేనేజర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ.అభిషేక్ పాల్గొన్నారు.

## సీతం ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం

మాధవధార, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



స్థానిక గాజులరేఖ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కొండక రకం గ్రామంలో నాలుగు రోజులపాటు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మరో మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ కార్యక్రమం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సతేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రెండవ రోజు శిబిరంలో భాగంగా హైస్కూల్ పరిసర ప్రాంతాలను 50 మంది ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లు శుభ్రం చేశారు. మూడవరోజు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉచితంగా దంత వైద్య పరీక్షలు ఘోషా ఆసుపత్రికి చెందిన డా.పి.దివ్య దీప్తి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాలుగో రోజు శిబిరంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కొండకరకం గ్రామ ప్రజలకు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఎన్.ఎస్.ఎస్. వాలం టీర్లను సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్ అభినందించారు.



## ప్రజ్ఞను వెలికితీయడమే ఏకైక లక్ష్యం

మాధవధార, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచారిచే 1977లో న్యూ కాలనీలో ప్రారంభిం పబడిన బాలభాను విద్యాలయం మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ జగద్గురుపీఠ అంతర్జాతీయ భౌగోళిక అధ్యక్షులు జగద్గురుపీఠం వారి సత్ సంకల్పంతో మురళీ నగర్ నార్త్ ఎక్స్ టెన్షన్‌లో సకల సదు పాయాలతో స్వంత భవనంలో 1996 ఏప్రిల్ 28వ తేదీ నుండి విద్యా బోధన ప్రారంభించారన్నారు. నేటికి 27సం.లను పూర్తిచేసుకుని 28వ సం..లోకి అడుగిడుతున్న సందర్భంగా పాఠశాల చైర్మన్ సి.హెచ్.ఎస్, ఎన్.రాజు విద్యార్థులకు విద్యనేర్చుకొనుటలో ఉత్సాహాన్ని ఇనుమడింప చేసే ఆధునిక విద్యావిధానాన్ని అబాకస్ వంటి నూతన ప్రక్రియలతో విద్యా విధానాలతో పిల్లలలో నిక్షిప్తంగా నున్న ప్రజ్ఞను వెలికితీసి తీర్చిదిద్దటమే తమ ఏకైక లక్ష్యంగా తెలియజేశారు. కరస్పాండెంట్ బి.ఆర్.కే. రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధనతో పాటు పిల్లలను ఉత్తమ పౌరులుగా సమాజానికి తమవంతు సేవ చేయుటకు తగిన సంస్కారాలు అందింపబడుచున్నా యని తెలిపారు. ప్రిన్సిపాల్ శుభశ్రీ ఈసందర్భంగా మాట్లాడుతూ బాలభాను విద్యాలయం క్రమ శిక్షణ కు మారుపేరు అని పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇంకా ఎన్నో రంగాలలో తమ ప్రతిభను చూపిస్తూ, సమాజ సేవకు తమవంతు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. కమిటీ సభ్యులు కె.సిహెచ్. గురు ప్రసాద్ మాస్టర్ కంభంపాటి పార్వతీ కుమార్ విద్యాలయ అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియా డారు. కమిటీ సభ్యులు సి.హెచ్.సత్యదేవ్ విద్యాలయ అభివృద్ధి కార్యక్రమ విషయంలో వచ్చిన అవకా శం మాస్టర్ ఇ.కే తనకు అందించిన అదృష్టంగా భావిస్తున్నానని హృదయపూర్వకంగా తన సంతోషాన్ని వెలిబుచ్చారు. యు.సి.హెచ్.బి.వర్మ, పార్వతీ బాలభాను విద్యాలయ పురోభివృద్ధికి తమవంతు కర్తవ్యా న్ని, బాధ్యతలను నిర్విరామంగా కొనసాగిస్తామని ఆనందంగా ప్రకటించారు. వైస్ ప్రిన్సిపాల్ మనో రమణి బాలభాను విద్యార్థుల యోగక్షేమాలు, శ్రేయస్సులే తమకు లక్ష్యమని తెలిపారు.

## ఆడిట్‌పై ఒకరోజు ఓరియంటేషన్ తరగతులు






నక్కపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ సమగ్రశిక్షా ఆధ్వర్యంలో పాఠశాల విద్యారంగంలో విప్లవా త్మకమైన సంస్కరణలు చేపడుతున్న నేపథ్యంలో భాగంగా ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు నక్కపల్లి మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చినదొడ్డిగల్లు హైస్కూలులో మండలవిద్యా శాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఒకరోజు ఓరియంటేషన్ తరగతులను నిర్వహించారు. పాఠ శాలల్లో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు అమలు, నిర్వాహణ తీరును పరిశీలించడానికి ప్రధానో పాధ్యాయులు, ప్రిన్సిపాల్‌ల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు కమిటీల చేత తనిఖీ చేయించడం జరుగుతుంద ని ప్రసాద్ తెలిపారు. పాఠశాల పనితీరును వీరు వివిధ అంశాలలో పరిశీలించడం జరుగుతుంద న్నారు. పాఠశాల పనితీరు మూల్యాంకనం ద్వారా సమస్యలను గుర్తించి పాఠశాలల అభివృద్ధికి మెరు గుపరుచుకోవడానికి ఇది దోహదపడుతుందన్నారు. పాఠశాలల్లో ఉన్న లింగ అసమానతలను తగ్గించడం, బాల్యవివాహాల నిర్మూలన, మధ్యలో బడిమానివేసిన పిల్లలను బడిలో చేర్పించడం వంటి వివిధ అంశాలపై పనితీరు మూల్యాంకనం ద్వారా గుర్తించి వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంద న్నారు. తల్లిదండ్రులు కమిటీ సభ్యులకు, తల్లిదండ్రులకు, పాఠశాలలో బోధన బోధనేతర సిబ్బందిలో జవాబు దారీతనాన్ని పెంపొందించడానికి ఇది దోహదపడుతుందన్నారు. దీనిలో భాగంగా 77 అంశాలతో కూడిన ఒక యాప్‌ని రూపొందించడం జరిగిందని, పాఠశాలల సమగ్ర సమాచారాన్ని ఆ యాప్‌లో ప్రధానోపాధ్యాయులు విధిగా పూర్తిచేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు పి.వి.సన్యాసినాయుడు రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.వి.అప్పారావు, కృష్ణ మోహన్ పుష్పరాణి, ప్రతాప్ కె.జి.బి.వి. ప్రిన్సిపాల్ వై.త్రివేణి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సి.ఆర్.పిలు డి.అప్పారావు, అప్పల నాయుడు, దేవి, జ్యోతి, గంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు ప్రారంభం

నక్కపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో గురువారం ఉదయం నుంచి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరా ధనోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయంలో వున్న గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ మూర్తు లకు అర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన వంటి ఆ కార్యక్ర మాలు చేపట్టి, ధూప, దీప నైవేద్య నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. నక్కపల్లిలో వున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల కు కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఉత్స వాలు వచ్చే నెల ఆరోతేదీ వరకూ జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు.

## శ్రీ కాళీమాత శక్తిపీఠం ఏర్పాటు

గొలుగొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండలంలోని చీడిగుమ్మల ఎర్రవరం గ్రామాల మధ్యలో శ్రీ కాళీమాత అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ కాళీమాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద పండితులు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. పీఠాధిపతి శ్రీ పీఠాధిపతి హాజరయ్యి ప్రత్యేక పూజలు జరిపించి ప్రారంభో త్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న కాళీమాత ఆలయంలో గురువారం నుండి అమ్మవారి దర్శనం, భక్తుల ఆలయ నిర్వాహకు లు తెలిపారు. భక్తులకు అందుబాటులో కాళీమాత అమ్మవారి దర్శనం ఉంటుందని, నిత్యం ప్రత్యేక పూజలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేసి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.

## 11 క్వాటర్ బాటిల్స్‌తో వ్యక్తి అరెస్ట్

గొలుగొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శరభన్నపాలెం కూడలి వద్ద గురువారం ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా 11 క్వాటర్ బాటిల్స్‌తో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. సిబ్బం ది నిర్వహిస్తున్న సాధారణ తనిఖీలో భాగంగా శరభన్నపాలెం కూడలి వద్ద కొయ్యూరు మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన సద్దా వెంకటరమణ వద్ద 11 బాటిల్స్ లభ్యమయ్యాయని అన్నారు. వెంటనే బాటిల్‌తో సహా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని అన్నారు. రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



నక్కపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని చుక్కల వాణి లక్ష్మీపురం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం వేసవని దృష్టిలో ఉంచుకొని చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక రామా లయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ భర్త కర్రి రాజబాబు చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఆయనతోపాటు సచివాలయం కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్మూలనపై దృష్టి పెట్టండి... జిల్లా పంచాయితీ అధికారి శిరీషా రాణి

నక్కపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త




గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలనపై పంచాయితీ నిర్వ హణ సిబ్బంది దృష్టి పెట్టాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి సూచించారు. గురువారం నక్కపల్లి చెత్త నుండి సం పద తయారు చేసే కేంద్రం వద్ద ఉన్న ట్రైనింగ్ సెం టర్‌ను ఆమె పరిశీలించారు. ఈ మేరకు గ్రామాల వారీగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణలతో చర్చించారు. ప్రధా నంగా గ్రామాల్లో సంపద కేంద్రాలు నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా చెత్త కనిపించిన ఫిర్యాదులు వచ్చిన క్షమించేది లేదని ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయితీలకి ఈ ట్రైనింగ్ సెంటర్ నుంచి శిక్షణ ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మరి కొంతమందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ కేంద్ర నిర్వహణ విషయం సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని ఈవో పివిపి రాజశేఖర్‌కు ఆదేశించారు. కార్యదర్శి మజ్జి శ్రీను ఉన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో స్థానిక కించాయిపుట్టు పంచాయితీ మినుముల పుట్టు గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ పార్టీ సీనియర్ నాయకులు, కిముడు గాసిరాం, అరబీరు జగబంధు, సుజన కోట ఎంపీ టీసీ, మజ్జి సుబ్బలక్ష్మి, సచివాలయ కన్వీనర్, తిరుపతిరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి సుబ్బారావు కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కిడారి పరామర్శ

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కిలగడ గ్రామంలో ఎల్ఐసి సుబ్బారావు ఆయన సతీమణి బుధవారం జరిగిన కార్ యాక్సిడెంట్‌లో మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ కిలగడ గ్రామంలో చేరుకుని సుబ్బారావు ఆయన సతీమణి భౌతిక కాయాన్ని పూలమాల వేసి ఘననివాళి అర్పించిన అనంతరం సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి స్వయానా అంతిమ యాత్రలో పాల్గొని ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావా లని సుబ్బారావు ఆయన సతీమణి మరణించడం చాలా బాధాకరమైన విషయమని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డంగి రామమూర్తి, స్థానిక సర్పంచ్ శివశంకర్, దారేల సర్పంచ్ పాంగి పాంగి పాండురంగ స్వామి, లక్ష్మపేట మాజీ సర్పంచ్ నారంజి ప్రసాద్, టీడీపీ నాయకులు మండి కిషోర్ కుమార్, కిల్లో లైకోన్ మురళి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలో గలమండల తహశీల్దార్ కార్యాలయం నుండి దుర్గగుడ గ్రామం వరకు జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం ఎంపీపీ అరిసెల సీతమ్మ వైసిపి పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల తహశీల్దార్ కార్యాలయం నుండి దుర్గ గూడ గ్రామానికి వెళ్లాలంటే వర్షాకాలంలో రహదారి బురద మాయంగా మారటంతో ప్రజలు ఆ రహదారి గుండా రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు గురి అయ్యే వారిని వారు అన్నారు. సీసీ రోడ్డు కావాలని వినతి పత్రం అందించడంతో జిల్లా పరిషత్ నిధులు రూ.5లక్షలు మంజూరు చేసి ఆ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభించడంతో దుర్గగుడ గ్రామస్తులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో సుజన కోట ఎంపిటిసి మాజీ సుబ్బలక్ష్మి వైసీపీ నేతలు జె.తిరుపతిరావు, జగబంధు, సన్యాసిరావు, పులిరాజు, దాసు, జయదేవ్, గ్రామ సచివాలయ కన్వీనర్ ఎస్.తిరుపతి రావు, పీత బాస్, గ్రామస్తులు బి.భీమన్న, ఎం.భీమన్న పడాల్, ఎస్.గణపతి, జి చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సమావేశం

చోడవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



ఆర్క్ ఆధ్వర్యంలో ఆర్క్ ప్రసాద్ అధ్యక్షతన ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు ముఖ్య అతిథిగా విశిష్ట అతిథిగా, ప్రధాన వక్తగా బ్రిందా సూపర్ స్పెషలిటీ హాస్పుటల్, క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ఆరిలోవ చీఫ్ డా.వంశీధర్ పాల్గొనగా క్యాన్సర్‌పై అవగాహన సమా వేశం ఏర్పాటు చేశారు. గ్రామీణ ఆదివాసీ ప్రాంతాల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఆర్క్, బ్రింధా కలిసి పని చేయాలని, క్యాన్సర్ రహిత సమాజం నిర్మించాలని అందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించు కోవాలని గ్రామా ల్లో చైతన్య శిబిరాలు నిర్వహించాలని డా.వంశీధర్ తెలిపారు. అడమ్స్ ఎస్.వెంకటరావు, డా.సతీష్, డా.అడవమ్స్, రిటైర్డు ఆర్‌జెడి తిరుపతి రావు, ఓఎ రమేష్, ఓఎ ఉమా మహేశ్వరరావు, గణేష్, ఇతరులు పాల్గొన్నారు. పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, పెద్దల చేతుల మీదుగా డా.వంశీధర్‌ని సన్మానించారు. డా.వంశీ ధర్‌ని ఆర్క్‌కు పరిచయం చేసిన డా.మనస్వీనికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపురు గంగులయ్య



చింతపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

పిడుగుపాటు వలన ఏజెన్సీ ప్రాంతాల్లో మర ణాలు అధికమవుతున్నాయని, ఇటువంటి అకాల అసహజ ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే మరణాల కారణంగా కుటుంబ పెద్దను కోల్పో యిన వారి కుటుంబ పరిస్థితి అగమ్య గోచరమని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపురు గంగులయ్య అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయితీ పోతురాజు గుమ్మలు గ్రామం లో ఈ నెల 21న పొలాల్లో పశువులు కాస్తూ అకారణంగా పిడుగు పాటు వలన మృతి చెందిన వంతల సంబు నాయుడు కుటుంబ సభ్యులను గురువారం కలిసి ఆయన పరామర్శించారు. మృతి చెందిన శంభు నాయుడు మరణానికి 5ని.లు జనసేన పార్టీ నాయకులు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు గిరిజన రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి విషాదంలో వున్న మీకు చేతనైన సాయం చేస్తామన్నారు. అకాలంగా కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి జనసేనపార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మం డల నాయకులు కిలో రాజన్ (జనసేనపార్టీ లీగల్ అడ్వైజర్), వంతల బుజ్జిబాబు, దేపూరి రాజు, సం దేశ్, చిట్టిబాబు, నాయక్, సూరిబాబు, ఐటి ఇన్ చార్జి అశోక్, హరిశ్, శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

## 2న ఆదివాసీ జెఏసి మండల సమావేశం

### రాష్ట్ర వైస్ చైర్మన్ మెట్టడం రాజుబాబు, జిల్లా కన్వీనర్ రామరావుదొర

చింతపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



వచ్చే నెల 2న ఆదివాసి జెఏసి చింతపల్లి మండల కమిటీ సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జిల్లా కన్వీనర్ రామరావు దొరలు గురువారం తెలిపారు. బోయవాల్మీకి, బెంతి ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి పూనుకొన్నదన్నారు. దానిలో భాగంగానే క్షేత్రస్థాయిలో ఆదివాసీలను ఐక్యం చేయాలని, తమ హక్కులు, చట్టాలు కాపాడుకోవడానికి, ప్రభుత్వాలు ఆదివాసీలకు చేస్తున్న దురాగతాలను ఎప్పటికప్పుడు త్రిప్పికొట్టడానికి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఏర్పడిందన్నారు. ఈ నెల 16 న, విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమా వేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర చైర్మన్‌గా విశ్రాంతి ఐఎఎస్ అధికారి డా.తమర్బ బాబురావు నాయుడుతో పాటు రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిందన్నారు. 28న, అల్లూరి సీతారామరాజు జిల్లా, 29న మన్యం పార్వతీపురం జిల్లా, 30న, శ్రీకాకుళం జిల్లా కార్యవర్గాల ఎన్నిక ఎంపిక జరుగుతుం దన్నారు. మే1నుండి మండలాల కార్యవర్గాలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మే 5,6,7లలో ఉభయ గోదావరి జిల్లాల (రంపచోడవరం, చింతూరు, పోలవరం) కార్యవర్గాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. తదుపరి పంచాయితీ, గ్రామ స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సంకల్పించామని, ఆదివాసీలంతా సహకరించాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేసిన పోలీసుశాఖ



చింతపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో వాహనాల వేగాన్ని నియంత్రించేం దుకు పోలీసు శాఖ గురువారం స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారులతో పాటు మండల కేంద్రంలోనూ ఇటీవల ద్విచక్ర వాహనాల ప్రమాదాలు అధికమయ్యాయి. ద్విచక్ర వాహనాల మితిమీరిన వేగం వలన పాదచారులు బెంబేలెత్తి పోతున్నారు. ఇటీవల ఆగివున్న ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం మితిమీరిన వేగంతో ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ నేపథ్యంలో కొద్ది నెలలు క్రితం చింతపల్లి పోలీస్ వారు అక్కడక్కడా వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పాత టైర్లతో స్థాపర్లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కొంతమంది ఆకతాయిలు వాటిని తొలగించారు. ఖాళీ డ్రమ్ములు ఏర్పా టు చేసినా వాటినీ తొలగిస్తున్నారు. వాహనాల వేగ నియంత్రణకు పరిష్కారం ఆలోచించిన అధికారులు స్పీడ్ బ్రేకర్స్ మంచిదనుకొని వాటిని శాశ్వతంగా ఏర్పాటు చేశారు. అయితే స్థానిక ప్రజా ఆరోగ్య ఆసు పత్రి, మెహర్ బాబా గుడి వద్ద మరో రెండు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రోగులకు ఉచిత రేషన్ పంపిణీ

చోడవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



చోడవరం గవర్నమెంటు హాస్పిటల్‌లో ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 20మంది టిబి రోగులకు ఉచితంగా రేషన్, ప్రొటీన్, ఆహార పదార్థాలు, 3 రకాల పప్పు దినుసులు, రాగి పౌడర్, ఆయిల్ పేకెట్స్ కొమ్ము శనగలు పంపిణీ చేశారు. అనంతరం టీబీ పేషెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పడమైందన్నారు. ఈ కార్యక్రమంలో డా.అప్పారావు, హాస్పిటల్ చైర్మన్ జ్యోతుల రమేష్, చోడవరం టిబి యూనిట్ సిబ్బంది ఐటిసిటి సిబ్బంది గవరవరం మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. గవరవరం మెడికల్ ఆఫీసర్ డా.బి.దమయంతి దేవి రేషన్ పంపిణీ చేశారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు పెంచాలి

### జిల్లా క్షయ నియంత్రణ అధికారి : డా.విశ్వేశ్వర నాయుడు



కూనవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న టీబీ కేంద్రాలలో క్షయ నిర్ధారణ పరీక్షలు పెంచాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.విశ్వేశ్వర నాయుడు తెలిపారు. గురువారం ఆయన కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెం టర్‌లోని టీబీ ల్యాబ్‌ను పరిశీలించారు. టీబీ కేంద్రాలలోప్రతీ రోజు క్షయ నిర్ధారణ పరీక్షలు పెంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే క్షయ రోగు లకు కావలసి మందులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. అలాగే వారు రెగ్యులర్‌గా మం దులు వాడుతున్నారా అనే సమాచారు వైద్య సిబ్బందితో పాటు టీబీ సూపర్ వైజర్లు తెలుసుకొని సమా చారం ఇవ్వాలని తెలిపారు. టీబీ రోగులు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలి పారు. టీబీ రోగుల సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు జిల్లా అధికారులకు కూడా ప్రతీ రోజు సమాచారం పంపించాలని తెలిపారు. అనంతరం టీబీ వార్డులోని రికార్డులు పరిశీలిం చడంతో పాటు ఇక్కడ చేస్తున్న పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ హెచ్‌వో కంసెల్టెంట్ డా.విగ్నేష్, వైజాగ్ డిటీసీ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డా.పి.పుల్లయ్య, హెడ్ నర్స్ బి.బొజ్జి, టీబీ సూపర్‌వైజర్లు రవ్వా రామాంజనేయులు, చిచ్చడిభారతి, టీబీ లాబ్ టెక్నీషియన్ కాకా సుబ్బారావు, ఎల్‌టీలు సోమన్న దొర, దేవిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## లోకోస్ యాప్‌పై విఓఏలకు శిక్షణా కార్యక్రమం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో గల వెలుగు కార్యాలయంలో 69 మంది విఓఏలకు డే –ఎన్ఆర్ఎమ్‌లో భాగంగా లోకోస్ యాప్‌పై శిక్షణ నిర్వహించినట్లు ఏపిఎం శివప్రసాద్ తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా సభ్యురాలి వ్యక్తిగత సమాచారం, సంఘం యొక్క సమాచారం ఎలా సేకరించాలి, విఓఏలు ఆ సమాచారాన్ని ఎలా పొందుపరచాలి అనే అంశాలపై శిక్షణ నిర్వహించామని ఆయన అన్నా రు. సిసిలు సత్యవతి, రమణబాబు, వీర్రాజు, పైడియ్యనాయుడు, ప్రసాద్, విఓఏలు పాల్గొన్నారు.



## గోడ పత్రిక ఆవిష్కరణ

ఎస్.రాయవరం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

మండలంలోని తీరప్రాంతమైన రేవుపోలవరం గ్రామంలో మే 8న జరిగే గ్రామ దేవత బంగా రమ్మతల్లి పండుగ మహోత్సవాల సందర్భంగా గురువారం ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ పండుగ సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహి స్తున్నట్లు సర్పంచ్ గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామా ల్లో క్రీడలు నిర్వహించడం, వాలీబాల్ పోటీల నిర్వహణకు గ్రామస్తులు ముందుకు రావడం సంతోషకర మైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేవు పోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామ స్తులు, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ పోస్టర్ ఆవిష్కరించిన డిఎంఅండ్ హెచ్ఓ

పాడేరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



వయో వృద్ధులు సహాయం కొరకు హెల్ప్‌లైన్ సేవలను ఉప యో గించుకోవాలని డిఎం అండ్ హెచ్ఓ జామాల్ భాష తెలి పారు. జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ 14567 పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచా రం, భావోద్వేగ సహాయం, తల్లిదండ్రులు– వృద్ధుల చట్టాలు, వ్యక్తిగత, కుటుంబ సమస్యలపై న్యాయ సలహాలు, సూచన లు, క్షేత్ర స్థాయిలో సహా యం కోసం జాతీయ వృద్ధులకు హెల్ప్‌లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ను వయో వృద్ధుల ఉపయోగిం చుకో వాలన్నారు. తల్లిదండ్రులకు, వృద్ధులకు ఏ అవసరం వచ్చినా 14567కు కాల్ చేసి సహాయం పొందవ చ్చని తెలిపారు. హెల్ప్‌లైన్ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ కె.ప్రసాద్ హెల్ప్‌లైన్ సేవలు గురించి వివరించారు.

## ఇండస్ట్రియల్ కస్తోమైజిడ్ స్కిల్ ట్రైనింగ్



పాడేరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కస్తోమైజిడ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డ్రైవ్ స్థానిక జిఎంఆర్ పాలిటెక్నిక్ కళా శాల నందు నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్ నందు యోకో హెూమ టైర్ కంపెనీ పాల్గొని ఇంటర్వ్యూస్ నిర్వహిం చారు. ఈ డ్రైవ్ నందు 34 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని 08 మంది సెలెక్ట్ అయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుజాత, ప్లేస్మెంట్ విభాగం,కళాశాల సిబ్బంది, ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్ ఎం.సతీష్ కుమార్, ఏడిఎస్‌డిఈ పి.గంగజీ, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

## జీపు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను

## ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త



పెదబయలు మండల కేంద్రం దగ్గరలో వర్షం కారణం గా జీపు జరిపోవటంతో లక్ష్మిపేట పంచాయితీ కప్పడ గ్రామానికి చెందిన సంతోష్ కుమార్, కోదండ, చెండా దాసు గాయాలు కావడటంతో అదే రోడ్డులో ముంచంగి పుట్టు మండలంలో ఒక కార్యక్రమనికి వెళ్లి వస్తున్న మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ క్షతగాత్రులను తన కారులో ఎక్కించుకుని పెదబయలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అంతేకాకుండా దగ్గరుండి వైద్యం చేయించి మెరుగైనా వైద్యం కోసం పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని దగ్గరుం డి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మాజీ మంత్రి వెంట దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టీడీపీ నాయకులు నారంజి ప్రసాద్, మురళి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో పద్మనాభం కేజీబీవీ విద్యార్థినిల ప్రతిభ



పద్మనాభం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండ లం పద్మనాభంలో ఉన్న కేజీబీవీ పాఠ శాల విద్యార్థినిలు ఇంటర్మీడియట్ పరీక్ష లలో మంచి ఫలితాలు సాధించడం జరి గినదని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. 965 మార్కులతో మొదటి స్థానంలో పి.దేవి 960 మార్కులతో ఎల్ జ్యోతి 938 మార్కులతో ఏ.చాందిని మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. అద్భుతమైన మార్కులు సాధించినందుకు విద్యార్థినిలకు స్కూల్ సిబ్బంది అభినంద నలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను కోరారు.

28-04Pg5:Layout 1 4/28/23 12:32 AM Page 1



# ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు?: యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఏప్రిల్ 27:** దేశంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. దేశాన్ని ఓ సారి మతపరంగా విభజించిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని యోగీ నిలదీశారు. గురువారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగీ ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా బరిలోకి దిగిన యోగీ, వచ్చీరావడంతోనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) వంటి సంస్థలకు మద్దతు ఇస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆరోపించారు. 1947లో దేశం మత ప్రాతిపదికన విభజించబడినందున ముస్లింలకు రిజర్వేషన్లు సాధ్యంకాదని పేర్కొన్నారు. కర్ణాటకలో హిందుత్వ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఒక రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రిజర్వేషన్ పరిమితిని 50శాతం నుంచి 75శాతానికి పెంచడానికి, వారి జనాభా ఆధారంగా అన్ని కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ట్వీట్ చేసిన నేపథ్యంలో యోగీ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆరేళ్లలో యుపిలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కర్ఫ్యూ లేదని యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. కర్ణాటకలో పిఎఫ్ఐ వంటి సంస్థల వెన్నెముక విరిచిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు యోగీ పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పిఎఫ్ఐని నిషేధిస్తుందని, కానీ కాంగ్రెస్ దాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తుందని, మతం ఆధారంగా రిజర్వేషన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.

# వీటోను స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ 5 దేశాలు వినియోగించుకుంటున్నాయి



## ఐరాసలో భారత్ ఆగ్రహం

**న్యూయార్క్, ఏప్రిల్ 27:** ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతామండలిలో వీటో అధికారాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారని, నైతిక బాధ్యతతో కాదని భారత్ స్పష్టం చేసింది. దేశాల సార్వభౌమ సమానత్వ భావనకు విరుద్ధంగా కేవలం ఐదు శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే వీటో అధికారం ఉండటంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వీటో ఇనిషియేటివ్' తీర్మానానికి యేడాదైన సందర్భంగా 'యూజ్ ఆఫ్ వీటో'పై ఐరాస సాధారణసభలో భారత్ తన గళాన్ని మరోసారి వినిపించింది. ఐరాసలో భారత కౌన్సిలర్ ప్రతీక్ మాథుర్ ఈ అంశంపై ప్రసంగించారు. 'రాజకీయ అంశాలపైనే వీటో కార్యకలాపాలు జరుగుతాయి. అంతేగాని నైతిక బాధ్యతతో కాదు. గత 75 యేళ్లుగా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వత సభ్యదేశాలు వాటిని వాడుకుంటున్నాయి. ఇదేతీరుకు అనుమతించినంత కాలం శాశ్వత సభ్యదేశాలు వీటోను అలా వినియోగించుకుంటాయి. నైతిక బాధ్యతను పక్కనపెట్టి అలాగే వ్యవహరిస్తాయి' అని ప్రతీక్‌మాథుర్ విమర్శించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత భద్రతామండలిలో ఓ తీర్మానం విషయంలో రష్యా తన వీటో అధికారాన్ని వినియోగించుకుంది. ఈ క్రమంలోనే గతేడాది ఏప్రిల్‌లో వీటో ఇనిషియేటివ్‌పై ఐరాస సాధారణసభ ఓ నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భంగా దీనిపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. విస్తృతస్థాయిలో సభ్యదేశాల అభిప్రాయాలు తీసుకోకుండా కీలక నిర్ణయం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది.

15 మంది సభ్యులుండే ఐరాస భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వముంది. ఆ 5 దేశాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్, ఫ్రాన్స్‌లకు మాత్రమే వీటో అధికారముంది. మిగతా 10 దేశాలను రెండేళ్ల కాలపరిమితితో ఎంపిక చేస్తారు. వీటికి వీటో అధికారముండదు. ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచాన్ని అన్నివిధాలా ప్రభావితం చేయగల దేశంగా తమకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది.

# గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి విడుదల



**పట్నా, ఏప్రిల్ 27:** ఓ ఐఎఎస్ అధికారి హత్య కేసులో దోషిగా తేలిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి గురువారం విడుదలయ్యాడు. ఖైదీలకు సంబంధించిన జైలు నిబంధనలను మార్చడంతో ఆనంద్‌మోహన్ విడుదలకు మార్గం ఏర్పడింది. ఆనంద్‌మోహన్‌ను విడుదల చేయడం కోసమే బీహార్‌లోని నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిబంధనలు మార్చిందని మాయావతిసహా పలువురు నేతలు విమర్శించారు. ఆనంద్‌మోహన్‌తోపాటు మరో 26మంది ఖైదీల విడుదలకు బీహార్ ప్రభుత్వం ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీ చేసింది. 1994లో గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేస్తున్న జి. కృష్ణయ్య అనే యువ ఐఎఎస్ అధికారి హత్య కేసులో ఆనంద్‌మోహన్‌ను దోషిగా తేల్చిన స్థానికకోర్టు.

# బెంగాల్‌పై కుట్ర జరుగుతోంది కేంద్రంపై మమత ఆరోపణ



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా పట్టణంలో ఓ వ్యక్తి తుపాకీతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి చొరబడి విద్యార్థులను చంపుతానని హల్‌చల్ చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్మాద చర్య కాకపోవచ్చని, బెంగాల్‌పై జరుగుతున్న కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో తెలియకపోయినా..ఢిల్లీ ప్రమేయం మాత్రం ఉన్నదని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏ సామాన్యుడు కూడా పాఠశాలలోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించేందుకు ప్రయత్నం చేయడని ఆమె అన్నారు. విద్యార్థులను బందీలుగా చేయాలనే ఆలోచన అతడికి ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మమత విమర్శలు పరోక్షంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఉద్దేశించేనన్నది స్పష్టమవుతోంది. దాంతో, ఆమె వ్యాఖ్యలపై బిజెపి బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ స్పందించారు.'ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాష్ట్రాన్ని లండన్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. అమెరికాలోనూ ఇలాంటి ఘటనల గురించి నేను చాలా విన్నాను. ప్రస్తుతం మన పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటివి శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు.

# బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు కోల్‌కతా హైకోర్టు ఆదేశం



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన హింసాకాండపై జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) విచారణకు కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ యేడాది శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హౌరా, హుగ్లీ, దల్‌ఖోలాలో జరిగిన హింసాత్మక ఘటనలపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్ఐఎచే దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. దర్యాప్తునకు అవసరమైన అన్ని పత్రాలను రెండు వారాల్లోగా ఎన్ఐఎకు అందజేయాలని బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హింసాకాండకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు, సిసిటివి ఫుటేజీలుసహా అన్ని రికార్డులను ఎన్ఐఎకు అందజేయాలని పేర్కొంది. ఎన్ఐఎ దర్యాప్తును కోరుతూ బిజెపి ఎమ్మెల్యే సుభేందు అధికారి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రెండు వర్గాల మధ్య రాళ్లు రువ్వుకున్న సంఘటనలుసహా పలు దుకాణాలు, వాహనాలను దహనం చేసిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే.

# ఆస్తుల వివరాలు ప్రకటించనందుకు! బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదన్న గౌహతి హైకోర్టు



**ఇటానగర్, ఏప్రిల్ 27:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ బిజెపి ఎమ్మెల్యే ఎన్నిక విషయమై గౌహితి హైకోర్టుకు చెందిన ఇటానగర్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాల సమాచారాన్ని ఇవ్వలేదన్న కారణంతో బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. దాసంగ్లుపుల్(45) 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హయులియాంగ్ నుంచి గెలుపొందారు. ఆ ఎన్నికలో ఆమెపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి లుపాలుమ్‌క్రి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. దాసంగ్లుపుల్ తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భర్తకు సంబంధించిన ముంబయిలోని నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని రెండు ఆస్తుల వివరాలు పేర్కొనలేదని ఆరోపిస్తూపాలుమ్‌క్రి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, విచారణ జరిపిన హైకోర్టు..ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 33 ప్రకారం అభ్యర్థి తన నామినేషన్ పత్రంలో వివరాలు ప్రకటించనందున అది తిరస్కరణకు గురవుతుందని తీర్పులో పేర్కొంది. తాను ఈ విషయమై అభ్యంతరం తెలిపినా..ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారని కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో లుపాలుమ్‌క్రి పేర్కొన్నారు. తప్పుడు నామినేషన్ పత్రం ద్వారా ఎన్నికైతే..ఆ ఎన్నిక చెల్లదని హైకోర్టు బెంచ్ తన తీర్పులో స్పష్టం చేసింది.

# అణు దాడికి పాల్పడితే.. కిమ్ కథ ముగిసినట్టే: జో బైడెన్ వార్నింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికా, దక్షిణ కొరియా నిర్వహిస్తున్న వరుస సైనిక విన్యాసాలు, వీటకి ప్రతిగా ఉత్తర కొరియా చేపడుతున్న క్షిపణి పరీక్షలతో కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలు అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయంటూ ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మండిపడ్డారు. దీనికి ప్రతిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక జారీచేశారు. అణు దాడికే దిగితే, కిమ్ వంశ పాలకు అది ముగింపేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్‌తో జరిగిన సమావేశం అనంతరం బైడెన్ ఈ మేరకు వార్నింగ్ ఇచ్చారు. ఉత్తర కొరియా దూడుకుగా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్ష నేపథ్యంలో దక్షిణ కొరియాకు అమెరికా రక్షణ సహకారం మరింత పటిష్టమవుతుందని ఇద్దరు నేతలు వెల్లడించారు. అమెరికా, దాని మిత్ర దేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే, మా నుంచి వచ్చే ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. ఆ సమయంలో ఉత్తర కొరియాలోని పాలనకు అది ముగింపే అవుతుంది అని బైడెన్ హెచ్చరించారు. ఆ దాడే జరిగితే, అమెరికా అణ్వాయుధాలతో సమా కూటమి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి వేగంగా బదులిచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయని యూ సుక్ యోల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా నిలవనుందో చాటిచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో కిమ్ రాజ్యం యుద్ధం మాట ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి, అణుదాడికి సిద్ధంగా ఉండండి అంటూ తరచూ హెచ్చరికలు పంపుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడి అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రెండు దేశాలు కీలక ఒప్పందం చేసుకోనున్నాయి. దాని కింద అమెరికా అణు జలాంతర్గాములు దక్షిణ కొరియా నౌకాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాయి.

# హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్ నమోదు



**బెంగళూరుప్రుబ్బళి, ఏప్రిల్ 27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కచ్చితంగా కర్ణాటకలో గొడవలు జరుగుతాయని, లేనిపోని అల్లర్లు జరిగే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా మీద బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదు కావడం హాట్ టాపిక్ అయింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ జి.పరమేశ్వర్, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ కలిసి బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్టేషన్‌లో కేంద్ర హోం మంత్రి, బిజెపి నంబర్ టూ లీడర్ అమిత్ షా మీద ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు అమిత్ షా మీద కేసు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసి బిజెపికి ఓటు వేయాలని వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మనవి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని బెళగావిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లేనిపోని గొడవలు జరుగుతాయని. పలు ప్రాంతాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని, అందుకే ఆ పార్టీలకు ఓట్లు వేయకూడదని బహిరంగ సభలో చెప్పారు. బహిరంగ సభలో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యర్థి పార్టీలకు అధికారంలోకి వస్తే రివర్స్ గేర్ పాలన మొదలవుతుందని, జెడిఎస్ పార్టీకి ఓటు వేస్తే కుటంబ రాజకీయాలు అమలు అవుతాయని, మీరు అలా చేయకుండా బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా కన్నడిగులకు మనవి చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారని ఆరోపిస్తూ ఆయన మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారు.

# కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ?: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 27:** వచ్చే నెలలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. కమల దళం చేస్తోన్న కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అలాగే రెండు రోజుల తర్వాత మీ మధ్యకు వస్తాను. కర్ణాటక ప్రజల ఆశీస్సులు తీసుకుంటాను. ఇక్కడ మీకో విషయం స్పష్టం చేయదల్చుకున్నా, అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజారిటీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా? నష్టమా? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది అంటూ మోడీ విమర్శలు గుప్పించారు.

# ఎఐఎడిఎంకె, బిజెపి మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు

## పొత్తు కొనసాగుతుంది: ఎడప్పాడి కె. పళనిస్వామి

**చెన్నై, ఏప్రిల్ 27:** ఎఐఎడిఎంకె, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మధ్య ఎటువంటి సమస్యలు లేవని, తమ రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి గురువారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తాను సమావేశమైన ఒక రోజు తర్వాత పళనిస్వామి ఈ మేరకు స్పష్టం చేశారు. ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు చెందిన ఆడియో క్లిప్పింగ్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సదరు ఆడియో క్లిప్పింగ్‌లకు ఎటువంటి ఆమోదం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి రాజన్ కొట్టిపారేశారని, అయితే మంత్రి ఆ ఆడియో క్లిప్పింగ్‌ల్లో చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఆ క్లిప్పింగ్‌లపై మంత్రి చాలా ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు రేకెత్తున్నాయని పళనిస్వామి అన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని, ఆ ఆడియో క్లిప్పింగ్‌లపై నిజానిజాలు వెల్లడయ్యేందుకు కేంద్రం దాన్ని దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ నెల 26న తన సమావేశం మర్యాదపూర్వకంగా జరిగిందేనని పళనిస్వామి అన్నారు.

# సూడాన్ నుంచి భారతీయులందరినీ తరలిస్తాం: విదేశాంగశాఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి శరవేగంగా జరుగుతోంది. ఘర్షణలతో కల్లోలంగా మారిన సూడాన్‌లో చిక్కుకొన్న భారతీయులందరినీ స్వదేశానికి తరలిస్తామని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా హామీ ఇచ్చారు. సూడాన్ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి అక్కడి పరిస్థితులను నిరంతరం కంట్రోల్ రూమ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకుపైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. తరలింపులో భాగంగా మూడో నౌక 'తరకష్' సూడాన్ పోర్టుకు చేరుకుంది. మరోవైపు సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న 360 మంది భారతీయులు జెడ్డా నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తరలింపు ప్రక్రియలో సహకరించిన సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు. ఇతర దేశాల పౌరులను తరలించాలని అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని భారత్ స్వీకరిస్తోంది అని వినయ్ మోహన్ తెలిపారు. సూడాన్‌లో పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌ను సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన, ఆర్మీతో ఘర్షణలకు దారితీసిన విషయం విదితమే.

# ఉమేశ్‌పాల్ హత్యకు గుడ్డూదే ప్లాన్!

**లక్నో, ఏప్రిల్ 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్యకు పథక రచన చేసింది గుడ్డూ ముస్లిం అలియాస్ గుడ్డూ బంబాజే అని అధికారులు అనుమానిస్తున్నారు. అతీక్, అష్రాఫ్ మీడియా ముందు ఈ విషయం చెప్పబోతుండగా, హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. వాస్తవానికి వీరిద్దరూ జైల్లో ఉన్న సమయంలో నేర సామ్రాజ్యం పూర్తి గుడ్డూ చేతిలోకి వెళ్లిపోయింది. ఆ సమయంలో అతడు రహస్యంగా పలు వ్యాపారాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. గతంలో గుడ్డూను ప్రశ్నించిన యూపీ ఎస్టీఎఫ్ బృందంలో పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి రాజేశ్ పాండే మాట్లాడుతూ కీలక వివరాలు వెల్లడించారు. ఉమేశ్ హత్య తర్వాత తప్పించుకొనేందుకు గుడ్డూ సొంత సిండికేట్‌ను వాడుకొనే అవకాశం ఉందన్నారు. అతీక్ ముఠాను ఉపయోగించుకొనే అవకాశం లేదన్నారు. గుడ్డూకు సొంతంగా భారీ సిండికేట్ ఉందని తెలిపారు. అతడికి యూపీలో చాలా మంది మాఫియా నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే గుడ్డూ పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు పేర్లు మార్చుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. బబ్లూ, సురేందర్ కుమార్, సందీప్ కుమార్ వంటి పేర్లు పెట్టుకొంటున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం తప్పుడు ఐడీ ప్రూఫ్‌లను కూడా వాడుతున్నాడు. ఏప్రిల్ 2 నుంచి 13వ తేదీ వరకు అతడు ఒడిశాలోకి బార్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ అరెస్టు నుంచి తప్పించుకొన్నాడు.

అతడు వాడిన దుస్తులు, ఇతరాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. గుడ్డూ ఎవరూ గుర్తించకుండా గడ్డం కూడా పెంచినట్లు అతడి అనుచరుడు రజా ఖాన్ పోలీసులకు ఇంటరాగేషన్‌లో తెలిపాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,349, మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,24,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9349 కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,24,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,35,977మంది కోలుకోగా 57,410మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,424 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,63,626కి చేరగా,80,09,885మంది వరకు కోలుకున్నారు.1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,90,779కి చేరింది.అందులో 68,05,223మంది కోలుకున్నారు. 71,783మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,583కి చేరింది.అందులో 40,43,505 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,275కి చేరింది.అందులో 35,65,747మంది కోలుకున్నారు. 38,065 మంది మరణించారు.

# దంతెవాడ ఘటనలో మిన్నంటిన రోదనలు శవపేటిక మోసిన సిఎం



**దంతెవాడ, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మాటువేసి, మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సిఎం ఓ శవపేటికను మోశారు. విగతజీవులుగా మారిన జవాన్లను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబసభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒక్కపక్క, భారత మాతాకీ జై నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా, ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిసుటలను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పుర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఇడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు ధాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డిఆర్జీ జవాన్లు అక్కడిక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందిన విషయం విదితమే.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కెంటకీలోని జాన్‌బర్గ్ హైవేపై కారులో వెళ్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు ఈ ప్రమాదంలో మరణించగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. వీరు ముగ్గురూ హైదరాబాద్‌కు చెందినవారే. ఈ ప్రమాదంలో మహ్మద్ ఫైసల్, ఇషాముద్దీన్ అనే విద్యార్థులు మరణించగా..సయ్యద్‌ఫైసల్ అనే విద్యార్థి గాయపడ్డాడు. గాయపడిన విద్యార్థిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. అతడిని డిశ్చార్జ్ చేసినట్లు అక్కడ ఉన్న హైదరాబాదీ మిన్హాజ్ అఖ్తర్ తెలిపారు. విద్యార్థులు వెళ్తున్న కారు..ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లినవారే. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల అంత్యక్రియల్ని అక్కడే ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

## సిఐఎస్ఎఫ్ మోహరింపు ప్రతిపాదనకు నిరసనగా

# మే 1 నుంచి షిర్డీ ఆలయం నిరవధిక మూసివేత



**అహ్మద్‌నగర్, ఏప్రిల్ 27:** షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని మే 1 నుంచి నిరవధికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలతో ఆలయానికి భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పరిశ్రమలు, మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాల భద్రతకు ఉపయోగించే సిఐఎస్ఎఫ్‌ను ఆలయం దగ్గర మోహరించడం సరైంది కాదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నిరవధిక సమ్మెకు స్థానిక వ్యాపారులంతా మద్దతు తెలిపారని వారు వెల్లడించారు. అయితే, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని వారు తెలిపారు. కేంద్ర నిఘా వర్గాలకు ఆలయ భద్రత విషయంలో ప్రమాద సంకేతాలున్నందునే సిఐఎస్ఎఫ్‌ను మోహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షిర్డీ ఆలయానికి మహారాష్ట్ర పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. మరోవైపు మెటల్ డిటెక్టర్లు, సిసిటివిలులాంటివాటితో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# భోళాశంకర్ ఇంటర్వెల్ సీక్వెన్స్, షూటింగ్.., డబ్బింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి , స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్టైనర్ 2023 క్రేజీయస్ట్ ప్రాజెక్టుల్లో ఒకటి.. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, షావర్ అలీ, వజ్ర, ఫైటర్స్ ఇతర ప్రముఖతారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్న భారీ ఇంటర్వెల్ సీక్వెన్స్ హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. కాగా మేకర్స్ పూజా కార్యక్రమలతో



డబ్బింగ్ పనులను గురువారం ప్రారంభించారు.. జూన్ చివరి నాటికి భోళాశంకర్ షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. క్రియేటివ్ కమర్షియల్స్ తోకలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్టైన్‌మెంట్, యాక్షన్‌తోపాటు లావిష్‌గా షూట్ చేసిన పాటలు ఉంటాయి.. మెహర్ రమేష్ ఈచిత్రంలో చిరంజీవిని పూర్తి స్టైలిష్ మాస్ అవతార్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తమన్నా హీరో యిన్‌గా నటిస్తోంది.. కీర్తి సురేష్, చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్టర్ సుశాంత్ లవర్‌బాయ్ పాత్రలో నటిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం హాలిడే లాంగ్ వీకెండ్ కలిసొచ్చేలా భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సంగతి తెలిసిందే..

# 'మేమ్ ఫేమస్' సెకండ్ సింగిల్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్ చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్ ఫేమస్... సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌ని అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, పార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. కల్యాణ్ నాయక్ సంగీతం అందించారు.. ఫస్ట్‌సింగిల్ అయ్యయ్యో ఫ్లజెంట్ మెలోడీకి అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు సెకండ్ సింగిల్ మినిమమ్‌ను లాంచ్ చేశారు.. ఇది మొదటి దానికి పూర్తిగా భిన్నమైన ట్రాక్. ఈ మాస్ నెంబర్ యూత్ స్ట్రయిల్ స్వాగ్‌ను చూపుతోంది. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారుఎ.. కంపోజర్ కళ్యాణ్ నాయక్, కోటిమామిడాల తో కలిసి సాహిత్యం అందించారు.. సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్య చౌదరి గ్రామీణ ప్రాంతాల్లో చిచోరా బ్యాచ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. ఇది యూత్‌తోపాటు మాస్‌ను అలరించేలా ఉంది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

**నాందితో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ ఉగ్రంతోవస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఉగ్రం విశేషాలను మిర్నా మీనన్ మీడియాతో మాట్లాడారు.**

**మీ ప్రయాణం గురించి చెప్పండి? ఉగ్రం ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
నేను డెవలపర్‌ని దుబాయిలో ఇంజనీర్‌గా పనిచేశాను. తర్వాత కేరళ వచ్చి పనిచేశాను. కానీ చిన్నప్పటి నుంచి సినిమా ఇష్టం.. యాక్టర్ అవ్వాలని ఉండేది.. ఒక రోజు దర్శకుడు అమీర్ నుంచి కాల్ వచ్చింది.. తమిళ్‌లో ఆర్యతోనటించే అవకాశం వచ్చింది.. అలా నా యాక్టింగ్ కెరీర్ మొదలైంది.. తర్వాత మోహన్‌లాల్ గారి బిగ్ బ్రదర్‌లో చేశాను. అదే సమయలోలాక్ డౌన్ వచ్చింది.. దీని తర్వాత క్రేజీ ఫెలో చేశాను.. దీని తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారి జైలర్ సినిమాలో అవకాశం వచ్చింది...అది ఫస్ట్ షెడ్యూల్‌లో ఉండగానే ఉగ్రం దర్శకుడు విజయ్‌సంప్రదించారు.. అలా ఈ ప్రాజెక్టులోకి వచ్చాను..

**ఉగ్రంలో మిమ్మల్ని అకర్షించిన అంశాలు ఏంటి?**
నాందిటీం మళ్లీ కలిసి చేస్తున్న సినిమా ఉగ్రం.. దర్శకుడు విజయ్ గారికి వర్క్ నాకు చాలా ఇష్టం.. అలాగే నరేష్‌గారికి నేను అభిమానిని,. ఉగ్రం కథ చెప్పినపుడే ఓకే చెప్పేశాను.. కథ చాలా




## ఇలాంటి పాత్ర చేయటం సవాలే..

ఆసక్తికరంగా ఉంటుంది.. ఇందులో నా పాత్ర ఛాలెంజింగ్‌గా ఉంటుంది.. కాలేజీ అమ్మాయిగా భార్యగా, ఒక బిడ్డకు తల్లిగా, ఇలా భిన్నమైన కోణాలు నా పాత్రలో కన్పిస్తాయి.. కెరీర్ బిగినింగ్‌లో ఇలాంటి పాత్ర చేయటం సవాలే.. ఆ సవాల్‌ని స్వీకరించి ఆ పాత్రను చేశాను.

**ఈ పాత్ర కోసం ఎలాంటి హోం వర్క్‌చేశారు?**
సెట్‌కి వచ్చే ముందు నేను హోం వర్క్‌చేస్తాను.. యాక్టింగ్‌ను ప్రొఫెషనల్‌గా నేర్చుకున్నాను... కాలేజీ అమ్మాయిగా చేసినపుడు భార్యగా కన్పించి నపుడు ఒక బిడ్డకు తల్లిగా చేసినపుడు ఆలోచనలో హావభావాల్లో స్పష్టమైన తేడాలు ఉంటాయి.. వాటి అన్నిటిపై ప్రత్యేక దృష్టిపెడతాను..

**కెరీర్ ఆరంభంలోనే బిగ్‌స్టార్స్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
ఈ విషయంలో నేను అదృష్టవంతురాలినని భావిస్తాను.. తెలుగులో కూడ మంచి ఆదరణ లభిస్తోంది..

**నరేష్‌గారితో పనిచేయటం ఎలా అన్పించింది?;**
నరేష్‌గారు చాలా కూల్‌గా ఉంటారు.. కామెడీ, సీరియస్ రెండు పాత్రలను అద్భుతంగా హ్యాండిల్ చేస్తారు.. కళ్లతో హావభావాలు పలికిస్తారు. గ్రేట్ కోస్టార్... నరేష్‌గారితో వర్క్ చేయటం మంచి అనుభూతి

**ఇందులో మీపాత్ర గ్లామర్‌గా ఉంటుందా?**
ఇందులో ఒక పాట బెంగళూరులోషూట్ చేశాం.. ఈపాట కూడ కథలో భాగంగానే ఉంటుంది. నేను ఇందులో బాధ్యతగల గృహిణిగా కన్పిస్తా... తన ఓ పోలీస్ అధికారికి భార్య.. ఆ పాత్రకు ఎంత గ్లామర్ కావాలో అంత ఉంటుంది.

**ఉగ్రంలో ఎక్కువగా రాత్రి వేళల్లో షూట్ చేశారు కదా..?**
75 రోజుల వర్కింగ్ కాల్షీట్‌లో 66 రోజులు నైట్ షూట్ చేశాం... కంటిన్యూగా 15 రోజులు నైట్‌షూట్‌లో 48 గంటలు బ్రేక్ లేకుండా చేశాం... ఇది డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్, భారీ వర్షం, హైవేపై దుమ్ములో షూట్ చేశాం..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వెట్రిమారన్‌గారి కథతో అమీర్‌గారి దర్శకత్వంలోఓసినిమా ఉంటుంది.. మలయాళంలో మరో సినిమా చేస్తున్నా.




# ఇండస్ట్రీలో 50గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

నరేష్ వీకే పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రా లోకేష్ కలిసి నటిస్తున్న చిత్రం మళ్లీ పెళ్లి, తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. విలక్షణమైన కథతోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్నిమెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ నిర్మిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. గురువారం ఈచిత్రంలోని ఉరిమే కాలమా పాటను విడుదల చేశారు.కథలో కీలకమైన ఈపాటను సురేష్ బొబ్బిలి హా ంటింగ్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు.. నిజమైన ప్రేమ,నిధి థీమ్‌గా సాగిన ఈ పాటకు అనంత శ్రీ అద్భుతమైన సాహిత్యం అందించారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటించారు. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం నటిస్తున్నారు.ఈ ఏడాది వేసవిలో ఈచిత్రం విడుదల కానుంది.



# అందానికి లక్షల్లో లైకులు

తాప్సీ పన్ను.. 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది.. అనంతరం స్టార్ హీరోలతో నటించింది.. అమ్మడికి చాలా సక్సెస్‌లు దక్కినా స్టార్‌డమ్ ఒకింత లభించలేదు. దీంతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది..అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ మరోవైపు టాలీవుడ్‌లో కూడ సినిమాలు చేసి అక్కడ మాత్రం మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది.. ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు మోస్ట్ వాంటెడ్ అన్నట్టుగా మారింది.. కాగా అమ్మడు ఇటీవల కొన్ని తాజా ఫొటోలను పోస్ట్‌చేసింది.. తాజాగా చీరకట్టులో నడుము భాగాన్ని చూపిస్తూ తాపీగా తాప్సీ ఇచ్చిన ఫోజుకు కుర్రకారు గుండెలు గుభేలు అయ్యాయని కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. తాప్సీ అందానికి ఎంతటి వారైనా సరే ఫిదా కావాల్సిందే అంటున్నారు. స్లీవ్‌లెస్ అందాలతోపాటు నడుము ముడతలు చూపించిన తాప్సీ అందానికి లక్షల్లో లైక్స్ వచ్చిపడుతున్నాయి. ఆమెను ఇలాంటి హాట్ ఫోజులో చీరకట్టులోఎన్నడూ చూడలేదని ఇలాంటి ఫొటోలు చాలా కొత్తగా ఉన్నాయంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు..ఆమెను ఇలా చీరకట్టులో చూసిన ప్రతిసారి ప్రతిఒక్కరూ చూపుతిప్పుకోలేక పోతున్నారు.

# శ్రీ విష్ణు హీరోగా... సామజవరగమన..

శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజవరగమన... ఏకె ఎంటర్టైన్‌మెంట్స్ తోకలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. ఈసినిమాలో శ్రీ విష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సరదాగా సాగే ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. చిన్న విషయాలకు కూడ చిరాకుపడే యువకుడిగా శ్రీవిష్ణు కన్పించారు.. కాలేజీ రోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమిస్తాడు.. కానీ ఆమె అతనికి రాఖీ కడుతుంది.. అప్పటి నుంచి అమ్మాయిలు తనకు ప్రపోజ్ చేసినపుడల్లా రాఖీ కట్టించుకుంటాడు.. ప్రేమపై నెగెటివ్ అభిప్రాయాన్ని పెంచుకుంటాడు.. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్‌అద్భుతంగా ఉంది..అతని డైలాగులు, ఫ్రస్టేషన్, ఫ్రెష్ నెస్‌ని తీసుకొచ్చాయి.. కామెడీ ఎంటర్టైనర్‌లను డీల్ చేయటంలో తనకు తానే సాటి అని రామ్‌అబ్బరాజు మరోసారి నిరూపించు



కున్నారు.. టీజర్‌లో దాదాపు ప్రతి సీక్వెన్స్‌లోనూ హ్యూమర్ ఉంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు మాట్లాడారు.. ఇది కంప్లీట్ ఎంటర్టైనర్ అన్నారు.ఇంత ఎంటర్టైనర్‌ను తాను ఎపుడూ చేయలేదన్నారు. నిర్మాత రాజేష్‌గారు కోవిడ్ సమయంలో ఈ కథతో వచ్చినపుడు ఆయన మారేడుమిల్లి, భైరవకోన తరహాలో ఉంటుందని అనుకున్నానని, కానీ ఇది సూపర్‌ఫన్ సబ్జెక్టు కథ అన్నారు. కథ విన్నపుడే చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.. రెండు గంటలపాటు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ కథను రామ్‌చెప్పగానే బాగా నచ్చిందన్నారు.ఎంటర్టైన్‌మెంట్ నాజోనర్ అన్నారు. ఇలాంటి సినిమాచ చేసిచాలా రోజులైం దన్నారు.. కార్యక్రమంలో రాజేష్ దండా, రెబా మోనికా జాన్,రామ్ అబ్బరాజు, గోపీసుందర్ మాట్లాడారు. మే 18న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి క్రేజీకాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఏజెంట్.. ఈనెల 28న విడుదల కానుంది.. ఏకె ఎంటర్టైన్‌మెంట్స్,సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అఖిల్‌కు జోడీగా సాక్షి వైద్య హీరోయిన్‌గాఈ నటించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ సాక్షి వైద్య మీడియాతో మాట్లాడింది.**

**ఏజెంట్ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?;**
కోవిడ్ సమయంలోకాలేజ్ కూడ లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది.. నాకు ఖాళీ ఉండకుండా ఏదో ఒకటి చేయటం అలవాటు.. ఆ సమయంలో సోషల్‌మీడియాలో రీల్స్ చేశాను.. అందులో కొన్ని వైరల్ అయా ్యయి.. నా ఫ్రెండ్స్, ఆడిషన్స్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు.. ముంబైలో కొన్ని ఆడిషన్స్ ఇచ్చాను.. కొన్ని అవకాశాలు వచ్చాయి కానీ నాకు పెద్దగా నచ్చలేదు.. ఆ సమయంలో ఇక్కడ

## 'ఏజెంట్' యాక్షన్ థ్రిల్



ప్రొడక్షన్ మేనేజర్ కాల్‌చేసి సినిమా గురించి చెప్పారు.. మొదట నమ్మలేదు.. తర్వాత ముంబైలో ముఖేష్ అనే కాస్ట్యూ ్యమ్స్ డైరెక్టర్, చాలా పెద్ద ప్రొడక్షన్ హౌస్ , పెద్ద డైరెక్టర్, బిగ్ కోస్టార్ చలా మంచి అవకాశం అని చెప్పారు.. తర్వాత ఇక్కడికి వచ్చి ఆడిషన్స్ ఇచ్చాను.. సురేందర్‌రెడ్డిగారికి నచ్చింది.. అలా ఏజెంట్ ప్రాజెక్టులోకి వచ్చాను.

**మీ కుటుంబ నేపథ్యం ఏంటి?**
మాది ముంబైలోని థానే, స్కూల్ కాలేజ్ అక్కడే జరిగింది.. నేను ఫిజియోథెరపిస్ట్‌ని, ఇపుడు నటిగా మారాను (నవ్వుతూ)

**ఏజెంట్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఏజెంట్ కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్.. అయితే సినిమా , జీవితం ప్రేమలేకుండా పూర్తవ్వదు.. ఇందులో ఏజెంట్‌కి ప్రేయసిగా కన్పిస్తా.. ఏజెంట్ మొత్తం సీక్వెన ్స మాతోనే మొదలువుతుంది.

**అఖిల్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
అఖిల్ గ్రేట్ పర్సన్.. చాలా హంబుల్. చక్కగా మాట్లాడతారు. తన నుంచి చాలా నేర్చుకున్నాను..

**ఇది మీ మొదటి సినిమా ..ఇప్పటికే చాలా ప్రశంసలు వచ్చాయి.. ఎలా అన్పిస్తోంది?;**
చాలా ఆనందంగా ఉంది.. తెలుగు ప్రేక్షకులు మనసు చాలా గొప్పది.. చాలా అభిమానిస్తున్నారు.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.. తెలుగు నేర్చుకుంటున్నాను.

**ఏజెంట్‌లో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**
ఏజెంట్‌లో నాది కీలకమైన పాత్ర . నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.. నా మొదటిసినిమాకే ఇంత పెద్ద సినిమా దొరకటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు సురేందర్‌రెడ్డిగారుచాలా సపోర్ట్‌చేశారు.

**ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**
ఏజెంట్ మసీవ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఏజెంట్ యాక్షన్, థ్రిల్‌ప్రేక్షకులకు అడ్రినలిన్ రష్ ఇస్తుంది.. అందరూతప్పకుండా థియేటర్‌లో చూడాల్సిన సినిమా ఇది..

**అఖిల్‌తో డ్యాన్స్ చేయటం ఎలా అన్పించింది?**
చాలా ఎంజాయ్ చేశాను.. నేను భరతనాట్యం నేపథ్యం నుంచి రావటం వల్ల స్టెప్పులు త్వరగా నేర్చుకోగలిగాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వరుణ్‌తేజ్‌గారితో ఓ సినిమా చేస్తున్నా.

## రోడ్డుకు గుంతలు... చోద్యం చూస్తున్న అధికారులు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి, కోటబొమ్మాళి రహదారి గోతులమయమై పాదచారులకు సైతం దడ పుట్టిస్తుంది. సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ నుంచి కోటబొమ్మాళి వెళ్లే వరకు అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. వాహన చోదకులు ఈ గోతులు తప్పించబోయి తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. కాగా మూలపేట పోర్టుకు గ్రావెల్‌ను తరలిస్తున్న భారీ వాహనాలు వల్ల ఈ రోడ్లు మరింత దారుణంగా మారాయి. ఇటీవల నామమాత్రంగా కొన్ని చోట్ల గోతులు కప్పి అధికారులు చేతులు దులుపుకున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం బస్సులు, ఆటోలు, లారీలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడినా తమకేమి పట్టనట్టు రహదారులు భవనాలు శాఖ అధికారులు మొద్దునిద్ర వహిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గోతులు మయమైన ఈ రహదారిని మరమ్మతులు చేయించాలని ఆటో డ్రైవర్లు, ప్రజలు కోరుతున్నారు.

## మే 2న పిడిఎస్ బియ్యం వేలం

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో డిసెంబర్ 12న అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన పిడిఎస్ బియ్యానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సంతబొమ్మాళి తహశీల్దార్ చలమయ్య గురువారం తెలిపారు. కోటబొమ్మాళి ఎం.ఎల్.ఎస్ గొడౌన్ దగ్గర పట్టుబడిన 1150 కిలోల పిడిఎస్ బియ్యం మే 2న మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తున్నామని అన్నారు. బోరుభద్ర గ్రామానికి చెందిన గుడ్ల వైకుంతరావు టాటా వాహనంలో తరలిస్తుండగా సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు వాహన తనిఖీల్లో భాగంగా పట్టుకున్నారు. పట్టుబడిన ఈ బియ్యంను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి కోటబొమ్మాళి ఎంఎల్ఎస్ గొడౌన్‌లో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేసిన ఈ బియ్యాన్ని వేలం నిర్వహిస్తున్నామని ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని తహశీల్దార్ చలమయ్య తెలిపారు.

### విజయ దుంధుబి మ్రోగించిన

## శ్రీఆదిత్య జూనియర్ కళాశాల

**శ్రీకాకుళం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

బుధవారం వెలువడిన ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలలో శ్రీఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు విజయ దుంధుబి మ్రోగించారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో 470 మార్కులు 464 మార్కులతో పెద్దిన శరణ్య, బమిడిపాటి స్వర్ణశ్రీ, ఎంపిసి విభాగంలో అత్యధిక మార్కులు సాధించారు. బండి కీర్తి 463 మార్కులు, పట్నాయకుని ప్రవీణ్‌కుమార్ 462 మార్కులు, చింతాడ దివ్యశ్రీ 461 మార్కులు సాధించారు. అదే విధంగా బైపిసి విభాగంలో 440 మార్కులకు అంపోలు దీవెన 425 మార్కులు సాధించింది. అదే విధంగా పినపరాళ్ల వరం 424 మార్కులు, మడ్డి జ్యోత్స్న 423 మార్కులు, గొల్లంగి మాలతి 413 మార్కులు, ఎ.దీక్షిత దత్త ఉత్తమ ఫలితాలు సాధించారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు 978 మార్కులతో కుప్పిలి శ్రీవైష్ణవి, బైపీసీ విభాగంలో 972 మార్కులతో భిర్లంగి చాందిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సెక్రటరీ ఎన్.దీపక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.ఢిల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఫలితాలను సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించుటకు సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## బోర్‌వెల్, రోడ్డు ప్రారంభోత్సవం



**సోంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

సోంపేట మేజర్‌పంచాయతీలో గల సోమేశ్వర దేవాలయంలో నూతనంగా వేసి బోర్‌వెల్, సంస్కారభారతి కాలేజీ పక్కన ఉన్న మసీదు ఆవరణలో రోడ్డును ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు ఎంపీటీసీ నర్తు జోగారావు, వార్డు మెంబర్లు కింతలి భీమారావు, దొండపాటి శ్రీను, బుంగ సత్యం, శ్రీను, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ సైపుల్లా, ముస్లిం సోదరులు, అభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి గ్రావెల్ అక్రమ తవ్వకాలు



**ఆమదాలవలస, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ దృష్టికి తీసుకు వచ్చారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా ఆమదాలవలస అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానిక పాత్రికేయులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. రెవెన్యూ మున్సిపల్ అధికారుల సమన్వయ లోపంతో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని తిమ్మాపురం, లక్ష్ముడుపేటల్లోని చెరువుల్లో ఎర్ర గ్రావెల్, కృష్ణాపురం, శ్రీహరిపురం గ్రామాల్లోని చెరువుల్లో తెల్లని గ్రావెల్ అక్రమ తవ్వకం, తరలింపు అంశం విధితమే. గురువారం ఆమదాలవలసకు వచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ ఈ అంశంపై స్పందించారు. తవ్వకాలు జరిపిన జెసిబి, ట్రాక్టర్లను తక్షణమే సీజ్ చేయాలన్నారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు.

## ఒకరోజు సోషల్ ఆడిట్‌పైశిక్షణ కార్యక్రమం



**సోంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖాధికారి వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం మోడల్ పాఠశాలలో సోషల్ ఆడిట్‌పై మధ్యాహ్నం 1.30 నుంచి శిక్షణ జరిగిందని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలు మళ్లీ మీ పాఠశాల పేరెంట్ కమిటీకి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని ఎంఈఓ ఎస్.జోరాడు తెలిపారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఎ.అప్పలస్వామి వ్యవహరించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం




**సోంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

మండలం బిఆర్‌సిపురం గ్రామ సచివాలయ పరిధిలో జీడిపుట్టుగ, జెపికొత్తూరు గ్రామాల్లో సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మరియు సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి సభ్యులు తడక యశోద పాల్గొన్నారు. అలాగే మండల వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, చైర్మన్లు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తినికి ఆహ్వానం



**మందస, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

కడప ఉమ్మడి జిల్లాలోని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీలో వివిధ బ్రాంచ్‌ల బిల్డింగ్‌లు మరియు అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమానికి వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిన లక్ష్మణ్‌కి యూనివర్శిటీ ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ ఆహ్వానం పంపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఆహ్వానం చూసిన లక్ష్మణ్ చాలా సంతోషకరమైన విషయమని, మంత్రి అప్పలరాజుకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. గురువారం జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి లక్ష్మణ్ హాజరవుతున్నారని ఉద్దానం అభివృద్ధి వేదిక సభ్యులు మరియు వైకాపా కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీరామ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**హిరమండలం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

బుధవారం రాత్రి విడుదలైన ఇంటర్ ఫలితాల్లో హిరమండలం పెద్దకోరాడలోని శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాలలో ఉన్న శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థినిలుసత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.కుశలేశ్వరి 982 మార్కులు, ఎ.పూజిత 972, కె.తనూజ 956, డి.కీర్తిక 951 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ముత్యాల సాయి వర్షిణి 935 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రోహిణి 404 మార్కులు, మొదటి సంవత్సరం బైపీసీలో గౌతు జాస్మిత 383 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ రెడ్డి గోపాలరావు, ప్రిన్సిపాల్ ఎల్.యుగంధర్, ఏఓ జి.సురేష్ తెలిపారు.

## మోడల్ స్కూల్ టాపర్ లహరికి అభినందనలు



**బూర్జ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

మండలంలోని ఓవి పేట ఎపి మోడల్ స్కూల్‌లో చదువుతున్న కె.లహరి ఇంటర్‌లో మండలానికి టాపర్‌గా నిలిచినందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు గురువారం అభినందిం చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో లహరి 981/1000 మార్కులను పొంది బూర్జ మండలానికే ప్రథమస్థానం సాధించి సత్తా చాటింది.

## పాఠశాల సామాజిక తనిఖీలకు శిక్షణ



**జలుమూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గురువారం పాఠశాల సామాజిక తనిఖీలకు సంబంధించి శిక్షణ కార్యక్రమంను ఎపి మోడల్ స్కూల్ కరవంజిలో నిర్వహించినట్లు ఎంఇఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను జిల్లా రిసోర్స్ పర్సన్ జి.రాజారావు ఇచ్చారు. ప్రధానంగా పాఠశాల మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సామర్థ్యం, ఉపాధ్యాయుల పనితీరుతో పాటు 109 ప్రశ్నలకు ఒక యాప్ డౌన్‌లోడ్ ఏయించారు. ఈకార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన

**బూర్జ, ఏప్రిసి 27 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దపేట ఉద్యానవన కేంద్రంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ బి.ఆర్.భగవాన్ ఉద్యానవనం పంటలపై రైతులకు, ఆర్‌బికె సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరితోటలతో పాటు ఇతర పంటలపై ఆశించి తీవ్ర నష్టానికి గురి చేస్తున్న రూగోస్ తెల్ల దోమలను నివారించేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను గూర్చి ఆయన వివరించారు. బూర్జ మండలం పరిసర ప్రాంతాలలో తక్కువ నీటితో వర్షాధారమైన పంటల సాగు కోసం ఆయన శిక్షణ ఇచ్చారు. అనంతరం ఏఓ రాజేశ్వరరావు పెద్దపేట విత్తనాభివృద్ధి క్షేత్రం ఏఓ జె.సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతులకు అవసరమైన పనిముట్లును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అంట్లవరంలో గడ్డివాములు దగ్ధం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి గడ్డివాములు దగ్ధం అయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో చిన్న సవరరాజు, కొండల సూరయ్యలకు చెందిన సుమారు 10 ఎకరాల వరి గడ్డి కుప్పలు బూడిద అయ్యాయి. గడ్డివాములకు నిప్పు అందుకుని మంటలు లేస్తున్న సమయంలో అప్పుడే పని నుంచి వస్తున్న ఉపాధి కూలీలు అందరూ మంటలు ఆర్పడంతో మిగిలిన పది మంది రైతులు గడ్డి కుప్పలకు మంటలు వ్యాపించకుండా ప్రమాదాన్ని నివారించారు. అలాగే రైల్వే పనులు చేస్తున్న జెసిబి సిబ్బంది కూడా వచ్చి మంటలు లేస్తున్న గడ్డి వాములను వేరు చేసి వ్యాపించకుండా ఆపగలిగారు. సమాచారం అందిన వెంటనే కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయడంతో రైతులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ అగ్నిప్రమాదం పెద్దదై ఉండుంటే సుమారు పది మందికి చెందిన గడ్డివాములు పూర్తిగా బూడిద అయ్యేవని, ఈ ఏడిదా పశువులకు గడ్డికి ఇబ్బంది పడి ఉండేవారమని రైతులు తెలిపారు

## రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి పాలన



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని మండలంలోని దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. బుధవారం గ్రామంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ ప్రభుత్వంలో జరుగుతున్నాయని అన్నారు. అందుకు మనందరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, వెలమల కుమార్, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి చల్ల తిరుపతిరావు, గృహసారధి జి.వెంకటరావు, వాలంటీర్‌కిరణ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రవీణ్ ప్రకాష్ నిరంకుశ వైఖరికి నిరసన



**పాతపట్నం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి పాతపట్నం ఆధ్వర్యంలో పాత తాలుకా కేంద్రంలో భారీ ఎత్తున ఉపాధ్యాయులు హాజరై పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ నిరంకుశ వైఖరికి నిరసనగా ధర్నాను నిర్వహించియున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ప్రకాష్ ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘం నాయకులు అమర జనార్ధనరావు, పి.మురళికృష్ణ, పడ్డ మోహనరావు, శంకరరావు, దువ్వాడ చలపతి, వి.బి.లక్ష్మినారాయణ, భీమసేన్ పండా, గోవిందరావు, ఎం.వి.రమణ మాట్లాడారు. తర్వాత తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పాతపట్నం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాలలో బుధవారం విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రైవేటు కళాశాలలకు ధీటుగా విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ పరీక్షలకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 76 మంది హాజరు కాగా 50 మంది విద్యార్థులు పాస్ అయి 66శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 82 మంది హాజరు కాగా, 32 మంది పాస్ అయి 39శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా కొంత మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన వారిలో బైపీసీలో ద్వితీయ సంవత్సరం విభాగంలో బి.గౌతమి 953, టి.దివ్య 937, కోమలత 916 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో ఎ.సంధ్యారాణి 410, కె.దివ్య 370, బి.శిరీష 358 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టి.తిరుపతి 894 మార్కులు శిరీష 867 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో రమ్య 408 మార్కులు రాకేష్ 399 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో జె.దీపిక 802 మార్కులు, ఎస్.మమత 801 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో ఎస్.స్ఫూర్తి 330 మార్కులు, ఎన్.కుసుమ 293 మార్కులు సాధించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, చైర్మన్ అభినందనలు తెలిపారు.

## లేగదూడల ప్రదర్శన కార్యక్రమం

**మెళియాపుట్టి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

మెళియాపుట్టి మండలంలోని పెద్దలక్ష్మీపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని లేగదూడల ప్రదర్శనను తిలకించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ మన్మధరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో వృద్ధిరేటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో అన్నింటి కంటే ఎక్కువగా ఉంటుందని రైతులు మరింత జాగ్రత్తతో పశు వ్యవసాయం చేస్తే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. అనంతరం లేగదూడల పోటీల్లో గెలుపొందిన ఉత్తమ దూడల యజమానులకు బహుమతులు అందజేశారు.

## శ్రీకాకుళం వార్త

## ఇదేనా అభివృద్ధి? : టీడీపీ ఇన్‌చార్జ్ జయకృష్ణ



**సీతంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నేటికి నాలుగేళ్లు సమీపిస్తున్నా గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఎక్కడైందని టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ప్రశ్నించారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన పాలకొండ నియోజకవర్గ అధికార పార్టీ ఎమ్మెల్యే వి.కళావతికి ఓ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. రెండేళ్ల క్రితం కోసంగి సెంటర్ నుంచి లాడ, పెద్దగూడ గ్రామం వరకు రూ.2 కోట్లుతో రహదారి నిర్మాణానికి అధికార ఎమ్మెల్యే కళావతి శంకుస్థాపన చేశారని, మరి ఆ రహదారి పనులు ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేదని సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. మీ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అభివృద్ధి ఒకటైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ ఇన్‌చార్జ్ జయకృష్ణతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సవరతోట ముఖలింగం, టీడీపీ నాయకులు చంద్రరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసం
## పాటుపడుతున్న సిబ్బంది సంక్షేమానికి కృషి

**పలాస, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

104 వాహనంలో పని చేస్తూ పేదల ఆరోగ్యం కోసం పాటు పడుతున్న సిబ్బంది సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని 104 సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన బమ్మిడి లోకనాథం తెలిపారు. విజయవాడలోని ఎంపి విజ్ఞాన కేంద్రంలో 104 ఉద్యోగుల రాష్ట్ర సమావేశం జరిగింది. కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన బమ్మిడి లోకనాథంను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ రాష్ట్ర ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## కణితి విశ్వనాథం సంస్మరణ సభలో పాల్గొన్న ప్రముఖులు

**టెక్కలి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథం సంస్మరణ సభలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, డాక్టర్ కిల్లి రామ్మోహనరావు, కోత మురళి, టెక్కలి నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకు?



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

గత మూడు సమావేశాల్లో సమస్యలపై ప్రస్తావిస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలు పెట్టి ఏమి ప్రయోజనమని అధికారుల తీరును నిరసిస్తూ కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సాధారణ సమావేశం జరిగింది. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ చక్రవర్తి మాట్లాడుతూ తాను ప్రస్తావించిన సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాజీనామాకు వెనుకాడనని హెచ్చరించారు. ఈదుపురం నుంచి డొంకూరు వరకు రోడ్లు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఉపాధిహామీ కూలీలకు నాలుగేళ్లుగా జాబ్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి ప్రశ్నించారు. ఉపాధి కూలీలు బదిలీ పని చేస్తుండడంతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఎంపీటీసీ ఏకాంబరిదేవి నిలదీశారు. కేశుపురం వద్ద ఇరిగేషన్ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎంపీటీసీ చక్రవర్తిరెడ్డి ప్రశ్నించారు. గ్రామాల్లో వైద్య సేవలు అందడం లేదని సభ్యులు ప్రశ్నించారు. మెడికల్ ఆఫీసర్ కళ్యాణి 104 వాహనం ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతి ఇంటికి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయాధికారి శ్రీదేవి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు 1004 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని చెప్పారు. రైతులు వ్యక్తిగత పరికరాలకు రుణాలు ఇవ్వాలని సభ్యులు కోరారు. సమావేశంలో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీడీఓ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్తు నరేంద్రయాదవ్ జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ తదితరుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. డిసిసిబి బ్యాంక్ సమీపంలో వేడుకల్లో భాగంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, చైర్‌పర్సన్ ప్రతినిధి పిలక సంతోష్‌రెడ్డి, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, కడియాల ప్రకాష్, తడక జోగారావు, ప్రత్తి అన్వేష్, దువ్వు వివేకానందరెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, ఎన్.బాబూరావు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, నర్తు ప్రసాద్, బద్రి ప్రకాష్, ఇసురు తులసిరాం, నీలాపు సారధి, గుజ్జు ఢిల్లీరావు, పిట్ట మామయ్య, సంతోష్‌మండలో, పిట్ట విశ్వనాధరెడ్డి, నీలాపు జగదీష్‌రెడ్డి, ఎం.వలసయ్య, బాలరాజు, చక్రవర్తిరెడ్డి, కేదార్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, డాక్టర్ ఉలాల శేషయాదవ్, తేజేశ్వరరావు, బచ్చు జగన్, బుడ్డెపు త్రినాధ్‌రెడ్డి, పిలక విజయ్, నీలాపు ఢిల్లీ, కొర్రాయి వాసుదేవు, సాలిన లక్ష్మణమూర్తి, నర్తు ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆట

# అర్జున్ తక్కువేం కాదు..

## ట్రెంట్ బౌల్ట్ వంటి బౌలర్

**న్యూఢిల్లీ:** ఈ ఐపిఎల్‌లో అందరూ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న ప్లేయర్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. చాలా కాలంగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో ఉన్న అతను ఇటీవలే ఐపిఎల్ అరంగేట్రం చేశాడు. తొలిరెండు మ్యాచుల్లో ఫర్వాలేదనిపించిన అతను మూడో మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చాడు. అయినా అతన్ని తర్వాతి మ్యాచ్ లో ఆడించడంపై కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ విమర్శలపై మాజీ దిగ్గజం, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్జున్ టెండూల్కర్ వంటి కుర్రాళ్లు ఒక్క చెత్త ప్రదర్శన చేశారని పక్కన పెట్టేయడం కరెక్ట్ కాదు. అతను చక్కగా బౌలింగ్ చేశాడు. ప్రస్తుతానికైతే అర్జున్ డెత్ బౌలర్ కాదు. ఈ విషయం రోహిత్‌కు కూడా తెలుసునని అనుకుంటున్నా. చివరి నాలుగైదు ఓవర్లలో అర్జున్ బౌలింగ్ చేయకపోవడమే మంచిది అని సూచించాడు. కానీ రోహిత్ ఈ విషయంలో బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడని, అర్జున్ చేత డెత్ ఓవర్ వేయించాడని డౌల్ చెప్పాడు. ఈ ప్రయోగం బెడిసి కొట్టిందన్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ బౌలింగ్‌ను కూడా మెచ్చుకున్న అతను అర్జున్ బౌలింగ్ చూస్తే ఒక విధంగా ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ బౌలింగ్‌లా ఉందన్నాడు. వీళ్లిద్దరూ కూడా పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేసే బౌలర్లే కావడం గమనార్హం. అదే సమయంలో డెత్ ఓవర్లు వేసే అనుభవం కూడా అర్జున్‌కు లేదన్నాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లా పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ వేసే రకం అర్జున్ అని అనుకుంటున్నా. కొంచెం స్వింగ్ లభిస్తున్నా వీళ్లు రెండు, మూడు ఓవర్లు వెంట వెంటనే వేసేస్తారు. ఆ తర్వాత దాని గురించి మనం మర్చిపోతాం. అర్జున్ కూడా అంతే. ప్రస్తుతానికైతే డెత్ ఓవర్లు వేసే అనుభవం అతనికి ఏ మాత్రం లేదు అని డౌల్ అభిప్రాయపడ్డాడు.



# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికవడంపై రహానే హర్షం

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఐపిఎల్‌లో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఆటగాడు ఎవరు? అంటే చటుక్కున గుర్తొచ్చే పేరు అంజిక్య రహానే. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్‌గా పేరొందిన అతను ఈ ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున చెలరేగుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో బ్యాటింగ్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అసలు రహానే ఇలా ఆడగలడా? అనుకున్న వారందరికీ దిమ్మతిరిగే షాకిచ్చాడు. కేవలం ఐపిఎల్‌లోనే కాదు. దేశవాళీల్లో కూడా రహానే మంచి ఫామ్ కనబరిచాడు. డొమెస్టిక్ సర్క్యూట్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాయంతో 634 పరుగులు చేశాడు. అతని సగటు కూడా 57.63గా ఉండటం గమనార్హం. దీనికతోడు ప్రస్తుతం ఐపిఎల్‌లో అతని ఫామ్ చూసిన సెలెక్టర్లు మరో ఆలోచన లేకుండా శ్రేయాస్ అయ్యర్ స్థానంలో రహానేను సెలెక్ట్ చేశారు. ధోనీ కెప్టెన్సీలో రహానే అద్భుతంగా ఆడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 52.25 సగటుతో 209 పరుగులు చేశాడు. వీటిలో 2 కీలకమైన హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా రహానే స్ట్రైక్‌రేట్ 199.04గా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో రహానేకు చోటు దక్కింది. దీనిపై స్పందించిన రహానే సంతోషం వ్యక్తం చేశాడు. కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేకపోవడంతో టీమిండియాలో కూడా అతను చోటు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తన పరిస్థితి గురించి పోస్ట్ పెట్టిన రహానే చాలా ఏళ్లపాటు స్పాట్‌లైట్ లో ఉన్న అటగాడిగా నాపై ఉండే అంచనాలో ఎంత భారంగా ఉంటాయో తెలుసు. అయితే ఈ ఒత్తిడిని పట్టించుకోకుండా ఏం చెయ్యగలనో, వేటిని కంట్రోల్ చేయగలనో వాటిపై ఫోకస్ పెట్టడం నేర్చుకున్నా. తమ ఫీల్డ్‌లో రాణించాలని అనుకుంటున్న వాళ్లందరికీ నేను ఇచ్చే సలహా కూడా అదే అని చెప్పుకొచ్చాడు. కాబట్టి అందరూ తమతమ నైపుణ్యాలను బలంగా నమ్మాలని, అప్పుడే ఫలితాలుకూడా ఆశించినట్లే వస్తాయని చెప్పాడు. అయితే ఇలా అనుకున్న ఫలితం వచ్చే వరకు కష్టపడటం ఆపకూడదన్నాడు. ఆ ఫలితం వచ్చే వరకు అటువైపు మన ప్రయాణాన్ని ఆపకూడదు. మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని రహానే పేర్కొన్నాడు. ఈ పోస్టు చూసిన వాళ్లంతా రహానేకు కంగ్రాట్స్ చెప్తున్నారు.


# ఓ చిన్నారి ప్రదర్శించిన ప్లకార్డ్

## సోషల్ మీడియాలో వైరల్!




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా అంటేనే క్రేజీ. ఎప్పుడు ఏదీ వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ఓ చిన్నారి మాత్రం ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో సరదాగా కామెంట్ల వర్షం కురిసింది. ఇంతకీ ఏంటా సంఘటన అంటారా? బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సిబి, కెకెఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ పోరులో విరాట్ నాయకత్వంలోని బెంగళూరు 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ సంగతి పక్కన పెడితే ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు మాత్రం సోషల్ మీడియాలో నవ్వులు పూయించింది. ఆర్‌సిబి ఐపిఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది. తొలి సీజన్2008లో ప్రారంభం కాగా ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్లలో ఒక్కసారి కూడానూ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. దీంతో నెటిజన్లు సరదా కామెంట్ల వర్షం కురిపించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్‌తో పాటు పంజాబ్ కింగ్స్ అభిమాని కలిసి చాయ్ బండి పెట్టుకోవాలి అన్నట్లుగా ఓ యూజర్ సరదా వీడియోను పోస్టు చేశాడు. డియర్ ఆర్‌సిబి, కనీసం ఈ చిన్నారి కోసమైనా ఐపిఎల్ టైటిల్‌ను గెలవండి అని మరొక యూజర్ కామెంట్ చేశాడు. బడికి దుమ్మా కొట్టడానికి ఇది భలే మంచి కారణం, నీ మంచి జీవితాన్ని నాశనం చేసుకోకు. ఇప్పటికి ఆ చిన్నారికి ఐపిఎల్ అంటే ఏంటో తెలియనుకుంటా, స్కూల్‌కు వెళ్లకుండా ఉండేందుకు సూపర్ అయిడియా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సిక్సర్ల దూబె శివమెత్తుతాడా?



**ముంబయి:** ఆరడుగుల ఆజానుబాహుడు. సినిమాల్లోకి వెళ్లాల్సిన కుర్రాడు క్రికెట్ వైపు వచ్చాడా అన్నట్లుగా ఉంటాడు. మొన్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఔరా అనిపించాడు. ఇప్పటికే అర్ధమైందిగా అతడే చెన్నైసూపర్‌కింగ్స్ టాలెంటెడ్ బ్యాటర్ శివమ్ దూబె. ఇవాళ రాజస్థాన్‌తో చెన్నై మరో మ్యాచ్ ఆడనుంది. నేటి మ్యాచ్‌లోనూ శివమ్ దూబె శివమెత్తి ఆడతాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడు శివమ్. తల్లిదండ్రులు రాజేశ్ దూబె, మాధురి దూబె. శివమ్ దూబె 1993లో జన్మించాడు. డెయిరీ వ్యాపారం చేసే రాజేశ్ దూబె నష్టాలు రావడంతో జీన్స్ వాషింగ్ బిజినెస్ ప్రారంభించారు. కొంతకాలానికి కుమారుడి క్రికెట్ కెరీర్ కోసం ఆ వ్యాపారాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేశాడు. నాలుగేళ్ల వయసులోనే దూబెను చంద్రకాంత్ పండిత్ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. క్రికెటర్‌గా మారాలని 13 యేళ్ల వయసులోనే భావించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు, ఫిటెనెస్ కారణంగా దూబె వెనకడుగు వేశాడు. చిన్నప్పుడు బాగా లావుగా ఉండేవాడని అతడి కోచ్ చెప్పాడు.

ఫిట్‌నెస్ సమస్య నుంచి బయటపడి మరీ తన 19వ ఏట ముంబయి అండర్ 23 జట్టుకు ఎంపికయ్యాడు. ఆ సమయంలో బంధువులు రమేష్, రాజీవ్ మద్దతుగా నిలిచారు. ఐపిఎల్ తనకి అవకాశాలను చేరువ చేసింది. 2018లో ఆర్‌సిబి రూ.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. దీంతో అప్పటి వరకు ఉన్న ఆర్థిక కష్టాలు తీరిపోయాయి. తర్వాత సీజన్లలో పెద్దగా ప్రభావం చూపకపోయినా ఐపిఎల్ మెగా వేలంలో సిఎస్‌కె రూ.4 కోట్లకు దూబెను సొంతం చేసుకుంది. అంజుమ్‌ఖాన్‌తో శివమ్ దూబెకి వివాహమైంది. గతేడాది అంజుమ్ పండంటి బాబుకు జన్మనిచ్చారు. టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి శివమ్ అడుగు పెట్టాడు. అతడు లిస్ట్ ఎ క్రికెట్‌లో 47 సిక్స్‌లు, 46 ఫోర్‌లు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 39 సిక్స్‌లు, 99 ఫోర్లు కొట్టాడు. దీంతో డొమెస్టిక్ క్రికెట్‌లో సిక్సర్ల దూబెగా పేరొందిన శివమ్ యువీ స్థానాన్ని రీప్లేస్ చేస్తాడని అంతా భావించారు. ఆల్‌రౌండర్ కావడంతో ఆ నమ్మకాలు బాగా పెరిగాయి. అయితే 2019లో అరంగేట్రం చేసిన దూబె కేవలం ఒక్క వన్డే ఆడి 9 పరుగులు చేశాడు. 13 అంతర్జాతీయ టి20లు ఆడి 105 పరుగులను మాత్రమే చేశాడు.

మళ్లీ మూడేళ్ల నుంచి అంతర్జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో శివమ్ ఇప్పటి వరకు 4 ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు. ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ప్రాతినిథ్యం వహించగా ఇప్పుడు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడుగుతున్నాడు.ఐపిఎల్‌లో అతడు మంచి గణాంకాలనే నమోదు చేశాడు. భారీ సిక్సర్లు బాదే దూబె సిఎస్‌కె తరఫున తన అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదుచేశాడు. గతేడాది ఆర్‌సిబితో జరిగినమ్యాచ్‌లో ఏకంగా 8సిక్స్‌లు, 5ఫోర్లతో 46 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. తొలుత 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన దూబె తర్వాత 45 పరుగులను కేవలం 16బంతుల్లోనే రాబట్టాడంటే ఆ దూకుడుని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 42 మ్యాచుల్లో 872 పరుగులుసాధించాడు. ఇందులో అయిదు అర్థశతకాలు ఉన్నాయి. దూబె తన ఐపిఎల్ కెరీర్‌లో 53 సిక్స్‌లు, 54 ఫోర్లు బాదడం విశేషం.

# ఐర్లాండ్‌పై శ్రీలంక పరుగుల సునామీ




**కొలంబో:** ఐర్లాండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక బ్యాటింగ్ సునామీ సృష్టించింది. గాలేలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులకు ఆలౌట్ అయింది. అందుకు బదులుగా శ్రీలంక విశ్వరూపం ప్రదర్శించింది. తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 704 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. లంకేయులు కేవలం 151 ఓవర్లలోనే ఈ స్కోరు కొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఇద్దరు డబుల్ సెంచరీ బాదగా, మరో ఇద్దరు సెంచరీలు నమోదు చేశారు. ఓపెనర్ నిషాన్ మధుష్క 205, వన్ డౌన్ బ్యాట్స్ మన్ కుశాల్ మెండిస్ 245 పరుగులు చేశారు. మరో ఓపెనర్, కెప్టెన్ దిముత్ కరుణరత్నే 115 పరుగులు చేయగా, సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 100 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. పెద్దగా టెస్టు మ్యాచ్ అనుభవంలేని ఐర్లాండ్ ఆటగాళ్లు ఓ వైపు లంక ఆటగాళ్ల విజృంభణ, మరోవైపు విపరీతమైన వేడిమి వాతావరణంలో ఉక్కిరిబిక్కిరయ్యారు. పసలేని ఐర్లాండ్ బౌలింగ్‌ను లంక బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ ఒక్కడే 18 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. నిషాన్ మధుష్క 22 ఫోర్లు, 1 సిక్స్, కరుణరత్నే 15 ఫోర్లు, ఏంజెలో మాథ్యూస్ 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో హడలెత్తించారు. కాగా, ఓ టెస్టులో టాప్ 4 బ్యాట్స్‌మెన్ సెంచరీలు బాదడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. 2007లో ఈ రికార్డును టీమిండియా నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో ఆడుతూ దినేశ్ కార్తీక్, వసీమ్ జాఫర్, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్ సెంచరీలు సాధించారు. ఆ తర్వాత 2019లో ఇదే ఘనతను పాకిస్థాన్ సాధించింది. శ్రీలంకపై ఆడుతూ పాక్ బ్యాటర్లు షాన్ మసూద్, అబిడ్ అలీ, అజహర్ అలీ, బాబర్ అజాబ్ సెంచరీలు నమోదు చేశారు. ఇప్పుడు ఈ జాబితాలో శ్రీలంక కూడా చేరింది. ఇక, 212 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ 38 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఇంకా 174 పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో 8 వికెట్లున్నాయి. రేపు ఆటకు చివరి రోజు కాగా, లంక స్పిన్నర్లను తట్టుకుని ఐర్లాండ్ బ్యాటర్లు నిలిచేది సందేహమే. కాగా, ఈ రెండు టెస్టుల సిరీస్‌లో తొలి టెస్టును శ్రీలంక నెగ్గింది.

# మూడు కంపెనీలకు వినోద్ అదానీ రాజీనామా!



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎవ్వరూ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వేగంగా వ్యాపార విస్తరణ డీల్స్ చేసుకుంటూ పోయిన అదానీ దూకుడు తగ్గించారు. కొన్ని పవర్ డీల్స్ బిడ్డింగ్ నుంచి తప్పుకున్నారు. అలాగే తనను నమ్మిన ఇన్వెస్టర్లలో భయాలను తొలగించేందుకు అనేక కోట్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించడం ప్రారంభించారు. అదానీ గ్రూప్ కంపెనీలకు ఉన్న రెండు బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పును ఇప్పటికే చెల్లించారు. అలాగే విదేశీ పెట్టుబడులను భారీగా సమకూర్చుకున్నారు. ఇన్వెస్టర్లకు ఎలాంటి ధోకా లేదని హామీనిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన సోదరుడు వినోద్ అదానీ కీలక పాత్ర ఉందని, దాని వల్లే అవినీతి జరిగిందంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ షోర్ సూట్ కేస్ కంపెనీలను వినియోగించి డబ్బు రీరూట్ చేశారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన ఆస్ట్రేలియా బొగ్గు గనుల కంపెనీ లైన కార్మైఖేల్ రైల్ అండ్ పోర్ట్ సింగపూర్, కార్మైఖేల్ రైల్ సింగపూర్, అబాట్ పాయింట్ టెర్మినల్‌కు రాజీనామా చేశారు. అయితే సింగపూర్‌కు చెందిన అబాట్ పాయింట్ పోర్ట్ హోల్డింగ్స్ బోర్డులో కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలోనే వినోద్ అదానీని పక్కకు తప్పించారని చాలామంది భావిస్తున్నారు. అదానీ గ్రూప్‌ను పర్యవేక్షించడంలో రెగ్యులేటర్ల వైఫల్యంపై విచారణకు కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిన కొద్ది రోజుల ముందు రాజీనామాలు జరగడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. అయితే వినోద్ అదానీ అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయంపై అదానీ గ్రూప్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# పన్ను చెల్లింపుదారులకు సుప్రీంలో ఊరట..




**ముంబై, ఏప్రిల్ 27:** ఆదాయపు పన్ను అధికారులు సాధారణంగా పన్ను ఎగవేతలను అడ్డుకునేందుకు వారికి ఉన్న కొన్ని సమాచారాలతో రైడ్ చేస్తుంటారు. దీనిలో టాక్స్ పేయర్‌కు చెందిన ప్రాంతాలను రైడ్ చేసినప్పుడు ఏవైనా టాక్స్ చెల్లించని ఆదాయాలను గుర్తిస్తే జరిమానా విధిస్తుంటారు అధికారులు. అయితే కొన్ని సార్లు అధికారుల అత్యుత్సాహం, దూకుడు చర్యల వల్ల కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 153ఎ కింద సోదాలు నిర్వహించినప్పుడు నిర్ధిష్టమైన సాక్ష్యాలు లభ్యం కానప్పుడు వ్యక్తులు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని పెంచడం కుదరదని సుప్రీం కోర్టు తాజాగా వెల్లడించింది. ఒకవేళ పన్ను అధికారులు తర్వాత సాక్ష్యాలను గుర్తించినట్లయితే కేసును తిరిగి తెరవవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఒక విధంగా ఇది పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరటని చెప్పుకోవచ్చు. అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు వంటివి దీని వల్ల తగ్గుతాయని చాలా మంది భావిస్తున్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్-153ఎ ప్రకారం, అసెస్‌మెంట్ పూర్తయిన కేసులను ఆదాయ పన్ను విభాగం తిరిగి తెరవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రైడ్ చేసినప్పుడు ఏవైనా కచ్చితమైన, బలమైన సాక్ష్యాలు లభించినప్పుడు మాత్రమే రీ-అసెస్‌మెంట్ కోసం పన్ను చెల్లింపుదారునికి ఆదేశాలు ఇవ్వవచ్చని కోర్టు వెల్లడించింది. ఇదే సమయంలో అత్యున్నత ధర్మాసనం గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అయితే ఆదాయపు పన్ను చట్టంలోని 147, 148 సెక్షన్ల ప్రకారం పన్ను ఎగవేసినట్లు గుర్తిస్తే కేసులను తిరిగి తెరవవచ్చు.

# హెచ్‌యుఎల్ నికర లాభం రూ.2,601 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను గురువారం విడుదల చేసింది. మార్చితో ముగిసినత్రైమాసికంలో రూ.2,601 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.2,307 కోట్లుగా ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 12.74 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం 10.83శాతంవృద్ధి చెందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,468 కోట్ల ఆదాయం ప్రకటించగా, ఈ యేడాదిలో అమ్మకాల ద్వారా కంపెనీకి రూ.14,926 కోట్లు వచ్చిందని కంపెనీ తెలిపింది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇక మొత్తం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 15.49 శాతం వృద్ధితో రూ.59,443 కోట్లకు చేరిందని హెచ్‌యుఎల్ తెలిపింది.




# ఎయిరిండియాలో వెయ్యికి పైగా పైలట్ల నియామకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా భారీగా పైలట్లను నియమించుకోనుంది. కెప్టెన్లు, ట్రైనర్లు కలుపుకొని మొత్తం వెయ్యి మందికిపైగా పైలట్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఎయిరిండియా తన విమానాల సంఖ్యను, నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలన్న నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ గతేడాది కొనుగోలు చేసిన విషయం విదితమే. సంస్థను లాభాల్లోకి తీసుకురావడంతో పాటు నెట్‌వర్క్‌ను విస్తరించాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టింది. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరికొన్నేళ్లలో ఈ విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పైలట్ల నియామకానికి ఎయిరిండియా సిద్ధమైంది. భవిష్యత్తులో 500 విమానాలు అందుబాటులోకి రానున్నాయని, ఎ320, బి 777, బి787, బి737 విమానాల కోసం కెప్టెన్లు, ఫస్ట్ ఆఫీసర్లు నియమించుకోనున్నామని ఎయిరిండియా తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు పైలట్లకు సంబంధించి వేతన విధానాన్ని, సర్వీసు కండీషన్లను మారుస్తూ ఇటీవల ఎయిరిండియా తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తోంది. పైలట్లతో పాటు కేబిన్ సిబ్బందికి సంబంధించి వేతన విధానంలో ఏప్రిల్ 17న ఎయిరిండియా మార్పులు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసిపిఎ), ఇండియన్ పైలట్స్ గిల్డ్ (ఐపిజి) సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

# రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై హిందుజా గ్రూప్ బిడ్!

**ముంబై, ఏప్రిల్ 27:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై రెండో రౌండ్ వేలంలో హిందుజా గ్రూప్ సంస్థ అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు జరిగిన వేలంలో హిందుజా గ్రూప్ రూ.9,650 కోట్లను ఆఫర్ చేసింది. ఇప్పటికీ రూ.13వేల కోట్ల లిక్విడేషన్ విలువ కంటే ఇది చాలా తక్కువ. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తొలి రౌండ్ వేలంలో రూ.8,640 కోట్లతో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిన విషయం విదితమే. అయితే రెండో రౌండ్ వేలంలో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఓక్‌ట్రీ సంస్థలు పాల్గొనలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై హిందుజా గ్రూప్ ఇంకా స్పందించాల్సి ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ (సిఒసి) మొదటి రౌండ్‌కు కనీస బిడ్ మొత్తాన్ని రూ.9,500 కోట్లు, రెండో రౌండ్‌కు రూ.10వేల కోట్లు, తదుపరి రౌండ్‌లకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించింది. అన్ని బిడ్‌లకు కనీసం రూ.8వేల కోట్ల ముందస్తు నగదు చెల్లింపు ఉండాలని కూడా సిఒసి షరతు విధించింది. రిలయన్స్ కేపిటల్ ఆస్తుల విక్రయం ద్వారా గరిష్ట మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆర్థిక సంస్థలు పొడిగించిన గడువు మేరకు సుప్రీంకోర్టు అనుమతి తర్వాత రెండో రౌండ్ వేలం జరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు, ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ఉదయం మార్కెట్లు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, బజాజ్ జంట షేర్లు, ఐటిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 348.80 పాయింట్లు పెరిగి 60,649.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 101.45 పాయింట్ల మేర పెరిగి 17,915 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రేమండ్‌కు చెందిన కన్జూమర్ కేర్ వ్యాపారాన్ని గోద్రెజ్ కన్జూమర్ కొను గోలు చేసింది. రూ.2,825 కోట్లకు ఈ డీల్ కుదిరింది. పార్క్ అవెన్యూ, కామసూత్ర పేరిట డియోడ్రెంట్లను, సెక్సువల్ వెల్‌నెస్ ఉత్పత్తులను దేశీయంగా విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## అభివృద్ధికి మాకు సమయం కావాలి: టాటాసన్స్ చైర్మన్

**ముంబై, ఏప్రిల్ 27:** భారతదేశ విమానయాన చరిత్రలో ఎయిరిండియా పాత్ర చాలా కీలకమైనది. మొదటగా దీనిని టాటాలు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత భారత ప్రభుత్వం చేతికి వచ్చింది. వరుస నష్టాలతో దానిని నడపలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో రతన్ టాటా తన మహారాజును తిరిగి కొనుగోలు చేశారు. టాటాల చేతికి ఎయిరిండియా పగ్గాలు వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కస్టమర్లు మెచ్చే ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు టాటా గ్రూప్ కార్యాచరణ చేపట్టింది. దీనికి తోడు వందల సంఖ్యలో కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్



చంద్రశేఖరన్ ఎయిరిండియాపై మాట్లాడుతూ, ప్రపంచాన్ని తలపించే ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి మాకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కంపెనీలో మానవ వనరుల పరివర్తన, సాంకేతిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌లైన్‌లో పని చేయాలనుకుంటున్న వారు లేదా తమ విమాన ప్రయాణ అనుభవాన్ని పంచుకోవాలనుకునే వ్యక్తుల నుంచి ఇ-మెయిల్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు వస్తున్నాయని ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో వెల్లడించారు. ఒక బిలియన్ ప్రజలు ఎయిరిండియా విజయవంతం కావాలని కోరుకుంటున్నారని కూడా చంద్రశేఖరన్ వెల్లడించారు. ప్రపంచంలోని ఏ గమ్యస్థానానికి అయినా విమానాలను నడపగల సామర్థ్యం ఎయిరిండియాకు ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం సంస్థ మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, లాంజ్‌ల కొరతను చూస్తోందని, దీని పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ కొంత సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. త్వరలోనే ప్రజలు కోరుకుంటున్న కొత్త ఎయిరిండియా ఆవిష్కృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.